
ఆంధ్రసచిత్ర వారపత్రిక






ఏరువాక

చిత్రకారుడు—శ్రీ పి. నాగేశ్వరరావు (కాకెంపూడి)

ఆగస్టు 12-వ తేది విడుదల



ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 48

10-8-60
బుధవారం

శార్వరి శ్రావణ బహుళ చవితి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
వల్లభరెడ్డి బ్రదర్స్‌వారి
'కన్నకూతురు' చిత్రంలో
అంజలీదేవి

రచయితలకు విజ్ఞప్తి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం కథలు గేయాలు చిత్రాలు మున్నగునవి పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు గమనించాలని కోరుతున్నాము :

ప్రచురణకు అంగీకరించనివాటిలో తిరిగివంపేనిమిత్తం స్టాంపులంటించిన చిరునామాఉన్న కవర్లు వాటితోపాటు పంపడం అవశ్యకం. లేకపోతే వాటిని తిరిగి రచయితలకు పంపడం సాధ్యం కాదు. ఏమైనా త్రిప్పిపంపిన రచనలు చేరేటట్లు చూడవలసినబాధ్యత సంపాదకులది కాదు.

ప్రచురణకు అంగీకరించిన సందర్భంలో ముందుగా ఆసంగతి రచయితలకు తెలియపరచడం జరుగుతుంది.

ఏసందర్భంలోను రచనలు మున్నగు వాటి విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యంకాదు.

రచనలు మున్నగువాటినిగురించి సంపాదకుల అభిప్రాయాలు తెలియపరచడం జరుగదు. —సంపాదకుడు.

ఉత్తరాలు

తెలుగు వెలుగులు

3-8-60 సంచికలో తెలుగు వెలుగుల శీర్షిక క్రింద శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారిని గురించి మూడుముక్కలలో వ్రాసినా చాలాబాగుగా వ్రాసినారు. ఈవిడ అచిర కాలములో ఎంతో కీర్తిప్రతిష్ఠలు గడించి అద్వితీయభారతనారి అనిపించుకొనినది. ఈవిడ ఆంధ్ర మహిళాలోకమునకు "తలమానికంవంటి స్త్రీ" అని చెప్పుటలో సంశయము లేదు!

వి. పి. విఠల్ (విజయవాడ).

* * *

27-7-60 వ తేదీ వారపత్రికలోని తెలుగు వెలుగులుచూసి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఎందుచేతనంటే మీరు ఇంత వరకు మంత్రివర్గంలోని కాంగ్రెసు సభ్యులను గురించి ప్రకటించారుకాని ఇలా వామపక్ష సభ్యులగురించి వ్రాయలేదు. కొన్ని పత్రికలు ప్రభుత్వం ఏ పార్టీక్రింద ఉంటే ఆపార్టీ సభ్యుల (కాంగ్రెసు సభ్యులు) గురించి మాత్రం వ్రాస్తాయి. మీరు అలా కాకుండా పార్టీ భేదం లేకుండా వామపక్ష సభ్యులనుగురించి వ్రాస్తున్నందుకు మిమ్ములను అభినందించకుండా ఉండలేకపోతున్నాను.

టి. ఎ. వి. ఎల్. నరసింహం
(నిడమర్రు).

* * *

తెలుగు వెలుగులలో శ్రీ బొచ్చులపల్లి సుందరయ్య గారినిగూర్చి మరొక్కటి ఆంధ్రులకు పరిచయంగావించినందుకు సంపాదకులకు నా హృదయపూర్వకాభివందనములు.

"...అయితే ఏం! పరప్రత్యయనేయబుద్ధి; పెడదారి పట్టినవాడు. కమ్యూనిస్టులు అలాటివారు; వారినాయకుడు సుందరయ్య అలాటివాడే" అనేవాక్యము పక్షపాతము.

టి. మల్లేశ్వరరావు చౌదరి (కొండపల్లి.)

* * *

కవితా కింకిణి

జూలై 20-వ తేది మీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "కవితా కింకిణి" మకుటము క్రింద పేరెడ్డి సావిత్రమ్మగారు వ్రాసిన 'నూతనాతిథి' అను శీర్షికను 'బహుమతి గేయం' అని పేర్కొన్నారు. కాని ఆ శీర్షికలో వ్రాయబడినవన్నీ పద్యాలన్నమాట సంపాదకులు గుర్తించి సరిచేయవలసియుండినది. ఆవిధంగా జరుగకపోవడం మంచిది కాదేమోనని నా అభిప్రాయము. ఇకముందు గేయాలను గేయాలనిన్నీ, పద్యాలను పద్యాలనిన్నీ సరిగా వ్రాస్తారని ఆశిస్తున్నాను.

గీట్ల జనార్దనరెడ్డి, (మంతెన).
ఈవిమర్శను సమంజసమే.


తప్పే, ఒప్పుకుంటున్నా ఇంకెప్పుడూ చేయను విడిచిపెట్టండి!
కాంగ్రెసు కార్యవర్గం ప్రతిపాదన
ఇక్కడ సాముద్రికము చెప్పబడును
మీకు ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉంది!
'పాఠ్య పుస్తకాలు లేవు— మహబాగు! పిల్లల్లారా, రండి ఆడుకుందాం'

గళ్ళ నుడికట్టు-12

27-7-60 ఆంధ్ర సచిత్రవారపత్రిక గళ్ళ నుడికట్టులో ఆధారాల నంబర్లన్నీ తప్పుగా ప్రచురించారు.

జి. యస్. యల్. కాంతం (యలమంచిలి).

ఆ సంచిక 63-వ పేజీలో ప్రచురించిన గళ్ళ నుడికట్టు డిజైన్ దానికి సంబంధించినది కాదు. కనుక సరి అయిన డిజైన్ వేరుగాముద్రించి సంచికలో విడిగా ఉంచినాము.

ఆధారాల నంబర్లన్నీ తప్పుగా ఉన్నవని వ్రాసేవారికి అది చేరిఉండదు. పాఠకులు ఈ అంశాన్ని గమనించాలని కోరుతున్నాము.

* * *

చిత్రసంగీతం

27-7-60 సంచికలో "రామం"గారు వ్రాసిన "మన చిత్రసంగీతంలో కొరవడుతున్న తెలుగుదనం" అన్న వ్యాసం బాగుంది. రామంగారు చాలసునిశితముగా విమర్శించారు. "నేటి చలనచిత్ర సంగీతాన్ని సినిమా సంగీతాన్ని చూస్తే నాటికీ నేటికీ కూ నిమిశకాంతరం లేదా కనిపిస్తున్నది"... "హిందీవాసన గుప్పుమని తెలుగుతనం తెరమరుగైపోయింది" అని వ్రాశారు. కాని నాటి ప్రేక్షకులకు నేటి ప్రేక్షకులకు అభిరుచులలో తేడా ఉందని నా అభిప్రాయం. [illegible]

ఉత్తరాలు

చిత్రములలో తెలుగుతనం కొరవడుతున్న మాట నిజం.

ఇ. వెంకటేశ్వరరావు (ఏలూరు).

* * *

జీవనగంగ

కేవలం పొగడటం కాదుగాని పురాణం సూర్యప్రకాశరావుగారు 'జీవనగంగ' ను మూంఢి 'సస్పెన్సు' లోంచి ప్రవహింప జేస్తున్నారు!...

శిష్ట్లా సుందర శివరావు (కలకత్తా).

* * *

ఆంధ్ర సచిత్రవారపత్రికకో సుందరి సర్వాంగ సుందరిగా తయారైంది. ఆమె దర్శనమునకు మేమంతా వేచిఉండటము అతిసహజము.

27-7-60 పత్రికలో 'జీవనగంగ' కు సంబంధించిన చిత్రములో లోపము కనిపిస్తుంది. ఎలక్షను ప్రచారానికి కొందరు రావడము, వారు వెళ్ళిపోయేటప్పుడు గేటు మూయకుండా పోతే, లక్ష్మణరావు వారిని వెనుకకు పిలిపించి గేటువేసి వెళ్ళమనడము, వారు గేటుగడియవేసి గొణుగుకుంటూ వెళ్ళడము జరిగింది. అతర్వాత ఒక కుర్రాడు 'మౌతార్గన్' వాయించుతూ పోతాడు. కాని చిత్రంలో 'శంకర్'గారు గేటు తెరచిఉన్నట్లు చిత్రిస్తారు. చిన్న లోపమే అయినప్పటికీ, కథానుగుణముగా చిత్రముంటే బాగుంటుం దనుకొంటాను.

పరుచూరు నాగేశ్వరరావు (చుండూరు).

* * *

విమర్శ

మీకు ఎప్పటినుండో ఉత్తరం వ్రాయాలని ఉందిగాని, మీకు ఎటువంటి ఉత్తరాలంటే ఇష్టమో తెలియక సతమత మవుతున్నాను.

మీతోపాటు 'ఊ' కొడ్తూ, మీకనుగుణంగా ఉంటే ఉత్తరాలనుమాత్రం మీరు ఎన్నుకొంటారని నా అనుమానము. నా అనుమానం నిజమైనది అవునా? కాదా? కాకపోయినట్లైతే మీరు ప్రకటించే ఉత్తరాలలో ఎక్కువ 'మీ కథలుబాగున్నాయి, మీపత్రికబాగుంది,' 'అవి బాగున్నాయి, ఇవిబాగున్నాయి' అని ఉండడమేగాని మీపత్రికను దూషించిన ఉత్తరం ఒకటీ కనబడలేదు. కారణం?

వడ్లమాని రామం (విద్యానగర్ - హైదరాబాద్).

* * *

కథలు

మీ పత్రికను నేను చాలాకాలంనుండి చదువుతున్నాను. ఎక్కువగా మీ పత్రికలోని కథలు సుఖాంతంగానే ఉంటాయి. ట్రాజడీ కథలు మీకు ఎక్కువగారావాం వచ్చినా మీరు కామెడీకథలకే ప్రాముఖ్య? ఇస్తున్నారా?

డి. భాస్కరరావు (మునుగూరు).



తెలుగు వెలుగులు 46

"పదండి ముందుకు పదండి తోసుకు
పోదాం పోదాం పైపైకి
కదం తొక్కుతూ పదంపాడుతూ
పదండిపోదాం..."

అని ఉద్వేగంతో ఆశచూపించి ఎలుగెత్తి పురికొల్పుతాడు శ్రీ శ్రీ—శ్రీరంగం శ్రీనివాసరావు.

ఎక్కడికి? ఎవరిపైకి?—అని ప్రశ్నిస్తే, "మరో ప్రపంచం పిలిచింది...కనబడలేదా అగ్నికిరీటపు ధగధగలు..." అని కసురుకుంటాడుగాని, ఆ మరోప్రపంచంలో పంచారించే "కార్మికలోకపు కల్యాణం", "శ్రామికలోకపు సౌభాగ్యం" ఏమిటో తెలుపడు. ఇంకొకసారి ప్రశ్నిస్తే "ఎముకలు కుళ్ళిన, వయస్సు మళ్ళిన సోమరులారా! చావండి" అని శపిస్తాడు. మళ్ళీ మాటాడితే "దొంగలంజకొడుకు లసలే మసలే ధూర్తలోకం" అని క్రోధావేశంతో తిడతాడు.

ఈ ఆశావేశావేదనలకు శ్రీకారం, ఇతి శ్రీకారంకూడా శ్రీ శ్రీయే. అదివరకు ప్రబంధ కవితా కోలాహలంలో, భావకవితా హాలాహలంలోపడివున్న శ్రీ శ్రీ కారల్ మార్క్సు ఎర్రకళ్ళద్దాలు తగిలించుకోగానే ఈ ఆశావేశావేదనల త్రేతాగ్ని జ్వాలల భుగభుగ "ప్రాకారాలు దాటి", "ఆకాశాలుతాకి", "పొగలాగ క్రమ్మి", అంతా తరుణారుణంగా, కరుణావరుణంగా మారి కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా అన్నీ కవితామయంగా కనిపించాయి. "కవిత్వమొకతీరని దాహం" అయింది: "కాదేదీ కవిత కనర్హం" అని నిశ్చయం కలిగింది. అనర్హమని అన్నవారెవరో!

మార్క్సిజం 'కొత్త దైవం' తో "కష్టజీవులకు కర్మవీరులకు నిత్యమంగళం నిర్దేశిస్తూ" ఏవేవో చేస్తానని 'ప్రతిజ్ఞ' చేసిన ఈయన, "నేను సైతం భువనభవనపు బావుటానై పైకిలేస్తాను" అని 'జయభేరి' మ్రోగించిన ఈయన, కొన్ని కొన్ని వేళల్లో చప్పగా చల్లారి "ఏదేశచరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం!" అని చేతులు తేలవేయడం, "మానవాళికి నిజంగానే మంచికాలం రహిస్తుందా?" అని భవిష్యత్తును శంకించడం, "లేదుసుఖం లేదుసుఖం లేదుసుఖం జగత్తులో బ్రతుకువృథా చదువువృథా కవిత వృథా వృథా వృథా" అని 'చేదుపాట' పాడడం, "అవతల ఇవతల అరుపే ఇరుకే" అని 'పరాజితులు'లాగ నిరాశావాదంతో నీళ్లు కారడం మార్క్సిజవిరుద్ధమూ, మన్నించరానిదీని.

అంతేకాదు: "ఛందస్ బందస్ ఛటాల్ ఛటాల్ కాదన్న లేదన్న మాదన్న ఎవడన్న వుంటే ఇటు రమ్మన్న" ఈయన్న ఒకరీతి, ఒకగతి, ఒకపద్ధతి, ఒకప్రక్రియ అనుసరించే కవిత చెప్పాడు. పాతఆచారాలు రోత అంటూనే, శాస్త్రీయంగా గృహప్రవేశం చేశాడు. మాటలకు చేతలకు ముడి మామూలు మనుషులకే!

ఏమైతేఏం! జనం తన ఆశావేశావేదనలను శ్రీశ్రీ బలమైనభాషలో పలికించేసరికి ఇతనిని తనకవిగా, మహాకవిగా మన్ననచేసింది.

దీనికి కారణం ఇతనిలోని సర్వజనప్రియమైన శైలి. "అనర్గళం అనితర సాధ్యం నా మార్గం" అన్నాడు ఈయనే. ఎంత తీవ్ర ప్రతిపక్షి అయినా ప్రశంసించే శబ్దవిధాన చాతుర్యం, వైవిధ్యం ఈయన స్వార్జితాలు. మామూలు మాటలకే ఊపిరిపోసి "తిరుగులేని బలంతో, మరుగులేని స్వచ్ఛతతో, కరువులేని శిల్పంతో పలకడం వల్ల ప్రతి మాటా మనస్సును గట్టిగా పట్టుకుంటుంది." దేనినైనా కవితామయం చేసే పరుసవేది ఈయన పలుకు కుంది. కనుకనే రాజకీయ సిద్ధాంతం మారిపోయినా సాహిత్య ముద్రతో సాక్షాత్కరిస్తుంది. చిన్న మాటలలో పెద్ద వర్ణచిత్రం చిందులాడుతుంది. మాటల పొదుపు ఈయన మచ్చుతునక. రచనలో కొన్ని విచిత్ర రూపకాలు అన్వయసాయం చేసినా, ఉపమానాలు పెక్కు పరాయి వాసనలో కానవచ్చినా సంప్రదాయ శృంఖలిక తెగదు.

కాని ఒక్కదశలో తప్పటడుగు వేశాడు, అధివాస్తవికతలోకి. "ఈ అధివాస్తవికత ఏదో తాత్కాలిక దశాచ్ఛిద్రం. సోషలిస్టు రియలిజం నా కవితా పారమ్యం" అంటాడు ఈయన; దానికే నా మహాప్రస్థానమూ వంటాడు.

అయితే, మరో ప్రపంచంకోసం ముందుకు సాగి, ప్రస్తుతం సినీమా సినీవాలి కనుసైగన ఆగి, డబ్బింగు స్టబ్బింగులో చిక్కిపోయింది ఆ మహాప్రస్థానం. ఇల్లే శ్రీరంగమై, తనే శ్రీనివాసు డయ్యాడు. "అందుకే వడ్డించిన విస్తరి" అయింది ఇతని జీవితం. ★

ఉత్తరాలు

వారపత్రికలు ఆడా-మగా చదువుతుంటారు. ప్రతివారు తమకు నచ్చిందేదో నిష్కర్షగా చెప్పుతుంటారు. నేను విన్నాను: ఆనోటా-ఈనోటా ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాలా బాగుంటుందని. ఇందులో ఏముందని రెండుమూడు పత్రికలు చదివాను. విషయాలు గ్రహించుకొన్నాను. అంతే. పత్రిక చదివే పాఠకుల అభిప్రాయాలతో ఏకీభవించదల్చుకున్నాను.

ఈదుమూడి రాధాకృష్ణమూర్తి
(గూడవల్లి)

ఆంధ్రులకు మనవి

ప్రియాంధ్రాభిమానులకు అతి వినయముతో వ్రాయునది ఏమనగా ఆంధ్ర మహాశయులారా! ఇచ్చటి ఆంధ్రుల కళాచార భాషాభివృద్ధికి "యోగి వేమన గ్రంథాలయము" నెలకొల్పితిమి. గాన మీయొక్క హృదయపూర్వకమైన సహాయము కోరుచున్నాము. మాతో సహకరించిన ఆంధ్ర మిత్రులను మేము ఎన్నటికిని మరువజాలము. మలాయా దేశములో తెలుగు గ్రంథములు విశేషముగ దొరకవు. ఇందువల్లనే మేము మీ సహాయము కొరకు ఎదురుచూచుచున్నాము. ఈ మా మనవినిగన్న ప్రతి ఆంధ్రుడూ తమకు తోచిన, చేతనైన సహాయము పుస్తకముల రూపముగ పంపగోరుచున్నాము. గ్రంథములు ఆంధ్రుల పురోవృద్ధికి తోడ్పడేటట్లు ఉంటే మంచిది. పూర్వాంధ్రుల చరిత్ర, ఆంధ్రుల నాగరికత, కళాచారములు వీరధీర వివేకములతో గూడుకొన్న తెలుగు కేశాలోలుకు గ్రంథములు పంపితే మీకు మేము సదా కృతజ్ఞులమై యుందుము.

గ్రంథములు పంపు విలాసము:—

యోగివేమన గ్రంథాలయము, కేర్ ఆఫ్
శ్రీ బి. ఎ. నాయుడు, డబ్లిన్ డివిజన్-4,
కరన్‌గాన్ పోస్ట్, కెడా, మలాయా.

బెన్-హర్

"బెన్ హార్" చిత్రనిర్మాణగాథ (8-10-60 సంచిక) చదివి చాలా సంతసించాను. "బెన్ హార్" కథ 10-8-1960 తేదీ సంచికనుండి పాఠకుల కందజేస్తారని చదివి 10-8-1960 తేదీ పత్రిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాను. ఇటువంటి సీరియల్ కథను ఆంధ్రసచిత్ర వారపత్రికద్వారా మీ పాఠకులకు అందజేస్తున్నందులకు మిమ్ములను అభినందించకతప్పదు.

దొడ్డిపల్లె శంకరకుమార్ (చిత్తూరు)

* * *

ఈవారం (27-7-60) పత్రికలోని కథలన్నీ చాలా బాగున్నాయి. అందులో మిగతాకథలన్నీ ఒకఎత్తు, బలిపీఠం ఒకఎత్తు.

ఎమ్. కొండరాముడు
(వెంకటాపుర



రోమన్ చక్రవర్తి ఆజ్ఞానుసారం జూడాకు తిరిగి వచ్చిన వారిలో జోసెఫ్, మేరీ ఉన్నారు. గుర్రాలశాలలో తల దాచుకొన్నారు అక్కడే క్రీస్తు ఉద్భవించాడు.

జీవితసూత్రం, మతసారం, జీవాత్మకు పరమాత్మకు ఉన్న బంధం-అన్నీ ఒకటే. అదే ప్రేమ. ప్రేమానందానుభూతికి ఆచరణమే సాధనం. ఆ ఆచరణమూ ఒక్కటే. అదే మానవసేవ.

"పాపపంకిలమైనది జగత్తు. స్వార్థం, ద్వేషం క్రౌర్యం హెచ్చుపెరిగినవి. మానవత్వం నశించింది. అగతికులైన నీ యీ బిడ్డలను ఉద్ధరించడానికి ఎప్పుడు అవతారం ఎత్తుతావు, తండ్రీ? మానవకోటికి ఇక ముక్తిలేదా" అని ఆక్రోశించాడు ఒకడు.

సర్వమూ భగవంతునికి అర్పణచేసి, భగవంతునే ఆశ్రయించి, త్రికరణశుద్ధిగా కొలిచిన వాడు భగవంతునిదయకు పాత్రుడు అవుతాడని విశ్వసించాడు మరొకడు.

పరిపూర్ణత్వం దైవం. నరత్వమే పరిపూర్ణత. ఇది సత్యం. మానవులు సత్యాన్ని కనరు, వినరు, మాగ్గొనరు. కనుకనే మానవకోటిని ఉద్ధరించడానికి భగవంతుడు అవతరిస్తాడు – అని తెలుసుకొన్నాడు వేరొకడు.

ముగ్గురికీ సమాధానం దొరికినది. మానవాళి నోములు ఫలించినవి. ధర్మసంస్థాపన కొరకు భగవంతుడు మానవుడై జన్మ స్వీకరించాడు. జూడాలోని బెత్లెహామ్ లో క్రీస్తు ఉద్భవించాడు.

బెన్-హార్

క్రీస్తు ప్రభవించిన తరువాత ఒక్క సంవత్సరమైనా తిరగకుండానే......

రోమన్ పాలన

జూడారాజు హెరాడ్ మృతిచెందాడు. నికృష్టమైన మరణుడు. కనుకనే భగవంతుని శాపానికి గురిఅయినాడని ముందుతరాల క్రైస్తవులు విశ్వసించారు.


హెరాడ్ కుమారులలో కడగొట్టువాడు ఆర్కెలాస్. తండ్రి శాసనానుసారం సింహాసనానికి వారసుడు. కాని రోమన్ చక్రవర్తి సీజర్ అతనిని పదవీభ్రష్టుని చేశాడు. జెరూసలెమ్ ప్రజల అభిమానాన్ని కోల్పోయాడు. జూడాను రోమన్ సామ్రాజ్యంలో ఒక రాష్ట్రంగా చేసి సిరియా ప్రిఫెక్చర్ లో చేర్చాడు. అధికారంఅంతా రోమన్ పాలకులు హస్తగతం చేసుకొన్నారు. జెరూసలెమ్‌లో రోమన్ సైనికులు స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. ప్రజలు పారతంత్ర్యంలో మునిగినారు. రెండుదశాబ్దాల అనంతరం...

పునస్సమాగమం

గడిచేసవి. మిట్టమధ్యాహ్నం. జెరూసలెమ్‌నగరంలో ఉన్నతమైన పర్వతశిఖరం మీదఉన్న అంటోనియా కోటలో ఒక గదిలో రోమన్ లీజియన్ (సేన) లో అధికారిగాఉన్న ఒక యువకుడు ప్రవేశించాడు. అతడు మెస్సాలా.

రోమన్ చక్రవర్తి మొదటి సీజర్‌కు అతని శత్రువులకు సాగిన ఘోరమైన యుద్ధాలలో మెస్సాలా పూర్వీకుడు ఒకడు బ్రూటస్‌కు అండగా నిలిచాడు. ఫిలిప్పి యుద్ధానంతరం చక్రవర్తితో రాజీపడ్డాడు. అనంతరం సామ్రాజ్యాధిపత్యంకోసం ఆక్టేవియన్ పోరాటం సాగించినప్పుడు అతనికి తోడ్పడ్డాడు మెస్సాలా. తరువాత అగస్టస్ చక్రవర్తిగా సామ్రాజ్యం పాలించిన ఆక్టేవియన్ మెస్సాలా కుటుంబాన్ని అనేక విధాల మహోఘనంగా సన్మానించాడు. పన్నులువసూలుచేసే అధికారం అప్పగించి అతనికుమారుని జెరూసలెమ్‌కు పంపాడు చక్రవర్తి. ఆ అధికారి కుమారుడే నేడు అంటోనియా దుర్గంలో అడుగుపెట్టిన యువకుడు మెస్సాలా.

అతని వెన్నంటిలోనికి వచ్చాడు అదే హోదా కలిగిన మరొకసైన్యాధికారి, వయో



బెన్ - హర్

వృద్ధుడు, సెక్స్టస్, ఉభయులను అనుసరించి సహోద్యోగులు కోలనివసంతి లోనికి వచ్చారు.

తళతళ మెరుస్తూ ఉన్న శిరస్త్రాణం తీసివేశాడు మెస్సాలా. సేవకుడు ఒకడు వేగిర పడుతూ వచ్చి దానిని అందుకొన్నాడు.

"భగవంతుని దయవల్ల ఎట్టకేలకు ఈ కార్యక్రమం ముగిసింది. ఏమైనా నిన్ను అభినందించక తప్పదు, సెక్స్టస్.

"నీ సైనికులు బారులు తీర్చినప్పుడు నిజంగా చూడ ముచ్చటగా ఉంది. ఈ రాష్ట్రంలో వేడి అధికం. అయినా రోమన్ సేనల క్రమశిక్షణకు భంగమేమీ కలుగలేదు.

"మీ అధికారం క్రింద ఉన్న సైన్యాన్ని అప్పగించి నన్ను సన్మానించారు మీరు" అన్నాడు మెస్సాలా.

"భగవంతునిదయకు పాత్రుడైనావు. అదృష్టమూ నిన్ను వరించింది. నీకు స్వాగతమిస్తున్నాను మెస్సాలా. చిరకాలానికి దైవసమానుడైన టైబీరియస్ చక్రవర్తి నన్ను స్వదేశానికి తిరిగి రావలసినదని ఆదేశించారు. అందుచేత ఆనందంతో చక్రవర్తి ఆదేశాన్ని శిరసావహిస్తున్నాను" అన్నాడు సెక్స్టస్.

సేవకుని చేతిలో నుంచి పానపాత్ర తీసుకొంటూ చిరునవ్వు నవ్వాడు సెక్స్టస్.

"దైవసముడైన చక్రవర్తి ఆజ్ఞలను శిరసావహించడం ఒక్కటిమాత్రమే రోమన్ సైనికులకు ఆనందదాయకమైన" దన్నాడు మెస్సాలా.

విధ్యుక్తధర్మ నిర్వహణ దీక్షా పరతంత్రుడు అయిన సైనికునికి అనుగుణమైన విధంగానే మాట్లాడాడు మెస్సాలా. అయినా ఆ సమయం అందుకు అనుగుణమైనది కాదు. విధ్యుక్తధర్మ నిర్వహణానంతరం ఇష్టాగోష్ఠి సాగిస్తున్న కాలమది. కనుకనే మెస్సాలా మాటలు కటువుగా తోచినవి. సెక్స్టస్‌కు కొంత వినోదమూ చేకూర్చినవి.

"బాగు. ఏమైనా రోమును తిరిగి వెళ్ళడం నాకు చాలా ఆనందదాయకమైన విషయం. జూడా దేశాన్ని, ప్రజలను ప్రేమించే వారికి ఈ దేశంలో ఉండడం బాగానే ఉంటుంది. నాకు అలాంటి ప్రేమ ఏమీలేదు.

"ఈదేశ ప్రజలతో వేగడం చాలా కష్టం. వాళ్ళు ఒకరు చెప్పినట్టు వినేరకం కాదు. మనం బలవంతంగా చెప్పినట్లల్లా వినేటట్లు చేయడానికి ప్రయత్నిస్తున్నాము. దానిని వారు ప్రతిఘటిస్తున్నారు. వారి ధైర్యాన్ని కొనియాడక తప్పదు. కాని వారికి యుక్తాయుక్త విచక్షణ జ్ఞానంలేదు. లోకజ్ఞానం అసలేలేదు. అందుకే కోపంగా ఉంటుంది" అన్నాడు సెక్స్టస్.

అధికమైన చిరాకుతో పానపాత్రనుఆడిస్తూ ఇంకా అదేధోరణిలో మాట్లాడసాగాడు. "ఒక్కమాటలో చెప్పాలంటే జూడాప్రజలు ఆవేశపరులు, పిచ్చివాళ్ళు. భ్రమలో పడి కొట్టుకొంటున్నవారు. వాళ్ళకు ఎప్పుడూ దయ్యాలు భూతాలు కనుపిస్తూ ఉంటాయి! దైవం ఒకడే అంటారు—అందులోనూ అవాఙ్మానస గోచరుడైన వాడట!

"ఏవో కట్టుకథలు చెప్పుకొంటూ ఉంటారు! అన్నీ యథార్థమని నమ్ముతారు. చక్రవర్తిని దూషించడం ప్రారంభిస్తారు. స్పృతిలేకుండా పడిపోయేటంతవరకు కొరడాలతో కొట్టి హింసించినాసరే తమతప్పు అంగీకరించరు."

సహోద్యోగుల బృందంలో నవ్వు చెలరేగినది. "మానవమాత్రులకు గోచరించని తమదేవుని కుమారుడు ఈ లోకంలో ఉద్భవిస్తాడని వారు చెప్పుకొంటున్నారు. ఈ కట్టుకథ విన్నారా" అన్నాడు వారిలో ఒకడు. "ఆ దేవునికుమారుడు ఈ రాష్ట్రానికి వస్తాడట. అతడు ఒక కన్య కడుపున పుట్టుతాడట! ఇదంతా అప్పుడే జరిగిపోయిందని కూడా కొందరు అంటున్నారు."

అక్కడివారి నవ్వు సముద్ర ఘోషను అనుకరించినది. మిన్ను ముట్టినది. అంతలో నూతన సేనాధిపతి మెస్సాలా అకస్మికంగా ఒక అడుగు ముందుకువేసి చేయి పైకెత్తి వారిని వారించాడు. అధికార పూర్వకంగా కఠోరంగా చేసినసంజ్ఞ అది. ఆగదిని నిశ్శబ్దం ఆవరించినది. సెక్స్టస్ మాత్రం నిర్లక్ష్యంగా ఎవరికీకనుపించకుండా భుజాలుఎగురవేశాడు.

మెస్సాలా జన్మతః సైనికుడు. నాయకత్వమూ సహజంగానే అబ్బినది. జూడా ప్రజలు ఎంతటి ఆవేశంతో కట్టుకథలు నమ్ముతారో అంతటి ఆవేశంతోనూ చక్రవర్తిని కొలిచే అధికారి. ఏమైనా మెస్సాలా అంటే సెక్స్టస్‌కు ఇష్టంలేక పోయినది.

"స్నేహితులైన వారు కులాసాగా కాలం గడపడం మంచిదే. కాని కర్తవ్య నిర్వహణమే అన్నిటికన్నా ముఖ్యమైనది. దానికి



జూడాకు తిరిగి వచ్చిన రోమన్ సైన్యాధికారి మెస్సాలా తో బెన్-హర్

ఏదీ అడ్డురారాదు. ఇప్పుడు నా అధికారం క్రింద ఉన్న సైన్యానికి సంబంధించిన విధులు నేను నిర్వర్తించవలసిఉన్నది. ఇంక మనం విడిపోదాం. భగవంతుడు మీకు మేలు చేయుగాక" అన్నాడు మెస్సాలా.

ఉన్నపళంగా అందర్నీ పొమ్మని చెప్పాడు సేనాపతి. అయితే ఏం? రోమన్ సేనలకు పట్టుగొమ్మ అయినది అచంచలమైన క్రమశిక్షణ. దానికి తగినట్లుగానే ఈ యువ అధికారి మాట్లాడాడని సెక్స్టస్ తనలో తాను అయినా అంగీకరించక తప్పలేదు.

అందరూ అక్కడినుంచి వెళ్ళడానికి ఉద్యుక్తులైనారు. అంతలో మెస్సాలా మళ్ళీ మాట్లాడాడు. "మీరు చెప్పిన కథల్లో కొన్ని నేను విన్నవే. కొన్ని కొత్తగా ఇప్పుడే వింటున్నాను. అయితే నా మిత్రులు అయిన మీ కందరికీ ఒకసంగతి చెప్పక తప్పదు. ఈ జూడా ప్రజలు నాకు తెలిసిన వారే. వారిని నేను అర్థం చేసుకోగలను. వారితో వ్యవహరించడం ఎలాగో నాకు తెలుసు. నా తండ్రి ఈ రాష్ట్రానికి గవర్నరుగా ఉన్నారు. చిన్న పిల్లవాడుగా ఉన్నప్పుడు వారితో కలిసిమెలిసి జీవించాను. ఎప్పటికి అయినా రోమన్ సైన్యంలో చేరాలని, ఇక్కడి సైన్యానికి అధిపతిగా ఉండాలని కోరుకొన్నాను. చిన్ననాటి నా కల నిజమైనది. ఈనాడు ఆపదవిలో ఉన్నాను" అన్నాడు మెస్సాలా.

సెక్స్టస్ ఆ యువ అధికారికి అభివాదాలు అందచేశాడు. జాగ్రత్తగా తన అధికార ఛాయాను తగిన పద్ధతిలో ఋజువు తప్పకుండా మాట్లాడుతూ అందరి వద్దా సెలవుతీసుకొన్నాడు.

ఆ రాష్ట్రం విడిచి వెళ్లుతూ ఉండడం అతనికి మహా ఆనందంగా ఉన్నది. సెక్స్టస్ కూడా పుట్టుకతో సైనికుడు. తన అధికారం క్రింద ఉన్న సైనికులను, తాను పాలించే రాష్ట్రంలోని ప్రజలను ఎలా అదుపాజ్ఞలలో పెట్టాలో అతనికి బాగానే తెలుసు.

గది విడిచిపోతూ సెక్స్టస్ తనలో తాను నవ్వుకొన్నాడు. తనతరువాతి తరానికి చెందినవాడు ఈయువ సైన్యాధికారి. జూడా ప్రజలు చంచలస్వభావులు. ఎప్పుడు ఎలా వ్యవహరిస్తారో ఎవరికి తెలియదు. అలాంటి వారిని మెస్సాలా ఎంత బాగా అర్థం చేసుకొన్నాడు! అసలు వారిని అణచి ఉంచగలడా అని సెక్స్టస్ ఆలోచించకపోగాడు.

క్రుద్ధిగా క్రౌర్యం ప్రదర్శించినంత మాత్రాన జూడా ప్రజలను అణచడం సాధ్యంకాదని సెక్స్టస్ స్వకీయమైన అనుభవంవల్ల తెలుసుకొన్నాడు.

బెన్-హర్ ప్రవేశం

ఇప్పుడు ఒంటరిగా ఉన్నాడు



బెన్‌హర్ పాత్రధారి ఛార్ల్‌టన్ హెస్టన్

మెస్సాలా అగథిలో. సేవకుడు ఒకడు వచ్చి ఆ దేశం ప్రభువులలో ఒకరు దర్శనం కోరుతూ బయట వేచివున్నారని తెలియజేశాడు.

మెస్సాలా అతనివంక ఓరగా చూశాడు. కొలదిగా విసుగు జనించినది. భుజాలు ఎగరవేసి మాసంగానే ఆగంతకుని లోపల ప్రవేశపెట్టడానికి అనుమతించాడు. రోమన్ చక్రవర్తుల పాలనలో సైనిక సైన్యాధికారులకు, ఆ దేశంలోని ప్రభువులకు కూ[illegible] అధికారం ఉన్నది.

కాని సమ్మంలో అడుగుపెట్టి సాష్టక్కరించిన మూర్తి ఎవరిదికి వచ్చినవాడు అజానుబాహువు, సుందర విగ్రహుడు. మెస్సాలా వయసువాడు, మణిమయాంబర భూషితుడు.

ఆ మూర్తికంటపడేసరికి మెస్సాలా ముఖం ఆనందంతో వికసించినది.

సేవకుడు గంభీరంగా "జూడా బెన్-హర్ రాకుమారుడు" అని ప్రకటించాడు.

బెన్-హర్

మెస్సాలా చేతులు బారచాచుకొని బెన్-హర్‌కు ఎదురువెళ్ళాడు.

"జూడా, తిరిగి వస్తానని నీతో చెప్పాను. అలాగే తిరిగి వచ్చాను. చూడు!" అన్నాడు మెస్సాలా ఆనందంతో.

బెన్-హర్ కూడా ఆనందం అణచుకోలేక పోయాడు. "నువ్వు తిరిగి వస్తావని నేను ఎప్పుడూ అనుకోలేదు. వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉన్నది. చాలా ఆనందం......".

మెస్సాలా అతని భుజాలమీద చేతులు పెట్టి దూరంగా నిలిపి అతనివంక చూశాడు. "నాకన్నా పొడుగయ్యావే! ఇది నాకు ఇష్టం లేదు. మనం ఇద్దరం చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు నేనే నీకన్నా పొడుగ్గా ఉండేవాడిని" అన్నాడు.

బెన్-హర్ సవినయంగా తలవంచాడు. "అయితే ఏమి? కావాలంటే నా తల కొట్టివేసే అధికారమే నీకు ఉన్నది కదా, ట్రిబ్యూన్?" తన బాల్యస్నేహితునికి నేడు సైన్యంలో ఉన్న బిరుదంతో సంబోధిస్తూ అన్నాడు బెన్-హర్ గంభీరంగా.

మెస్సాలా నవ్వాడు. మిత్రుని తోడు కొనిపోయి 'కోచ్' మీద కూర్చో పెట్టాడు. మద్యం సేవిస్తూ చిన్నతనంలో ఆ రాష్ట్రం గవర్నరు కుమారుడుగా ఒకరు, దేశంలోకెల్లా భాగ్యవంతుడు అయిన ప్రభువు కుమారుడుగా ఒకరు గడిపిన రోజులుగురించి తనివి తీర మాట్లాడుకొన్నారు. పురాస్మృతుల తలపుల మాధుర్యం ఆస్వాదించారు.

అప్పుడు మెస్సాలా అన్నాడు. "నీ తల్లి మిరియమ్ ఎలా ఉన్నది? నీ చెల్లెలు తిర్జా ఎలా ఉన్నది? చెప్పు. తిర్జాకు వివాహమైనదా?"

బెన్-హర్ ముఖంలో చిరునవ్వు మొలకెత్తినది. "లేదు. తిర్జాకు ఇంకా వివాహం కాలేదు. నువ్వు ఇక్కడికి వస్తున్నావని తెలిసినప్పటినుంచీ నా చెల్లెలు మరో సంగతి తలపెట్టితే ఒట్టు. ఎంతసేపూ నిన్నుగురించే కబురు!

"నీకు తెలియదేమోకాని, మెస్సాలా, అయిదేళ్ళ పిల్లగా ఉన్నప్పటినుంచి తిర్జా నిన్ను ప్రేమిస్తూ ఉంది..."

సహాయానికి అభ్యర్థన

మెస్సాలా అడ్డువచ్చాడు. "తిర్జాను చూడాలని తహతహలాడుతున్నాను. క్షణం ఒక యుగంలా ఉంది. ఆమెకు బహూకరించడానికి రోమునుంచి ఒక బ్రూచ్ తెచ్చాను. కాని ఇప్పుడు అన్నిటికన్న ముఖ్యంగా నా బాధ్యతల నిర్వహణంగురించే ఆలోచించవలసి ఉన్నది. నేను ఇక్కడికి వచ్చిన రోజే నువ్వువచ్చి కలుసుకొన్నందుకు భగవంతునికి కృతజ్ఞత చెల్లుకోవాలి సుమా. ఈ రాష్ట్రం పాలించడం చాలా కష్టం. నాకు నీ సహాయం అవసరం — ముఖ్యంగా నీ సలహా అవసరం."


బెన్-హర్ నవ్వాడు. "నా సహాయమా, నా సలహా కావాలా? నేను యూదుడను. నీవో రోమన్ చక్రవర్తి సైన్యంలో గొప్ప అధికారం కలిగిన ట్రిబ్యూన్".

"కాని నువ్వు ప్రభువుల కుటుంబానికి చెందినవాడివి. భాగ్యవంతుడివి. ఈ అలగా జనంలో నీకు చాలా పలుకుబడి ఉన్నది."

"అయినా నేను యూదుడనేకదా! ఈ అలగాజనమే నా ప్రజలు. నేను వారిలో ఒకడిని మెస్సాలా. నేను నీకు ఇవ్వగలిగిన సలహాఅల్లా ఒకటే — నీ రోమన్ సేనలను ఉపసంహరించు. మాకు స్వాతంత్ర్యం ప్రసాదించు."

[ఇంకా వుంది]

(ఎం. జి. ఎం. సౌజన్యంతో)



రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాజధానికి వచ్చినప్పుడు సికింద్రాబాద్ స్టేషన్‌లో సైనికవందనం స్వీకరించిన దృశ్యం.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

ప్రత్తి కొరత ఏర్పడినా ఖాదీకి సబ్సిడీ తప్పదు

దేశంలో ప్రత్తి కొరత ఏర్పడింది. నూలు బట్టల ధరలు పెరిగినవి. అలాంటప్పుడు అయినా ప్రభుత్వం ఖాదీ సెస్సు రద్దుచేసి ఉండవలసినది. బట్టలకొరత ఏర్పడిన కాలంలో సహితం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతో నిమిత్తం లేకుండా ఖాదీ పరిశ్రమ నిలబడలేక పోతూ ఉండంటే నిజంగా ఆశ్చర్యంగా ఉన్నది. ఈ పరిస్థితికి ఎవరు కారకులో తెలుసుకొనవలసినది అవసరమే.

ముతక మధ్యరకాల నూలుబట్టల ధరలు క్రిందటి ఏడాదికన్నా నాటికి 40 వంతుల మేరకు పెరిగినవి. ప్రత్తి కొరత ఏర్పడినది. క్రిందటి ఏడాది ఉత్పత్తి అయిన బాపతు మిగిలిన సరకు చాలా స్వల్పం. వేరొకవంక ఖాదీ పరిశ్రమకు సబ్సిడీ ఇచ్చే విధానం అనుసరిస్తున్నది కనుకనే కాంగ్రెసు ప్రభుత్వం మిల్లు బట్టలమీద సెస్సు విధించినది. నూలు బట్టల కొరత ఏర్పడి, ధరలు పెరిగిన కాలంలో అయినా కనీసం ప్రభుత్వం ఆ సెస్సు రద్దుచేసి ఉండవలసినది.

ప్రత్తి కొరత ఏర్పడిన సంగతి కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖకు తెలియదా? ధరలు పెరుగుతూన్న కాలంలోనే వేతనసంఘం సిఫారసులు అమలులోనికి తేవడానికి పూనుకొనడంలో అంతరార్థం ఏమిటి? బట్టల ధరల మీదకూడా జీవన వ్యయం ఆధారపడి ఉన్నది కదా?

ప్రత్తి నిలువలు తరిగిపోయి కొరత ఏర్పడిన సంగతి ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక శాఖకు అయినా తెలిసి ఉండవలసినది. అయితే మనదేశంలో రసాయనిక ఎరువుల పరిశ్రమ అభివృద్ధి పరచడానికి అమెరికా వారి సహాయ సహకారాలు సంపాదించే నిమిత్తం ఆ దేశానికి హుటాహుటి వెళ్ళిన వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర ఈ ప్రత్తి కొరతగురించికూడా అమెరికా ప్రభుత్వంతో ఏమైనా చర్చలు జరిపారా? అయితే ఆ చర్చల పర్యవసానం ఏమిటి?

శ్రీ సతీష్‌చంద్ర అమెరికా వెళ్ళడానికి ముందుగానే ఆ దేశంనుంచి పబ్లిక్ లా 480 క్రింద నాలుగులక్షల బేళ్ళ ప్రత్తి దిగుమతి చేయడానికి భారతప్రభుత్వం రాయబారాలు జరుపుతున్న సంగతి అందరికీ విదితమే.

నూలుబట్టలమీద వాటి ధరలు ముద్రించాలనే ప్రతిపాదన ఒకటి ఉన్నది. గతంలో ఈ లాంటి పద్ధతి అవలంబించినప్పుడు నిజాయితీ ఎరుగని కొందరు వ్యాపారస్తులు దానిని ఆధారం చేసుకొని ఆదాయం పన్ను ఎగగొట్టారు. ఈ సమస్య పరిష్కారానికి అది మార్గమూ కాదు. ప్రత్తి ఇతోధికంగా ఉత్పత్తి చేయడమే దానికి మందు. ఢిల్లీలో

480 క్రింద అమెరికానుంచి మరి పదిలక్షల బేళ్ళు ప్రతి దిగుమతి చేయడంద్వారా నూలు బట్టల ధరల పెరుగుదల అరికట్టడం సాధ్యం.

రైల్వేపనివారి వేతనాలు

క్రిందితరగతి రైల్వేపనివారు జా జా ఖ

న్యూఢిల్లీ లేఖ

అయిదులక్షలమంది బేసిక్ వేతనం పెరిగినది. ఇంతవరకు రు 80-85 ల స్కేల్‌లో రు80లు ప్రారంభ వేతనం తీసుకొన్న పనివారికి ఇక ముందు రు 70 లు లభిస్తుంది. అదనంగా మరి రు 10 ల కరవుభత్యం లభిస్తుంది. మొత్తం మీద ఈ తరగతి పనివారికి ఇప్పుడు తొలుత రు 75 ల వేతనం లభిస్తున్నది. ఉద్యోగం విరమించుకొనే సమయానికి

(ఈలోగా పైతరగతికి ప్రమోట్ కాక పోతే) రు80 లు వస్తుంది. ఇకముందు వారికి ప్రారంభ వేతనం రు 80 లు. ఉద్యోగ విరమణ సమయానికి రు 95 లు లభిస్తుంది. సాలుకు ఒకరూపాయి ఇంక్రిమెంటు లభిస్తుంది. ఇది ఇప్పటి ఇంక్రిమెంటుకు రెట్టింపు.

ఈతరగతి పనివారిలో దాదాపు 1,33,000 మంది గాంగ్ మెన్, 18,000 మంది గేట్ మెన్, 4,000 మంది చౌకీదార్లు, 1,67,000 మందికలాసీలు, 18000 మంది ఇంజన్ క్లీనర్లు, 15,000 మంది పోర్టర్లు, 9000 మంది హమాల్స్ మున్నగువారు ఉన్నారు.

తతిమ్మా తరగతుల పనివారి వేతనాలు కూడా తదనుగుణంగా పెరుగుతవి.

మూడు, నాలుగు తరగతుల ఉద్యోగులు అందరికి ప్రారంభ వేతనం ఆఖరి వేతనం కూడా అధికంగా ఉంటవి. ప్రస్తుతం రూ 35-40 ల స్కేల్ లో ఉన్న 64,000 మంది పనివారికి ఇకముందు రు 80 లు కాక రు 85ల ప్రారంభ వేతనం, ఆఖరిని రు 95లు కాక రు 105 లు లభించగలదు. ప్రస్తుతం రు 100-185 ల స్కేల్ లో ఉన్న పనివారికి ప్రారంభంలో రు 155 లు కాక రు 170లు, ఆఖరిని రు 250 లు కాక రు 260 లు లభించగలదు. వీరిలో 8,000మంది స్టేషన్ మాస్టర్లు, 2,300 మంది గార్డులు, 3,000 మంది టిక్కెట్ ఎగ్జామినర్లు, 8000 మంది కమర్షియల్ గుమాస్తాలు 2000 మంది టిక్కెట్ చెక్కింగ్ ఉద్యోగులు, 500 మంది ట్రెయిన్ గుమాస్తాలు మున్నగువారు ఉన్నారు.

ఇంక్రిమెంట్లు పెరుగుదల

మొత్తంమీద నాలుగవ తరగతి ఉద్యోగులు అందరికి సాలీనా లభించే ఇంక్రిమెంట్ పెరుగుతుంది. ఈ విధంగా ప్రస్తుతం రు 40-50 ల స్కేల్ లో ఉన్న 19,000 మంది సెకండ్ ఫైర్ మెన్‌కు సాలీనా సగటున ఒక రూపాయికి బదులుగా ఒకటిన్నర రూపాయిల ఇంక్రిమెంటు లభిస్తుంది.

దాదాపు 2,000 మంది 'బి' తరగతి డ్రైవర్లకు రు 10 లు కాక రు 12 లు, మూడవ తరగతి ఉద్యోగులలో కెల్లా పెద్ద గ్రేడుకు చెందిన లోకో ఫోర్మెన్, స్టేషన్ మాస్టర్లు, ఇన్‌స్పెక్టర్లకు (360-500 స్కేలు) రు 20 లు కాక రు 25 లు ఇంక్రిమెంటు.

గ్రేడ్ పెంచిన రకాల ఉద్యోగాలలో ఉన్న కొందరికి ఇంకా హెచ్చు అయిన ఇంక్రిమెంట్లు లభించగలవు.

కొత్త స్కేళ్ళలో ఫిట్ చేయడం మూలముగా కూడా ఉద్యోగులకు చాలా లాభం చేకూరుతుంది. వారు పాత స్కేళ్ళ ప్రకారం కాక కొత్త స్కేళ్ల ప్రకారమే ఇంతవరకు పని చేసినట్లుగా పరిగణించి ప్రారంభంనుంచి హెచ్చు ఇంక్రిమెంట్లు కలుపుతారు.

మొత్తంమీద రైల్వేఉద్యోగులకు వేతనం కరువుభత్యం కలుపుకొని వెంటనే నెలకు రు 5 లు మొదలుకొని రు 25 ల వరకు అదనంగా లభిస్తుంది.

నాలుగవ తరగతి ఉద్యోగులలో ఆఖరి గ్రేడుకు చెందిన దాదాపు అయిదు లక్షల మందికి తలకు రు 5 లు పెరుగుతుంది.

మూడవ తరగతిలో పై గ్రేడుకు చెందిన లోకో ఫోర్మెన్ మున్నగువారికి రు 25 లు పెరుగుతుంది. 

రిచర్డ్ మిల్‌హౌస్ నిక్సన్



అమెరికాలో రిచర్డ్ మిల్‌హౌస్ నిక్సన్ పేరు చెప్తేనే మండిపడేవారు చాలామంది ఉన్నారు. దీనికి ప్రత్యేకమైన కారణాలు లేకపోయినా మెక్కార్తీ జరిపించిన 'పరిశోధన'లను స్వార్థానికి వాడుకున్నాడనే ఆరోపణ ఉన్నది. కాని డెమొక్రాటిక్ అభ్యర్థి కెన్నడీకూడా ఒకసారి మెక్కార్తీని ఖండించే పత్రంపైన సంతకం చెయ్యలేదు.


నిక్సన్ చాలా బీదకుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటినుంచి రోజుకు పదహారు గంటలవరకూ పనిచేసి స్వార్జితంతోనే చదువుకుని పెద్ద 'లాయర్' అయ్యాడు. కెన్నడీ కుటుంబం ప్రపంచంలో కెల్లా ధనవంతమైన వాటిలో ఒకటి; నిక్సన్‌కు ఇంకా కాకట్టు తీరని ఇల్లు తప్ప వేరే ఆస్తి ఏమీ లేదు.


రోజు రోజుకూ మారిపోతున్న ప్రపంచ పరిస్థితులలో పాతవిధానాలు కాని, భావాలు కాని పనికిరావనీ, వీటిని అర్థంచేసుకొని ప్రవర్తించగల నాయకులే కావాలనీ అభిజ్ఞులందరూ అంటున్నారు. ఇప్పటికి రెండు సార్లు ఐసెన్‌హోవర్ క్రింద ఉపాధ్యక్షుడుగా పనిచేసిన నిక్సన్ డల్లెస్ విధానాలు కొన్నిటిని మార్చవలసిన అవసరాన్ని సూచిస్తూ ఇటీవలే మాట్లాడగలిగాడు.

చిన్నతనంనుంచీ నిక్సన్ వాళ్ల ఇంట్లో నీగ్రోలతో సహపంక్తిభోజనం అలవాటు ఉండేది. దీనికి కారణం అతని తల్లి. వారి పట్ల సానుభూతికి ఈమె మూలకారణమయి ఉండవచ్చు. కాని దక్షిణరాష్ట్రాల ఓట్లను లెక్క చెయ్యకుండా "సివిల్ రైట్లు" బిల్లును బలపరచటం సాహస కార్యమేనని ఒప్పుకోవాలి.

ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థిగా ఎన్నికో బడ్డ హెన్రీ కాబట్ లాడ్జికూడా నిక్సన్‌వలే అనుభవం కలవాడు. చాలా సంవత్సరాలుగా ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా ఉన్నాడు.

నిక్సన్ కెన్నడీ కన్నా నాలుగేళ్ళు మాత్రమే పెద్ద. అంటే ఇద్దరూ ఏభైఏళ్లలోపు వాళ్లేనన్నమాట. కొన్ని విషయాలలో ఇద్దరూ ఎక్కువ భేదంలేని విధానాలనే అమలుజరుపుతారేమో. కాని ఇది చాలామట్టుకు సెనేట్ ఎన్నికలపైన కూడా ఆధారపడి ఉంటుంది.


Stanes
RED 1 LB. LABEL
PURE COFFEE
PREPARED & GUARANTEED BY
The United Coffee Supply Co. Ltd.
BATCH No.
T. STANES & CO., LTD.
COIMBATORE, S. India.



'కాఫీ ఒక టీ'

(మొదటి బహుమతి రు. 10 లు)

రాజా నేను ప్రాణ స్నేహితులము. కాని కొన్ని కారణములచేత నెల రోజులనుండి మా ఇద్దరికీ మాటలు లేవు. ఒకరోజు సాయంకాలము రాజా కాఫీ త్రాగుదామని ఒక హోటలులోనికి వెళ్ళాడు. నేను కూడ అదే సమయానికి ఆ హోటల్ కే టీ త్రాగుదామని వెళ్ళినాను. రాజా ఒక కుర్చీలో కూర్చొని ఉన్నాడు. నేను రాజాను చూడకుండా వెళ్ళి రాజా కూర్చున్న కుర్చీ ఎదుట ఒక కుర్చీ ఖాళీగా ఉంటే ఆ కుర్చీలో కూర్చున్నాను. ఒకరి ముఖము ఒకరు చూచుకొని తెల్లబోయాము. దానితోపాటు కోపాన్ని కూడా పెంచుకున్నాము. ఇంతలో అయ్యరు మా వద్దకు వచ్చి 'ఏం కావాలి సార్?' అని రాజాను అడిగాడు. రాజా నా మీదున్న కోపంచేత 'కాపీ ఒకటీ' అని గట్టిగా ఆర్డర్ ఇచ్చాడు.

అయ్యరు వ్యాపార భాష ప్రకారము 'కాఫీ ఒకటీ' అంటే ఒక 'కాఫీ' ఒక 'టీ' అనుకొని వెంటనే ఒక కప్పు 'కాఫీ' ఒక కప్పు 'టీ' తెచ్చి ఇది 'కాఫీ' ఇది 'టీ' అని మా ఇద్దరి మధ్య ఆ రెండు కప్పులను పెట్టి వెళ్ళిపోయాడు. నాకు 'టీ' అంటే చాలా ఇష్టము. మరియు సాయంకాలము కాబట్టి నేను 'టీ' పుచ్చుకుంటాను. అందుచే రాజా నాకు 'టీ' ఇప్పించాడు అనుకొని 'టీ' సంతోషముతో త్రాగడం మొదలు పెట్టాను. మరియు నేను ఊర్కుంటే బాగుండదు అని కబుర్లు మొదలుపెట్టాను. నేను ఇలాగ మారడం చూచి రాజా కూడా తన ధోరణి మార్చాడు. తర్వాత ఏం బ్రదర్? అంటే ఏం బ్రదర్? అని అనుకున్నాము. పోయిన మా స్నేహము ఇట్టే కలసి పోయినది. ఇప్పటికీ ఆ సంగతి తలంచుకొని మాలో మేము నవ్వుకుంటాము.

కె. రాఘవాచారి

(హైదరాబాదు)

* * *

స్త్రీలకు మాత్రమే

(రెండవ బహుమతి రు. 5 లు)

నేను నా మిత్రుడు రామచంద్రం కలిసి ఆవేళ పుస్తకాలు కొనటానికని బజారుకు బయలుదేరాం. 12 నెంబరుబస్సు ఎక్కాము. బస్సు బయలుదేరింది. మా ప్రక్కనే కూర్చున్న పెద్దమనిషి ఒకాయన చేత తాడులాంటి ఒక పొగచుట్టతీసి కాలుమీద కాలు వేసుకుని దర్జాగా కూర్చుని కాలుస్తున్నాడు. మా ఎదురుగుండా "పొగ చుట్టలు కాల్చరాదు" అని, దాని క్రిందనే "స్త్రీలకు మాత్రమే" అని వ్రాసి ఉంది. ఇంతలో కండక్టరు వచ్చి ఆయనతో "ఏమండీ చుట్ట ఆర్పివేయండి, ఆ రాసున్నది చదవలా?" అని గదమాయించాడు. ఇంతలో ఆయన "పొగ చుట్టలు కాల్చరాదన్నది, స్త్రీలకు మాత్రమేగదండీ" అన్నాడు. కండక్టరు కోపం ఆపుకుని మెల్లగా నవ్వాడు. ఇంతలో ఈయన దిగవలసిన హాల్టు రాగా దిగాడు. అందరం నవ్వుకున్నాం. మర్నాడు ఆ బస్సును చూతునుకదా "పొగచుట్ట కాల్చరాదు" అన్న మాటలకు ప్రక్కగా ఎడంగా మీదుగా "స్త్రీలకు మాత్రమే" అని వ్రాసి ఉంది.

పులిపాక బాబాజీ

(విశాఖపట్నం)

* * *

అలవాట్లో పొరపాటు

(రెండవ బహుమతి రు. 5 లు)

మా మామయ్య ఆఫీసుకు ఎవరయినా పెద్ద ఆఫీసరువస్తే చాలు. ఆయన హడావిడి పడటమే కాక ఇంట్లో వాళ్ళను ఇది కావాలి. అది కావాలి. అని అడిగి, మతులు లేకుండా చేస్తారు. ప్రతిదీ ఘనంగా చెయ్యాలి ఆఫీసరు ముందు అనుకుంటారు. తీరా ఆయన వచ్చాకా, ఏదో అలవాట్లో పొరపాటు పడడం చీవాట్లు తినడం జరుగుతూ ఉండేది.

మా మామయ్య ఆఫీసులో రామారావ్ అనే గుమాస్తా ఉన్నాడు. అతను మా మామయ్యకంటే కంగారు మనిషి. ఆఫీసరు గారిని చూడగానే మాట తడబడుతూ ఉంటాడు. ఆఫీసరుముందెందుకు? మామయ్య ముందే మాటలు తడబడి చీవాట్లు తినడం చాలాసార్లు అయింది. అందుకే మామయ్య ఆఫీసరు రాకముందు జాగ్రత్తగా అతనికి నూరు సార్లయినా వార్నింగ్ ఇచ్చేవారు. అన్నిటికంటే నవ్వొచ్చే సంఘటన ఒకటి చెపుతాను.

ఒకరోజు ఏమయిందంటే, మా మామయ్య ఆఫీసుకు డి.పి.టి. (డైరెక్టర్ ఆఫ్ పోస్టుస్ అండ్ టెలిగ్రాఫ్స్) వచ్చాడు. అయిదు నిమిషాల్లో వస్తాడనగా తెలియడంవల్ల మా మామయ్యఆఫీసుహడావిడిగాసర్దడం మొదలుపెట్టాడట. ఇంతట్లోకే ఊడి పడ్డాడు డి. పి. టి. ఆఫీసంతా [illegible] మొదలు పెట్టారు. అసలే ఎండలో వచ్చాడేమో. బుఱ్ఱ వేడెక్కి ఉంటుంది. మూలగా ఉన్న చెదపట్టిన బీరువాను పుస్తకాల్ని చూసి చిరాకు పడ్డాడు. చిరాకు పడటమేమిటి? రామారావును పిలిచి నాలుగు చీవాట్లు పెట్టాడు. పాపం, అసలే కంగారు మనిషేమో కేజారత్తి "అవును సార్. పొరపాటయిపోయింది. డి.పి.టి. ని ఎన్నోసార్లు బాగా కొడదామనుకుంటాను. ఎప్పటికప్పుడే వీలుండడంలేదు. ఈ మాటు తప్పక కొట్టేస్తాన్ సార్" అన్నాడట. అక్కడున్న మా మామయ్య ఇతర గుమస్తాలు తెల్లబోయారు. ఎవరికీ నోట మాట రాలేదు డి. పి. టి. ఏం చేస్తాడోనని. కాని, వెంటనే డి. పి. టి. ఘట్టిగా నవ్వుతూ భలే వాడివోయ్! పుస్తకాలు చదపట్టటం కాదు కాని నన్నే కొట్టిం చేట్టున్నావే! అని కడుపు పట్టుకున్నాడట. అప్పటికిగాని తెలిసి రాలేదుట రామారావుకు తన పొరపాటు: డి. డి. టి. అనబోయి డి. పి. టి. అన్నది. వెంటనే క్షమించమని కాళ్ళమీద పడ్డాడట. ఆయన, ఫరవాలేదులేవోయ్! ఎవరికయినా వస్తాయ్ పొరపాట్లు అని నవ్వుతూ నిష్క్రమించారుట.

పి. ఎస్. శాస్త్రి

(ఏలూరు)

* * *

"నీడపట్టు"

(రెండవ బహుమతి రు. 5 లు)

"ఏమండీ సినీమాకు వెళ్దామా" అన్నాను.

వారు సరే అన్నారు.

మ్యాటినీకి బయలుదేరాం.

ఎండ విపరీతంగా ఉంది. మా కాళ్ళకు చెప్పుల్లేకుంటే బొబ్బలు వచ్చేవి. అదీగాక సిమెంటు రోడ్డు.

నా చేతిలో గొడుగుంది. కానీ దాన్ని తెరవకుండానే ఏదో మాట్లాడుకుంటూ నడుస్తున్నాం.

"నీడ పట్టే" అని హఠాత్తుగా వారు అన్నారు. నేను ఫక్కున నవ్వాను.

"నీడ ఎలా పట్టుకుంటారు?" అని అడిగా,

"గొడుగు పడితే నీడ మన వెంటే, మన మీదే వస్తుందిగా. అప్పుడు నీడను పట్టుకున్నట్లు కాదా" అన్నారువారు నవ్వుతూ.

నేను నవ్వలేకపోయాను. గొడుగుతీసి నీడ పట్టాను. వారు మళ్ళా నవ్వారు.

రమా నాగేష్

(కాకినాడ)

ఉగాది కానుక

దర్భా వెంకటరత్నం

గడియారంతంగు తంగుమని 6 గంటలు కొట్టింది. కృష్ణ లేచి, బద్ధకంగా ఆవులించి, మంచంమీద వత్తిగిలి పడుకున్నాడు. వంటగదిలోనుండి కాఫీవాసన కృష్ణ నాసికారంధ్రాలలో ప్రవేశిస్తోంది. ఇంతలోనే అతని భార్యచీర కొంగుతో చేతులు తుడుచుకుంటూ వచ్చి, "అబ్బబ్బ! ఇంకా యేమిటండీ ఆ మొద్దు నిద్ర. ఆరయింది. లేవండి" అంది. "ఊఁ!" అని బద్ధకంగా కళ్ళు విరుచుకొని కృష్ణ మంచంమీద లేచి కూర్చున్నాడు.

"ఓహో! దొరగారికి బ్రష్ అందించాలి లాఉంది" అంటూ శారద బ్రష్, పేస్టూ తెచ్చింది. కృష్ణ అవి అందుకొని, బద్ధకంగా మంచం దిగి పెరట్లోకి నడిచాడు. పెరట్లో ఉన్న చెట్లమీదనుండి వీస్తున్న చల్లని పిల్లగాలి కొద్దిగా చలి కల్గిస్తోంది. పాకలో కట్టిన ఆవుదూడ, దూరంగా కట్టిన తల్లి కోసం గంతులు వేస్తోంది.

రాత్రి కలలో ఆఫీసరు తనను మెచ్చుకోడం......సంఘటనలను జ్ఞాపకం చేసుకుంటూ కృష్ణ పళ్ళు తోముకోడం మొదలు పెట్టేడు. పూర్తవగానే, ఎదురుగా శారద తువ్వాలు పట్టుకొని నిలబడింది. కృష్ణ తువ్వాలందుకొని ముఖం తుడుచుకుంటూ, శారద వెనకాల వంటయింట్లోకి నడిచేడు.

శారద యిచ్చిన కాఫీగ్లాసు పట్టుకొని రేడియోగదిలోకి వెళ్లేడు. కరాచీనుండి లతా ఆలాపిస్తున్న మధురగీతాన్ని వింటూ కుర్చీలో చేర్లబడి నెమ్మదిగా కాఫీ త్రాగుతూండగా,

"ఏమండోయ్!" అని అవతలి గదిలోంచి శారదకేక వినబడింది. "కూరలు నిండుకున్నాయి. కొత్త బజారు కెడతారూ."

"తప్పుతుందా! సంచీ యిలా పడేయ్" షర్టు వేసుకుంటూ అన్నాడు. శారద కూరలసంచీతో వచ్చి కూరగాయల జాబితా మొదలుపెట్టింది. సరేనంటూ కృష్ణ వీధిగుమ్మంలోకి వచ్చాడు. ఇంతలోనే ఇంటిముందాగిన బండిలోంచి అతని తల్లి హనుమాయమ్మ, తలమీద ముసుగు సవరించుకుంటూ దిగింది.

"రావే! అమ్మా! రా!" అని ఆహ్వానించి కృష్ణ ఇంట్లోకి చూసి "శారదా!" అని పిలిచాడు. శారద గబగబా వచ్చి, అత్తగారిని చూసి గతుక్కుమని అంతలోనే తమాయించుకొని "రండి! అత్తగారూ!" అంది. హనుమాయమ్మ తన చిన్న బట్టలమూటతో మెట్లెక్కి లోపలికి ప్రవేశించింది.

...కృష్ణ వాళ్ళ నాన్నగారికి ఒకడే కొడుకవడం మూలాన్ని గారాబంగా పెరిగాడు. కాని దురదృష్టవశాత్తు కృష్ణ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయాడు. వాళ్ళు పెద్ద స్థితిపరులు కాకపోయినప్పటికీ ఒక పది ఎకరాల మాగాణీ పూర్వార్జితం వుంది. కృష్ణకు ఒక అక్కయ్య ఉంది. ఆమెను వెంటూరులో మంచి ఆస్తివున్న సంబంధం చూసి వైభవంగా పెళ్లిచేశారు. కాని ఆమె వైవాహికజీవితం సుఖవంతంగాలేదు. ఆమె మంకుతనం మూలంగాను, భర్త పట్టింపు మూలాన్ని తరచు వారి మధ్య పోట్లాటలు వచ్చేవి. తన అక్కయ్య కాపురంగురించి ఆలోచించినపుడల్లా కృష్ణకు శారద మంచితనం స్ఫురిస్తూంటుంది. కాని ఆ మాటను ఎన్నడూ శారద ముందు తేలలేదు. కాని అతను అభిమానం మాత్రం అమితంగా చూపెడతాడు శారద ఎడ. ఇక హనుమాయమ్మ తనకూతురు కాపురం తలచుకొని ఎప్పుడూ బాధపడుతూంటుంది. తన కొడుకు చూపే అమితమైన ఆదరణవల్ల శారద సుఖంగా వున్న కాపురం చూసి ఆమె అప్పుడప్పుడు అసూయపడడం కూడా కద్దు. ఆమె మన సత్యభామలాంటిది. కృష్ణ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, తన తండ్రి కూడా అప్పుడప్పుడు తన తల్లిని గట్టిగా దండించేవాడని మిగిలిన వాళ్లు చెప్పగా విన్నాడు. కృష్ణ తండ్రి పల్లెటూరులో ఉండటం మూలాన్ని, అతనుతన హైస్కూలు చదువుకు పట్టణంలో వున్న మేనత్తదగ్గర ఉండవలసి వచ్చింది. అందుచేత అతనికి ఎప్పుడూ తన తల్లిదగ్గరకంటే తన మేనత్త దగ్గర చనువెక్కువ. అతను బి. ఎ. పూర్తిచేసి పెద్దాపురం తాలూకా ఆఫీసులో చేరేడు. ఉద్యోగంలో చేరిన సంవత్సరానికి తల్లి బలవంతంమీద, తెనాలి నారాయణగారి పెద్ద అమ్మాయి శారదను వివాహం చేసుకొన్నాడు. నారాయణగారు 15 ఎకరాల ఆస్తిపరుడు. శారద పెద్దకూతురు అవడం మూలాన్ని అతి వైభవంగా వివాహం చేసేడు. తరువాత ప్రతీపండుగకు కృష్ణ అత్తవారింట్లో చలాకీమరదలు ఉషతోను, బావమరిది రామంతోను హుషారుగా గడిపేవాడు. క్రిందటిసారిపండుగకు మామగారు వాచీ బహుమతి యివ్వబోగా కృష్ణ నిరాకరించి, శారదచేత వచ్చేసారికి ఏకంగా "రేడియో" యిమ్మని చెప్పించాడు. ఆ విషయంమీద శారద, కృష్ణను యింకా దెప్పుతూనే ఉంటుంది, "యింకా యిచ్చే మామగారుంటే రేడియో ఏం ఖర్మ కారు కొనిమ్మంటారు మీరు" అని. కృష్ణ నవ్వి ఊరుకొనేవాడు. వారి ఈ అన్యోన్యత గురించే హనుమాయమ్మ అప్పుడప్పుడు కృష్ణతో రహస్యంగా "శారదకు అంత అభిమానం పెట్టడం మంచిదికాదురా, వాళ్లు లోకువకడతారు" అనేది. కాని కృష్ణ వాటిని పెడచెవిని పెట్టేడు. కారణం, తన మామగారి ప్రవర్తన అలాంటి అనుమానాలకెన్నడూ చోటివ్వలేదు. కాని, శారద మాత్రం, హనుమాయమ్మగారు గుమ్మంలోకి అడుగుపెట్టేరంటే చాలా భయపడుతుంది...

కృష్ణ హనుమాయమ్మను యింట్లోకి తీసుకెళ్ళాడు. ఆమె ఉస్సూరంటూ కుర్చీలో కూలబడింది.

"కోడలా! ఏది కాఫీ, యిలా..." మాట పూర్తిగా నోటినుండి రాకముందే శారద కాఫీ గ్లాసుతో ప్రత్యక్షమయింది.

"ఏమే! అమ్మా! వెంటూరు నుంచేనేమిటి రావడం" అడిగాడు కృష్ణ.

"అవునురా నాయనా! రాలేక రాలేక దానిని వదిలి వచ్చాననుకో! దాని సంసారం చూస్తోంటే కడుపు తరుగుకుపోతోంది. దాని ఖర్మేమిటో కాని అది ఏం మాట్లాడినా మీ బావకు కోపం వస్తుందిరా! ప్రతిరోజూ వాళ్ళు ఏదో ఒక విషయం మీద దెబ్బలాడుకోడమే! అక్కడ శాంతి, లేదురా నాయనా!"

"అంతేనమ్మా! ఏమిటో కొందరి జీవితాలు మనం బాగు చేయలేము. బావ తెలియనివాడా! అక్క జ్ఞానంలేనిదా! వాళ్ళంతట వాళ్ళే ఏదో ఒకనాడు అది గుర్తించాలి కాని మనమేం చెయ్యగలం" అన్నాడు కృష్ణ వేదాంత ధోరణిలో.

"అంతేరా నాయనా!" హనుమాయమ్మ లేచి వంటయింట్లోకి దారితీసింది.

*   *   *

మూడురోజుల తరువాత, కృష్ణ ఆఫీసుకు పోయేముందు తొమ్మిది గంటలకు భోజనం ముందు కూర్చున్నాడు.

శారద బయటుండడం మూలాన్ని, హనుమాయమ్మగారు కృష్ణ ప్రక్కన కూర్చుని, విసనకర్రతో విసురుతూ అన్నం వడ్డిస్తోంది.

"ఏరా కృష్ణా నిన్న మీ మామగారి దగ్గర నుంచి వుత్తరం వచ్చిం దనుకుంటాను. ఏమి రాశాడో చెప్పొచ్చా నాకు" అంది ఎత్తి పొడిచే ధోరణిలో.

"అదేమిటమ్మా! బావుంది! చెప్పక పోవ డానికి ఏ ముందని ఆ వుత్తరంలో. ఉభయ కుశలోపరి."

"అంతేనట్రా! మరేమిటో అనుకున్నా లే! ఈమధ్య ఏదో మీ మామగారి గురించి కొన్ని విషయాలు తెలిశాయిలే."

"అదేమిటది! సూటిగా మాట్లాడకూడదూ! ఆ దాపరికం ఎందుకు?"

"ఆఁ! నువ్వో వెర్రిమొహానివి! యింతకీ ఆ వుత్తరంలో ఏ ముందో చెప్పావు కాదు."

"నువ్వు చెప్పని స్తేగా! క్రిందటి పండుగకి మా మామగారిచ్చిన వాచీ తీసుకోకుండా ఈ ఉగాదికి ఏకంగా రేడియో కొనిమ్మన్నాను కాదూ! దాన్ని గురించి."

"ఏమన్నాడేమిటి?"

"డబ్బు సర్దుబాటు లేదుట. పండగ తరువాత రెండు నెలల్లో సర్దుతానని."

"ఆఁ! నేను అనుకున్నాను! అను కున్నాను నాయనా! అనుకున్నంతా అయింది."

"ఏమిటే అది! చెప్పకూడదూ తిన్నగా" విసుగ్గా అన్నాడు కృష్ణ.

"నా కెందుకురా నాయనా! అనవ సరంగా మీకు మీకు స్పర్థలు. వెధవడబ్బు యివాళ కాకపోతే మరో రోజు వస్తుంది."

"అదే వద్దంటా! చెప్పమన్నానా!" కోపంగా అన్నాడు కృష్ణ.

"ఆఁ! ఏముంది! మొన్న మీ బావ మేనత్తకొడుకు లేడూ! శంకర్రావని! ఆమధ్య పెళ్ళాం విడాకులిచ్చేసింది. అతను పనిమీద తెనాలి వెళ్ళి మీ అత్తారింటి కెళ్ళాడు ఏదోవిషయమై! అతనితో మీ మామగారు మాటలసందర్భంలో అన్నాడుట 'మా అల్లుడు రేడియో కోరేడండీ ఈ సారికి. అలుడు పాతబడినా ఈ బాధ తప్పడం లేదండీ' అని. అదే! నువ్వు చెప్పావుగాగు ఏదో డబ్బుసర్దుబాటు లేదని, ఆచిరాకుమీద అని ఉంటాడు! పాపం" అంటించింది చల్లగా హనుమాయమ్మ.

"వాళ్ళకలాంటి చిరాకులుంటే మనకే చెప్పకూడదూ! మళ్ళా ఎవడో పరాయివాడి దగ్గ రెందుకూ ఆ వాగుడు."

"బావుందిరోయ్! మన మొహంమీద అంటాడేమిటి. అయినా రెండు నెలల్లో సర్దుబాటు చేస్తానన్నాడుగా! అదీ మాద్దు గాని! అంతేగాని వెధవడబ్బుకోసం అనవ సరంగా నువ్వూ శారదా మాటా మాట అనుకోకండి. పెద్దదాన్ని చెపుతున్నాను. ఏదో మాట అన్నాడని చెప్పకోడంగాని యిప్పుడివన్నీ పెటుకొని కాపురాలు పాగు చేసుకోమనేమిటి" అని కంచంలోకి చూసి "అడిగవేరా! కొదిగా పచ్చడి వేయ మన్నావా" అని పచ్చడివేసి వళ్ళి చేయికొ... ని మళ్ళా వచ్చి కూర్చొంది. క...

మౌనంగా భోజనంముగించి లేచి చేయి కడు క్కున్నాడు. జోడుతొడుక్కొని ఆఫీసుకి వెళ్ళ బోతుంటే మళ్ళీ హనుమాయమ్మగారు అను నయించింది—"ఒరే! కృష్ణా! ఈ విషయా లేం పట్టుకు మనస్సు పాడుచేసుకోకు. అసలే నువ్వభిమానవంతుడివి."

కృష్ణ మెట్లుదిగగానే ఆవిడ తలుపేసు కొని, వంటింట్లో కడుతూ శారదవున్న గదిలోకి తొంగిచూసి, ఆమె మొహం పరీక్షి స్తూ అడిగింది.

"ఏమే! నీకూ అన్నం పెట్టెయ్య మంటావా!"

"ఫరవాలేదు లెండి! మీరు తినేసినతరు





ఉగాది కానుక

వాత నాకు పెట్టొచ్చు! నాకంత ఆకలిగా లేదు" అంది శారద, చిరునవ్వుతో.

"అలాగే నమ్మా! ఇప్పుడు సరదాగానే అంటావు! మళ్లీ వాడొచ్చాక, నీ అమ్మ నాకు తిండిపెట్టలేదని చెప్పి పెడుదువుగాని"—నవ్వుతో హనుమాయమ్మ మాట్లాడినా, వాటి అర్థం శారదకు బాగా తెలుసు. అందుచేతనే చిన్నబుచ్చుకొని, ముఖం దించుకొంది.

కృష్ణ ఆఫీసులో పనిచేస్తున్నా మనస్సు మాత్రం తల్లి చెప్పిన విషయంమీదే వుంది. అతను ఏ నిర్ణయానికీ రాలేకపోతున్నాడు. తన మామగారు అలాఅనిఉండకపోవచ్చేమో! ఐతే తనతల్లికి, ముఖ్యంగా శంకర్రావుకీ అలా చెప్పవలసిన అవసరం ఏమిటి? లేకపోతే శంకర్రావు చెప్పకపోయినా తన తల్లి............ ఐనా. ఏమో!...... తన మామగారు, అమ్మ అన్నట్టు డబ్బులేని చిరాకులో అన్నాడేమో! ఎంతయితే మాత్రం పరాయివాడిదగ్గర తననెందుకు కించపరచాలి. యివ్వలేకపోతే తనదగ్గరే చెప్పొచ్చుగా! ఎలా చూసినా, ఎంత కాదనుకున్నా మామగారి మీదకే అనుమానం పరిగెడుతోంది. కృష్ణ తనకు రేడియో కొనకపోయినా అంతగా పట్టించుకొనే రకం కాదు, కాని తనను తేలికగా మాట్లాడితే మాత్రం ఎవరినైనా సరే అతడు సహించలేడు. తన మామగారు ఎంత మంచివాడైనా అలా మాట్లాడడానికి ఆస్కారం లేకపోలేదు. ఏమైనా సరే దీనిలో నిజానిజాలేమిటో తేల్చాలి. యిలా ఆలోచనలతో అతనిబుర్ర వేడెక్కిపోతోంది.

అతనిప్రక్కన పనిచేస్తున్న సుబ్బారావు, కృష్ణకేసి చూసి "ఏమిటోయ్ కృష్ణా! తెగ ఆలోచించేస్తున్నావు! బుర్ర పగిలిపోతుంది! జాగ్రత్త!" అని నవ్వుతూ తన ఫైళ్లలో మునిగిపోయాడు. కృష్ణలేచి ఫైళ్లన్నిటిని ముందుకుతోసి ఆఫీసుకు లీవులెటరు వ్రాసి, ప్యూనుకిచ్చి, యింటికి బయలుదేరాడు.

* * *

మూడువారాల తరువాత ఒకరోజున హనుమాయమ్మ మళ్లీ గుంటూరుకు బయలుదేరింది.

ఇక ఉగాది అయిదురోజులు మాత్రమే ఉంది. శారద తన తండ్రి దగ్గరనుండి, పండుగకు రమ్మని ఉత్తరం యింకా రాలేదేమా అని కలవరపడుతోంది. ప్రతి సారీ పండుగకు మామగారు కృష్ణకు పండుగ 10 రోజులుండగనే ఆహ్వానం పంపేవాడు. కృష్ణకు ఈవిషయం కలవరం కలిగించింది. ఇంకా ఉత్తరం రాకపోవడం చూస్తే అమ్మ చెప్పిన విషయం నిజమేనేమో అనిపిస్తోంది కృష్ణకు. ఈవిషయాన్ని శారదకు తెలియపరచకుండా మనస్సులోనే పెట్టుకొని బాధపడే మనస్తత్వంకాదు అతనిది. అందుచేతనే అతను, మామగారు తనఎడల అసహ్యకరంగా ప్రవర్తించేడని, చాలాసార్లు శారదముందు తన బాధ వెళ్ళగ్రక్కకుండా మనుకోడం కాని తీరా చెప్పవలసివచ్చేసరికి "ఏమో! కేవలం అనుమానంమీద ఆధారపడి, మాటలు మీరడం మంచిదికాదు, దాని నిజానిజాలు తెలియండే, దానిని గురించి శారదముందు ప్రస్తావించి, ఆమె మనస్సు పాడు చేయకూడదు" అనుకొని ఆ ప్రయత్నం విరమించుకోడం జరుగుతోంది.

హనుమాయమ్మగారు వచ్చి వెళ్ళిన దగ్గర నుంచీ, భర్త విచిత్రప్రవర్తన చూస్తే శారదకు చాలా ఆశ్చర్యం కలుగుతోంది. కృష్ణ ఏదో విషయాన్ని మనస్సులో పెట్టుకొని బాధపడుతున్నాడని గ్రహించింది శారద. కాని అతనిని బాధపెడుతున్న ఆ విషయమేదో గ్రహించలేకపోయిందామె. ఇదివరకు కొన్ని సందర్భాలలో భర్త తన ఆఫీసువిషయాల్లో బాధపడిన సమయాలింకా శారదకు జ్ఞాపకంఉన్నాయి. ఆమె అతనికి అనేకక్లిష్ట సమస్యలతో బుర్ర బద్దలుచేసుకుంటుంటే సహాయపడి వాటిని భేదించడానికి దోహదమిచ్చేది. కాని ఈసారి కృష్ణ తన హృదయంలోని బాధను శారదవద్ద చెప్పలేకపోతున్నాడు! ఎందుచేత? ప్రమాదవశాత్తు అది తన పుట్టింటివారిమూలాన్నా? ఆ ప్రశ్న తలచుకొంటే శారద కంపించిపోయింది. కాని తన వివాహమయినతరువాత తనభర్తకు అత్తవారింట్లో ఎలాంటిలోపమూ జరుగలేదు. పైపెచ్చు అతను అడగకపోయినా ప్రతిపండుగకు కానుకగానో, నగదుగానో బహుమతి యిస్తున్నారు. అయినా, అలాంటి కానుకలో లోపంచేసినా బాధపడే మనస్తత్వంగాదు తనభర్తది. మరిఎందుకీబాధ!!! ఎటూతేలని ఈ సమస్యలతో శారద నిట్టూర్పుతూ, కూర్చున్న సోఫాలో వెనక్కు జారబడింది. గోడగడియారం 7 గంటలు కొట్టింది. యింకా భర్త ఆఫీసునుండి రాలేదు. 7 గంటలవరకు ఓవర్ వర్కుంటుందా! ఆలోచిస్తూంటే వీధి తలుపు తట్టిన చప్పుడైంది. శారద గబగబా లేచి వెళ్ళి తలుపు తీసింది. కృష్ణ నీరసంగాఉన్న ముఖంతో, ముఖమ్మీదపడుతున్న ముంగురులను పైకి త్రోసుకొంటూ, నిశ్శబ్దంగా లోపలికి నడిచాడు. కృష్ణ తనగదిలోకి వెళ్లాడు. శారద గబగబా వంటింట్లోకివెళ్లి ఫ్లాస్కులో కాఫీ, గ్లాసులోపోసి భర్త దగ్గరకు వచ్చింది. కృష్ణ చేతులు, నుదుటిమీద పెట్టుకొని కళ్ళు మూసుకొని పడకుర్చీలో పడుకొని ఉన్నాడు. శారద దగ్గరకువెళ్లి కాఫీ పక్కనున్న బల్లమీద పెట్టింది. గుండెలమీద చెయ్యివేసి చూస్తే జ్వరంతో ఒళ్ళు కాగిపోతోంది. శారద ఆందోళనతో "యిదేమిటండీ! ఇలా జ్వరం కాలిపోతుంటే యింతసేపూ ఎక్కడ తిరుగుతున్నారు" అంది.

కృష్ణ ఒకసారి కన్నులు తెరిచి శారదవైపుచూసి మరలకన్నులు మూసుకున్నాడు. అతని ముఖంలో ఎలాంటి భావాన్నీ శారద గ్రహించలేకపోయింది. కృష్ణలో చెలరేగుతున్న అంతర్యుద్ధం గురించి ఆమెకేంతెలుసు. ఆఫీసునుండి తిరిగివస్తుంటే తనమిత్రుడు మాటల సందర్భంలో తన మామగారి యిల్లు, మామగారి మంచితనం గురించి చెపుతూంటే మరిచిపోదామనుకుంటున్న కృష్ణకు మళ్ళీ మామగారి సంగతి మనస్సులో చెలరేగింది. మానబోతున్న గాయానికి తొక్కురేగింది. యిప్పుడు గాయం తగిలినప్పటికంటే ఎక్కువ బాధ. మళ్ళీ పాతసంగతులు గుర్తుకొచ్చాయి. పార్కులోకి దారితీశాడు కృష్ణ. చీకటిపడేవరకు అక్కడో మూలనున్న సిమెంటు బెంచీమీద కూర్చుని, మనస్సంతా పాడుచేసుకున్నాడు కృష్ణ. కాని ఈసారి అతడొక నిర్ణయానికొచ్చేడు. ఏమైనాసరే ఈ

పిచ్చాసుపత్రి పక్కనే వంతెనమీద కూర్చుని చుట్ట కాల్చుకుంటున్న ఒకాయన దగ్గరకు ఇద్దరు పరుగెత్తుకుంటూ వచ్చారు. "ఒక 'పేషంటు' తప్పించుకు పోయాడు! ఇటెవరయినా వెళ్ళడం చూశారా?" అని రొజుతూ అడిగాడు. "ఎలా ఉంటా"డని ఆయన అడిగాడు. "పొట్టిగా, బక్కపల్చగా ఉంటాడు, సుమారు రెండు వందల పౌన్లు బరువు ఉంటాడేమో" అన్నారు వారిద్దరూ. పొట్టిగా, బక్కపలచగా ఉంటే అంతబరువెలా ఉంటాడని ఆయనకు సందేహం కలిగింది. వారు విసుగుతో, "మొదటే చెప్పాముగా పిచ్చాసుపత్రి 'పేషంట'ని జవాబిచ్చారు."

విషయం శారదకు తెలియజేయకూడదు. ఆమె మనస్సు బాధపెట్టకూడదు. భర్తసేవలోనే తనకు ఆనందం ఉందనే మనస్తత్వం గల శారదను, ఆమెకు ప్రమేయంలేని విషయంలో జొనిపి, ఆమె అమాయకమైన మనస్సును బాధపెట్టకూడదు అనుకున్నాడు.

కాని ఈ విషయం అమాయకమైన శారద హృదయానికెలా తెలుస్తుంది. ఆమె అలాగే భర్తకేసి చూస్తూ నిలబడిపోయింది. కొద్ది క్షణాలలో మళ్ళీ తేరుకొని "యిదిగో కాఫీ తీసుకోండి" అని భర్తచేతికి కాఫీ గ్లాసు అందించి గబగబా లోపలికెళ్ళి కృష్ణకోసం మంచం పర్చింది. కృష్ణ నెమ్మదిగాలేచి వెళ్ళి మంచం మీద కూర్చున్నాడు. శారద అలాగే మంచం ప్రక్కగా నిలబడి కృష్ణను విచారంతో చూస్తోంది. కృష్ణ ఆమెవంక కన్నార్పకుండా కొంచెంసేపు చూసి అన్నాడు: "శారదా! రెండువారాలనుండి నా ప్రవర్తన విచిత్రంగా ఉందేమిటి అనుకుంటున్నావుకదూ?"

శారద ఆ మాటకు త్రుళ్ళిపడింది. "అవేం మాటలండీ! మీరు ఏం విచిత్రంగా ప్రవర్తించారు? ఇలాంటి లేనిపోనివన్నీ పెట్టుకొని కూర్చోకండి! ఆగండి! మీకు జావ కాచి తెస్తాను" అని వస్తున్న కన్నీళ్ళను బలవంతంగా ఆపుకుంటూ చీరకొంగును నోటిలో కుక్కుకొని వంటింట్లోకి తొందరగా వెళ్ళిపోయింది. కృష్ణ ఆమె వెళ్ళినవైపే ఆర్ద్రనయనాలతో చూస్తూ, అలా కన్నులు మూసుకున్నాడు.

* * *

మర్నాడు ఆఫీసుకు సెలవు రాసి పడేసి కృష్ణ పక్కమీదే పడుకుని ఇంగ్లీషు నవల చదువుకుంటున్నాడు. జ్వరం కొద్దిగా నిమ్మళించింది. ఇంతలో మార్నింగు పోస్టు వచ్చింది. పోస్టుమాన్ "సార్" అన్న కేకతో ఒక ఉత్తరం వచ్చి ముందుగదిలో పడింది. శారద వెళ్ళి ఉత్తరం తెచ్చింది. కృష్ణచేతిలో పెట్టి, ప్రక్కన నిలబడింది. అది తెనాలినుండి, నారాయణగారు రాసిన ఉత్తరం. దానిని కృష్ణ ఇలాగట్టిగా చదివేడు.

క్షేమం తెనాలి.

ది. 16-8-60.

ప్రియమైన కృష్ణకు నీ మామ నారాయణ ఆశీర్వదించి వ్రాయునది.

ఉభయ కుశలోపరి. ఉగాదికి నీవు చి॥ సౌ॥ శారదను తీసుకొని తప్పక రావలెను. క్రిందటి సారి నీవు వాచీ తీసుకోని కారణాన ఈసారికి అన్నీ కలిపి ఒక రేడియోను ఆర్డరిచ్చాను. నీకు యిదివరలో డబ్బు సర్దుబాటు లేనట్లుగా రాసియున్నావు. కాని దైవానుగ్రహమున డబ్బు సమకూడినది. నీవు, అమ్మాయి పండుగకు వచ్చి యిక్కడ సంతోషముగా గడిపిన, నాకు అంతకంటె కావలసినదేమిటి. చి॥ రాము, చి॥ సౌ॥ ఉష

లో ఉత్తరం రాస్తున్నంత సేపూ తొందరగా రమ్మని రాయమని ఒక పేగోల. అందుచేత, సాధ్యమైనంత త్వరలో, శారదను తీసుకొని పండగకు రావలెను.

ఇట్లు, ప్రియమైన
నారాయణ.

ఉత్తరం చదవడం ముగించి కృష్ణ పైతేదీ చూసి ఆశ్చర్యపోయేడు 16, మార్చి...... ఈ వేళ 28. యిదేమిటి యింతాలస్యం అయిందీ ఉత్తరంరావడం. తెనాలిలో వేసిన పోస్టుస్టాంపు చూసేడు. 22, మార్చి. యిప్పు డర్థమైంది కృష్ణకు. తనమామగారు వారం క్రిందటరాసిన ఉత్తరం, పోస్టుచేయడం లేటుచేసి వుంటారు. అయితే యిది మామ గారి తప్పు కాదన్నమాట. ఆ కొంటెరామం చేసుంటా డిదంతా.

శారద అంది! "మీకిలా జ్వరంగా ఉండే-మనం ఎలావెడతాముపండగకు" ఈసారికి వీలు లేదని రాసేయండి. మా తమ్ముడిచేత పంపు తారు రేడియో ఏమ"న్నట్లు చూసింది కృష్ణ ముఖంలోకి ప్రశ్నార్థకంగా.

"పోనీ నువ్వెళ్ళకూడదూ! నే నిక్కడే వుంటాను" అన్నాడు కృష్ణ.

"మిమ్మల్ని యిలా వదిలా! బావుందండీ మీవరస" అని కార్డు కలం పట్టుకొచ్చి కృష్ణచేతికిచ్చింది. కృష్ణ వుత్తరం రాసి, యిలా చదివేడు గట్టిగా.

క్షేమం పెద్దాపురం,
ది 28-3-60.

ఉగాది కానుక

గౌరవనీయులైన మామగారికి, అల్లుడు కృష్ణ నమస్కరించి వ్రాయునది.

మీరు వ్రాసిన ఉత్తరం అందింది. మీరు వ్రాసిన ప్రకారం పండుగకు రావడానికి నా కేలాంటి అభ్యంతరము లేదు. కాని, దుర దృష్టవశాత్తు నాకు నిన్నటినుండి జ్వరం తగి లింది. అదీ కాక, మాకు ఈ సారి సెలవల్లో కూడా ఆఫీస్ వర్కు ఉంది. అందుచేత జ్వరం తగ్గినా నేను రావడానికి వీలుపడదు. కనుక, మీ అమ్మాయిని పంపిద్దా మనుకుంటున్నాను. ఉమ, రాములు మా కోసం వెయిట్ చేస్తున్నారేమో పాపం. మరోలా అనుకోవద్దు.

యిట్లు
ప్రియమైన
కృష్ణ.

శారద కళ్ళనీరుతో, "అదేమిటండీ మళ్ళీ అలా రాసేరు. నేను వెళ్ళనని చెప్పేనుగా" అంది.

"మీ నాన్నగారు వాళ్ళూ మన కోసం వెయిట్ చేస్తూంటారు. పాపం నువ్వే నా వెళ్ళాలి. తప్పదు" అన్నాడు కృష్ణ.

"మరి మీ ఆరోగ్యం" అంది శారద.

"ఈ జ్వరం ఎప్పుడూ ఉంటుందేమిటి? రేపటికి తగ్గిపోదూ."

శారద అయిష్టంగా సమ్మతించింది.

* * *

మూడోరోజున కృష్ణకు జ్వరం పూర్తిగా తగ్గిపోయింది. ఆరోజే శారద పండుగ ప్రయాణం. కృష్ణ, శారదను సామర్లకోట స్టేషనుకు తీసుకెళ్ళి, 2-30కు మద్రాసు మెయిలుఎక్కించేడు. శారద రైలుపెట్టెలో, కిటికీదగ్గర కూర్చుంది. కృష్ణ ప్లాటు ఫారంమీదనిలబడి దిక్కులు చూస్తున్నాడు. వాళ్ళిద్దరూ మాట్లాడకుండా అలాగే నిల బడ్డారు చాలాసేపు. శారద గుడ్లనీరుకక్కు కొని ఎవరూ చూడకుండా చీరకొంగుతో తుడుచుకొంటోంది. పండగకు వెడుతు న్నట్లు, ఆనందఛాయలు ఆమె ముఖంలో శూన్యమయ్యాయి. భర్తతోడులేంటే పండుగ, సంతోషవిహీనమనే భావం ఆమెది. కృష్ణ అయోమయంగా శూన్యం లోకి చూస్తూ నిలబడిపోయాడు. ఏవో భావాలు అతని మెదడులో చెలరేగుతున్నా యి. ఇంతలోకే రైలుయింజను కూతకూసింది సిగ్నలుచూసి. గార్డు విజిలువేసి పచ్చజెండా చూపించేడు. రైలు మరోకసారి కూతకూసి బయలుదేరింది. "ఏమండీ" శారద పిలు పుతో కృష్ణ మళ్ళీ ఈలోకంలోకి వచ్చాడు.

"జాగ్రత్తగా వెళ్ళు! నేను రాలేదని, ఏమీ అనుకోవద్దని చెప్పు మీ..." యింకమాటాడ







లేక పోయేడు కృష్ణ. గొంతుక పూడుక పోయింది. మాట రాలేదు. అలాగే చూస్తూ కదులుతున్న రైలులోంచి ఊగుతున్న శారద చేతికి, సరిగా తనచేతిని ఊపుతూ రైలు కను మరుగై పోయేవరకూ అలాగే చూసేడు. రైలు దృష్టిని దాటి వెళ్లిపోయింది. కృష్ణ యింటికి కదిలేడు. అతనిమనస్సు మనస్సులో లేదు. అంతా అయోమయంగా ఉంది.

ఆరాత్రి అతనికి నిద్రపట్టలేదు. శారదను అన్యాయం చేస్తున్నానేమోనని బాధ పడ్డాడు కొంతసేపు. తన మామగారిపై తనిప్పు డేర్పరచుకొన్న అభిప్రాయం ఆధారాలులేని అబద్ధాల పుట్టలా కనిపిస్తోంది కొంతసేపు. మామగారు తనను కించపరచడం జ్ఞప్తికివస్తే అభిమానంవచ్చి కోపం కలుగుతోంది కొంతసేపు. అలా నిద్రలేకుండా రాత్రంతా గడిపి మర్నాడు పొద్దుట పూటలుకుపోయి, కాఫీ టిఫిను తీసుకొని అలా తన స్నేహితుడు వాసుయింటికి వెళ్లొద్దామని బయలుదేరాడు కృష్ణ.

దారిలో తన దూరబంధువు, శంకర్రావు కనబడ్డాడు. కృష్ణకు జ్ఞాపకం వచ్చింది. తనతల్లి చెప్పినశంకర్రావు యితనేనని వెంటనే శంకర్రావును ఆ విషయంలోకి దింపేడు.

"ఏమోయ్! శంకరం! ఏమిటి విశేషాలు? మొన్న తెనాలి వెళ్ళావనుకుంటాను."

"అవునండీ! మీ కెలా తెలుసు?"

"ఎలా తెలిస్తే ఏంలే! అన్నట్టు మా మామగారింటి కెళ్లేవేమిటి?"

"ఆ వెళ్లేనండి."

"ఏమిటి సంగతి?"

"ఏముందండీ! ఏవో నాలుగు లోకాభిరామాయణం కబుర్లు. అంతే, అన్నట్టు! చెప్పడం మర్చిపోయాను! మీకు పండగకు రేడియోగ్రెజెంటు! చూపించేరండీ మీ మామగారు నాకు ఫిలిప్సు రేడియోసెట్టు. చాలా బావుందనుకోండి! నిజంగా అలాంటి మామగారు దొరకడం మీ అదృష్టంఅండీ. మీరు ఏవీ అడగకుండానే ఆయన ఇస్తున్నారుటగా."

"అలాని ఎవరు చెప్పారు?"

"ఇంకెవరూ! నారాయణగారే నండీ! నాకలాంటి మామగారుంటే ఒక రోల్సురాయిస్ కారు కోరి ఉండేవాణ్ణి. అవునూ! యింకా మీరు పండగకు వెళ్ళలేదేమిటి— రేపేకదండీ ఉగాది...ఆఁ!...ఏమండోయ్! కృష్ణగారూ! ఏమిటి ఆలోచిస్తున్నారు!"

"ఆఁ! ఏమిటీ!"

"అయ్యో! వినబడలేదండీ! రేపేగదా ఉగాది యింకా బయలు దేరలే దేమిటి తెనాలి."

"యిదిగోనోయ్! యివ్వాళే బయల్దేరుతున్నాను."

"మరింక వెళ్తానుసార్"

"మంచిది". కృష్ణ తిరుగుమొహంపెట్టి యింటికి బయలుదేరాడు. తనతల్లి ప్రవర్తన తలచుకొంటే తనకే సిగ్గు కలుగుతోంది. పెద్దదై యుండి తనతల్లి అంత నీచానికి పాల్పడుతుందని కృష్ణ ఏనాడూ అనుకోలేదు. అందుకనే ఈనాటి ఈ అనుకోని సంఘటనకు తల్లడిల్లిపోయాడు. ఆధారాలు లేకుండా, తనతల్లి చెప్పిన ఒకఅబద్ధం విలుగా తీసుకొని తన మామగారిపై తను తయారు చేసికొన్న అభిప్రాయం...ఛీ! తన మీద తనకే అసహ్యం కలిగింది. తనభార్య శారదకు కంటినీరు కల్పించిన తన ప్రవర్తన తలచుకొంటే శారదపై జాలి, అభిమానం ఒక్కసారి పెల్లుబికి కన్నీటిరూపంలో బైటకివచ్చేస్తున్నాయి. అతను అలాగే అచేతనుడై, యింటికిమరలి మంచంమీద వ్రాలిపోయాడు.

ఇప్పుడు తన కర్తవ్యమేమిటి! పండగకు అత్తారింటికి వెళ్లడమా? లేక...కూడదు! తను వెళ్లి తీరాలి!! శారదమనస్సుకు ఊరట కలిగించాలి. తనకోసం నిరీక్షిస్తున్న శారద తల్లిదండ్రుల్ని నిరాశపరచకూడదు.

అంతే కృష్ణ. మంచంమీదనుంచి లేచి, తొందరగా బెడ్డింగుసర్దడం మొదలుపెట్టాడు. యింక ట్రైనుకు 45 నిమిషాలు టైముంది. అతను టైముకే సామర్లకోట స్టేషనుకువచ్చి ట్రైను అందుకోగలిగాడు.

*　　*　　*

ఇంట్లోకి ప్రవేశించిన కృష్ణనుచూసి మామగారు నారాయణ, అర్థంగాక అలా చూస్తూ నిలబడి పోయారు. ఇంతట్లోనే తేరుకొని "అమ్మాయీ! శారదా!! నీళ్ళుపట్రా! అల్లుడొచ్చాడు." అని కేకవేశారు. శారదవచ్చి ఆశ్చర్యంగా గుమ్మంలోంచి తొంగిచూసి చిరునవ్వుతో లోపలికి పరుగెత్తింది నీళ్ళకోసం. ఇంతలోకే "బావొచ్చాడు, బావొచ్చాడు" అని ఉషా, రామం పరుగెత్తుకొచ్చి కృష్ణ చెరో చెయ్యీ పట్టుకొని లోపలికి నడిపించుకెళ్లారు. ఆయింట్లో గదిలోనించి రేడియోలో "వచ్చేనమ్మా! వచ్చేనే! ఉగాదిపండుగ వచ్చేనే" మధురగీతం వినవస్తోంది. పండుగ సంబరం వెల్లివిరిసిందాయింట్లో. ★



యస్మాత్ త్వయా హతః కేశీ
తస్మాన్మ ద్వాచనం శృణు
కేశవో నామ నామ్నాత్వం
ఖ్యాతో లోకే భవిష్యసి॥

సభాపర్వం-6


శ్రీకృష్ణ ఘోటకరక్కసుల యుద్ధాన్ని దేవతలు ఆకాశంలో అదృశ్యులై వుండి దర్శించారు. వారికి అప్పుడు ఒక్కటే విచిత్రమైంది. అంతటి దానవుణ్ణి చంపగా ఉద్యోగించే ముందు శ్రీకృష్ణుడు ఎట్లా పద్మపలాశాక్షుడై వున్నాడో ఇప్పుడు అట్లాగే పద్మపలాశాక్షుడై వున్నాడు. అప్పుడు ఎట్లా మందహాససుందర వదనారవిందుడై వున్నాడో, ఇప్పుడుగూడా అట్లాగే మందహాస సుందర వదనారవిందుడై వున్నాడు. ఇంతవరకు బహుమంది దానవులను శ్రీకృష్ణుడు చంపగా, ఈ దేవతలు అదృశ్యచారులై తిలకించారు గాని, కేశి పొందినటువంటి విచిత్ర మరణాన్ని వారు ఇప్పుడే చూచారు. ఆ కేశి వధ చూచి గోపకులు సంతోషించారు. గోపికలు ప్రముదితమనస్కలై నారు. బంధువులు ఆనందతుందిలులైనారు. గోకులం ఇంతటితో నిరుపద్రవం అయిందని అందరు అనుకున్నారు. గోకులవాసులందరు ఘోర విపత్ సముద్రాన్ని ఈది ఉత్సేక సముద్రులై ఎలమి చెందారు. గోపికలు వచ్చి చూపులనే పూలమాలలతో శ్రీకృష్ణుణ్ణి ముంచి ఎత్తారు. గోపవృద్ధులు అవ్యాకులబుద్ధులై నుతి శతార్చన భంగుల కొల్చారు. కొల్చి ఇట్లా అన్నారు: అహో! తాత! నీయీ మహాకర్మ వలన లోకకంటకుడైన హయదానవుడు నిహతిని చెందాడు. ఈ హయరూపంతో వీడు బృందావనాన్ని మనుష్యులకు, మృగములకు, పక్షులకు అసేవ్యం చేశాడు. ఇప్పుడునీ యీ చేతవలన తిరిగి బృందావనం సకల క్షేమంకరమై ఒప్ప మిగలగలు

హరివంశము

తున్నది. ఈ హయదానవుడు పరమపాపి. వాణ్ణి చంపి ఇప్పుడు నీవు పుణ్యం కట్టుకున్నావు. నీవు అంటూ వచ్చి వీణ్ణి చంపనిపక్షంలో మేమంతా ఏమైపోయేవాళ్ళం? వాడు నీ వచ్చేలోగా ఎన్ని పశువులను చంపుకుతిన్నాడు! ఎంతమంది గోవులను చంపాడు! ఎన్ని గోవులను, గోవత్సాలను చంపాడు! ఇక్కడ ఒక్కచోటేనా, వీడు ఈ పనిచేసింది! కాదు. బృందావనంలోని ఇతర జనపదాలను గూడా వీడు ఇట్లాగే నాశనంచేశాడు. లోకానికి ప్రళయం తెచ్చిపెట్టగలనన్న ధీమాతో వాడు ఇంతకుముందుదాకా విక్రమించాడు. ఇంతకుముందు వాడిముందు దేవతలే నిల్వలేకపోయినారంటే, ఇక మనుష్యుల సంగతి ఎందుకు! కృష్ణా! మనుష్యులలో, దేవతలలో శ్రేష్ఠుడివి నువ్వు. నీవల్ల ఈ పని జరిగింది. ఇక సర్వలోకాలు సుఖిస్తాయి.

ఇప్పటివరకు దేవతలతోపాటు అంతర్హితుడై వుండి నారదుడుగూడా ఈ కృష్ణ కేశి సంగ్రామాన్ని తిలకించినవాడు, ఇప్పుడు ఆవిష్కృతుడైనాడు. "కృష్ణ! కృష్ణ! విష్ణు! విష్ణు! సంప్రీతుణ్ణయినాను. దేవేశ! సంప్రీతుణ్ణయినాను. శ్రీవిష్ణు! శ్రీకృష్ణ! సంప్రీతుణ్ణయినాను—"అంటూ శ్రీకృష్ణదేవుణ్ణి పేర్కొంటూ తన్ను ఎరిగించుకున్నాడు: "స్వామి! నేను నారదుణ్ణి. ఖగముడైన మునిని. విప్రుణ్ణి. ఎక్కడ పోరాటాలు కల్గుతాయా! ఎవ్వరు చివ్వలకు ఉత్సహిస్తూవుంటారా! అని కోరుకుంటూ నేను ఎల్లదిక్కుల్లోను భ్రమ్మరుతూవుంటాను. ఇవ్వాళ్ళ ఇక్కడ నీ పరాక్రమం అంటే ఏమిటో కన్నులారా చూచాను. ఇది చూడడానికి ఎక్కడినుంచో వచ్చాను. ఈ మూడులోకాలలో ఇంతింత పనులు చెయ్యాలంటే నాకు ఇక్కడ నీవే కనపడినావు! అక్కడ శివుడే కనపడినాడు. మీ ఇరువురు తప్ప ఒరులకు ఇట్టిపనులు చేయడం అసాధ్యం. అయితే యీ హయదానవుని విషయంలో శివుడుగూడా కొంత తీసికట్టుకాగలడేమోననే అనిపించింది. వీణ్ణి సంగరక్రియలలో తారొక్కనడం అంత మాటలుకాదు. అట్టి బలిష్ఠుణ్ణి నువ్వు క్రీడాయితస్ఫూర్తి విస్మయసంపాదినిగా సంహరించివేశావు. పూతనాది దితిసంతానాన్ని ఎంతమందినో నీవు సంహరించడం తెలుసుకొనివున్నానుగాని, కాని ఈ సంహారమే లోకాద్భుతంగా ఉంది. ఈ దానవుణ్ణిచూస్తే మహేంద్రునియంతవాడికి గూడా చెమటలు పడుతూవుంటాయి. వాణ్ణి ఇప్పుడు నీవు అవలీలగా చంపి కేశినిషూదనుడవైనావు.

"భగవన్! నేను ఇప్పుడు యీ శాసనం చేస్తున్నాను. కేశి అనే ఈదానవుడు నీ చేతులలో మడిసినాడు. అందువల్ల నీవు కేశవుడవైనావు. ఇకనుంచి నీవు అన్నిలోకాలలోను కేశవనామధేయవిఖ్యాతుడవవుతావు. నీవలన లోకాలకు స్వస్థత ఏర్పడింది. ముందుముందు స్వస్థంగావుండే అవకాశం ఏర్పడింది. నీ యీ కార్యం అశేషకృతులలోను శ్రేష్ఠమయింది. నీకన్నా శక్తిమంతుడు మరొకడు లేడు. ప్రభూ! నీకు స్వస్తి! లోకాలకు స్వస్తి! సకలలోకధులకు, లోకపాలురకు స్వస్తి! ఈ అన్నీ నీవు. నీకు స్వస్తి. నీవు ఈ నరవేషధారివై కార్యాంతరంగా ఇక్కడ పుట్టావు. దివౌకసుల కార్యనిర్వహణార్థం ఇట్లా ఇక్కడ ఉద్భవించావు. ఇక్కడ నరుడవై విడంబనం చూపిస్తున్నావు. క్రీడిస్తున్నావు. పూతనహూల్చుటాదిగాగల బహువిభూతులను ప్రదర్శించావు. భగవన్! ఇకముందు



చిత్రకారుడు— ఎమ్. శ్రీధర్ (నెల్లూరు)

భారతమహాహవం జరిగేకాలం ఆసన్నం అవుతున్నది. ఆ యుద్ధంలో ధరణిలోగల రాజులు చాలామంది నిహతులౌతారు. వారి రాకకోసం అప్పుడే దివౌకసులు స్వర్గానికి మార్గాలు ఏర్పాటుచేస్తున్నారు. స్వామి! ఉగ్రసేనుని పుత్రుడు కంసుడు నీ చేతిలో శాంతిని పొందుతాడు. ఆ తర్వాత భూమిరాజులతో నీకు యుద్ధం అవుతుంది. నువ్వు అప్రతిమకర్మాణుడవు. అప్రతిమకర్మాణులయిన పాండవులకు ఆశ్రయ మవుతావు. ధరణిగల ధరణీపతులంతా నిన్ను ఆశ్రయిసారు. రాజుల ఒండొరులతో తలపెట్టి నీ పుట్టినపనిని తుదముట్టిసావే. అందులో సంశయం ఏమీలేదు. ఈదృశాలైన నీ అద్భుతకృతులు శ్రుతిలోకశేఖరీభూతాలవుతాయి. తండ్రీ! నువ్వు ఎవ్వరవు? జగత్పతివి. ఆద్యుడివి. ఆదిదేవుడివి. అనంతుడివి. ఉత్తమబోధరూపతాహ్యాద్యుడివి. ఉద్యతాఖిల సహేతుకసృష్టివిధాయివి. ఉద్భటచ్ఛేద్యనవద్యవీర్యుడివి. సిద్ధుడివి. నీకు నమస్కారం చెయ్యడం అనే ఆస్వాద్యసుధారసం మాకు ఎప్పుడు కల్గుతూవుండాలని కోరుకుంటూవుంటాము."

ఈ మాటలు చెబుతూ చెబుతూ నారదుడు అంతర్హితుడైపోయినాడు. దేవసంగీతపోషి అయిన నారదుడు తిరిగి ఖమార్గగతుడై శ్రీకృష్ణదేవుని అద్భుతక్రీడలను గానంచేసుకుంటూ పోయినాడు. శ్రీకృష్ణుడు గోపకులతో, గోపికలతో, నీలాసుందరీసహితుడై వ్రజంలో ప్రవేశించాడు.

అదిర ఓయి! ఘోరభుజగాయతమూరకపర్రి! యీ రయిడన్
ఒద్దికలేని నామతి సముదతమై, పరిణద్ధకృద్ధమై,
హద్దులు లేనిదై, కహుకహోర్భటి దుర్భరబర్బరాకృతిన్
దిద్దికొనెన్; శివా! అనుమతించర కృష్ణపదాబ్జచింతనన్. ★

హారీత శివశరణ



మధు జూనియర్ లాయరుగా ఉంటున్న రోజు లవి. తండ్రికోరిక నెరవేర్చటం కోసం లా చదివాడు. ఏదైనా సరే పట్టుగా కృషిచేయగల స్వభావం అతనిది. ఈ గుణమే అతన్ని మానవుడిగా రూపొందించింది. మొదట చీకూ చింతా లేకుండా యెంత హాయిగా కాలం గడిపాడో ప్రాక్టీసు ప్రారంభించిన తరువాత అన్ని యిబ్బందులూ అనుభవించాడు. ఎంకిపాటలు పాడటంలో, ప్రేమప్రదమైన కథలు వ్రాయటంలో ప్రత్యేకమైన అభిరుచి వుండేది.

ఉన్న నాలుగెకరాల పొలాన్ని చూచుకొంటూ మధు తండ్రి కాలంవెళ్ళబుచ్చుతుండేవాడు. "ఒరే మధు హాయిగా లా చదివి ప్రాక్టీసు పెట్టరా - మన వంశంలో ప్లీడరీ వృత్తిలో ఉన్నవారు ఒక్కరూ లేరూ" అని చెబుతూ ఉండేవాడు తండ్రి. మధు బి. ఏ. ప్యాసుకాగానే తండ్రి ఆదేశానుసారం బి. ఎల్. చదివాడు. సంవత్సరం తరువాత పట్టా పుచ్చుకొన్నాడు. పట్టాపుచ్చుకొని చెక్క కొట్టినంతలో ఎవరూ వెతుక్కుంటూ రారు - సరికదా చూచైనా రారు. ప్రాక్టీసు బాగా రావటానికి కొన్ని సుగుణాలు సంపాదించుకోవాలి. పలుకుబడి, పేరు, కబుర్లు చెప్పగలుగటం! మంచివా డనిపించుకోవటం! అన్నిటికన్నా ముఖ్యమైనది! బలమైన కేసును పొందటం! ఇంతకన్నా ముఖ్యమైనది అదృష్టం - అని మధుకుతండ్రి అప్పుడప్పుడు చెబుతుండేవాడు. మధు పట్టా పుచ్చుకోగానే, మధును ఊళ్లో పలుకుబడిగల లాయరైన పరంధామయ్య దగ్గర చేర్పించాడు అతని తండ్రి. వంశపారంపర్యంగా ప్రాక్టీసు వస్తున్న వాండ్లకే అట్టే యిబ్బంది ఉండదు. కాని అది లేనివారుమాత్రం యమయాతన పడవలసి ఉంటుంది. అనుభవం గడించటానికి మధు కొంతకాలం సీనియర్ లాయరు దగ్గర కోటిలో పప్పులాగా నలగాలి. ఇది చాలా అవసరం. అందుకే మధు పరంధామయ్య దగ్గర చేరింది. మధు రోజూ నల్లకోటు వేసుకెళ్లుతుంటే, మధు తండ్రి వెంకటప్పయ్యగారి మనస్సు ఆనందడోలికలలో ఊగిసలాడేది. "ఏనాటికైనా మావాడు జడ్జీకావలసిందే" అని అనుకొని మురిసిపోయేవాడు. కాని విధి బలీయమైంది. మధు ప్రాక్టీసు ప్రారంభించిన మూడు నెలలకే వెంకటప్పయ్య గుండె జబ్బువల్ల మరణించాడు. తండ్రి మరణంతో నూతన బాధ్యతలు మధు భుజస్కంధాలపై బడ్డాయి. విధవప్రాక్టీసులో కృళ్లి కృశించేకన్నా హాయిగా ఉద్యోగం చేసుకుంటే బాగుండు ననిపించింది.

"మధూ నువ్వు ప్రాక్టీసు మానేస్తే చచ్చి స్వర్గాన వున్న నాన్నగారి ఆత్మ క్షోభిస్తుంది. వారి ఆత్మ శాంతికోసమన్నా నువ్వు ప్రాక్టీసు చెయ్యాలి"—అంది కన్న తల్లి. "అవున్రా మధూ అమ్మమాట విను" అన్నాడు పిల్ల నివ్వనున్న మామ. నాన్న ఆత్మశాంతికోసమన్నా ప్రాక్టీసు చేయాలి, ఏనాటికైనా వృద్ధిలోకి రాకపోతానా అని అనుకున్నాడు మధు.

నిష్ఠగా పని ప్రారంభించాడు. రోజూ ప్రొద్దున్నే పరంధామయ్యగారి ఆఫీసుకెళ్ళేవాడు. పదిగంటలకు యింటికొచ్చి భోజనంచేసి, కోర్టుకు పోయి, సాయంత్రం వచ్చి మళ్ళీ రాత్రికి ఆఫీసుకు పోయేవాడు. ఒక్కొక్కసారి రాత్రి ప్రొద్దుపోవటం కూడా జరుగుతూండేది. ఈ విధంగా ఒక సంవత్సరం గడిచింది. ఒక్కరోజు కూడా కోర్టులో నోరు తెరిచి రెండు ముక్కలు మాట్లాడే అవకాశం లభించలేదు. వాయిదాలు కోరటం, తప్ప మరోపని యిచ్చేవాడు కాదు పరంధామయ్య. మధు యెప్పుడూ వాయిదాలు కోరడం చూచి జడ్జీలు కూడా విసుక్కునే వాళ్లు. ఒక్క చిన్న కేసు

... ప్తలేను, నిర్వహించ లేదు. మధు పనిలేకుండా తిరగటం చూచి అతని లాగా జూనియర్స్‌గా పనిచేస్తున్న వాళ్ళు హేయభావంతో నవ్వుకొంటూండే వాళ్ళు. ఈ విషయం మధు గమనించినా తలవంచుకు పోతూండేవాడు. ఏనాటికైనా పరంధామయ్యగారు తనకింత త్రోవ చూపించకపోతాడా అన్న ఆశతప్ప మరొకటిలేదు మధుకు. సంవత్సరం గడిచినా దమ్మిడీ సంపాదన లేదు సరికదా దమ్మిడీ విలువ చేసేపని కూడా నేర్చుకోలేదు. పరంధామయ్య కొద్దిగా ముక్కోపి—చీదరింపు కూడాను. అందుకే ఆయనతో మాట్లాడేందుకు సంశయించేవాడు. అప్పటికీ ఒకరోజు నోరు తెరచి అడిగాడు. "సార్ నాకు వర్కు నేర్చుకోవాలని వుంది. చిన్న చిన్న కేసులు నిర్వహించటం చెప్పండి" అన్నాడు. పరంధామయ్యకు మధు ఇలా అడగడం అదోలా అనిపించింది. అయినా లౌక్యంగా ఇలా అన్నాడు—"పని నేర్చుకోవటానికేగా నువ్వు నా దగ్గరకు వొచ్చింది. తొందరపడితే యెలా చెప్పు. పేషన్స్ ఉండాలి మరి. కనీసం నాలుగయిదు సంవత్సరాలయినా పడుతుంది త్రోవలోకి రావటానికి. నిన్న రాత్రి ఆంధ్రా లా రిపోర్టర్‌లో ఒక డెసిషన్ వచ్చింది చూశావా?" అన్నాడు విషయం మారుస్తూ. మధుకు పరంధామయ్యగారి దగ్గర ఈ ప్రస్తావన తెచ్చే అవకాశంలభించలేదు. ఒకరోజు సాయంత్రం మధు కోర్టునుండి వస్తుంటే పాత క్లయింటు ఒకతను కనిపించి పలుకరించాడు. "బాబూ మీ పని ఎలావుంది?" అని. ఏడవలేక నవ్వుతూ "బాగానేవుంది..." అని అన్నాడు మధు.

"బాబుగారూ మీ విషయం నాకంతా తెలుసు. మీరు బాగా పని నేర్చుకోవాలని మీ నాన్నగారు మిమ్మల్ను పరంధామయ్యగారి దగ్గర వుంచారు. కాని ఆయనకు విశాల హృదయం లేదు. మీరు మీ భవిష్యత్తును బాగుచేసుకోదలుచుకొంటే వెంటనే ఆయన దగ్గర మానేసి హైద్రాబాదు వెళ్ళండి" అని అన్నాడు ఆ పాతక్లయింటు.

ఆ రాత్రంతా మధుకు నిద్ర పట్టలేదు. నిజంగానే తనంటే పరంధామయ్యగారికి యిష్టంలేదు. కాకపోతే తనకెందుకు వీసమంత పనైనా నేర్పడు? గుమాస్తాలాగా వాడుకోవటం తప్ప జూనియర్‌గా భావించటంలేదు. ఈ వృత్తిలో యింత తతంగం ఉంటుందని తనెప్పుడూ ఊహించలేదు. ఏమైనా సరే చచ్చినా బ్రతికినా ఈ వృత్తిలోనే ఉండిపోవాలని నిర్ణయించుకొన్నాడు మధు. ప్రొద్దున్నే వీరయ్యను పిలిచి "ఓరే వీరాయి ఈపుస్తకాలు,దస్త్రాలు తీసుకెళ్ళి పరంధామయ్యగారికి యిచ్చెయ్యి" అని వీరాయి మొహాన పారేశాడు. ఆ రోజుతో పరంధామయ్య ఆఫీసుకు ఉద్యోగం చెప్పటం అయింది. పరంధామయ్య రెండుసార్లు కబురుచేసినా వెళ్ళలేదు.

మధు హైద్రాబాదు వెళ్ళటానికి నిశ్చయించుకొన్నాడు. పని నేర్చుకొని ప్రాక్టీసు పెట్టుకోవటానికి హైద్రాబాదు వెళ్ళాలా? అంది మధు తల్లి. "ఈ ఊళ్ళో బాగా ప్రాక్టీసున్న వకీళ్ళంతా అలా హైద్రాబాదు వెళ్ళినవాళ్ళేనా?" అన్నాడు మేనమామ.

శ్రద్ధగా ఉండి నేర్చుకుంటే ఆపాటి పని పరంధామయ్యగారు నేర్పలేక పోతారా అని యిరుగుపొరుగువారు అన్నారు. మధు హైదరాబాదు వెళ్ళటం యెవ్వరికీ యిష్టం లేదు. మధు మొండితనం, పట్టుదల అందరికీ తెలిసిందే. ఒప్పుకోక తప్పింది కాదు - ఒక షరతు మీద. సరళను వివాహం చేసుకోవటం. భవిష్యత్తును బాగా ఆలోచించాడు. కాని తాను సరళను వివాహం ఆడతాడని తండ్రిగూడా విశ్వసించాడు. వివాహానికి అంగీకరించాడు. వివాహం అయిన నెలరోజులకు హైద్రాబాదు వెళ్ళాడు.

హైద్రాబాదులో మధుకు బంధువులు యెవరూ లేరు. ఉన్న ఒకరిద్దరు యెందుకూ పనికిరానివారు. రెండు పూటలు గట్టిగా ఉంటే రైల్వేగైడ్ చేతికిచ్చి బండెక్కమని లౌక్యంగా చెప్పేరకం. మధుప్రియమిత్రుడు రవికాంత్ నగరంలో ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరుగా ఉంటున్నాడు. రైలు దిగంగానే రవికాంత్ మధును రిసీవ్ చేసి యింటికి తీసుకెళ్ళాడు. సరయు మధును కుశలప్రశ్న వేసింది. "ఓరేమధూ నువ్వుతప్పక ఒకరోజున లైఫ్‌లో బాగా వృద్ధిలోకి వస్తావురా" అని ఉత్సాహమిచ్చాడు. రవికాంత్ యింటిలోనే ఒక రూమ్‌లో ఉండక తప్పిందికాదు. ఊళ్ళో బాగా పలుకుబడిగల అయ్యరుగారిదగ్గర ఆరు నెలలు నేర్చుకుంటే అరవైయేళ్ళ అనుభవం వస్తుందని-మధుకు కొందరుమిత్రులు చెప్పారు. రవికాంత్‌ను వెంటబెట్టుకొని అయ్యరుగారిని సందర్శించాడు. ఆయన ఆఫీసులో గుమాస్తాలు కంపెనీలో కూర్చున్నట్టుగా జూనియర్లు కూర్చుని ఉన్నారు - అరడజన్ మంది. "మిస్టర్ రవికాంత్ నా ఆఫీసు యిప్పుడు ఫుల్ గాఉంది. వెయ్యిరూపాయిలు యిచ్చి చేరుతానన్నా ఖాళీలేదు" అని కుండ బద్దలు కొట్టినట్టుగా అన్నాడు. అంతపెద్దఆఫీసులో చేరి మందలో కలియటంకన్నా మరేదైనా చూచుకోవటం సబబని తోచింది మధుకు. అంతేకాగు అయ్యరుగారి ఆఫీసులో ఉన్న జూనియర్లంతా ఆయన కొడుకులు, మేనల్లుళ్ళు, బావమరదులు - ఇంక పరాయివాడికి స్థానం ఉంటుందా? నెలరోజుల అన్వేషణ ఫలితంగా ఒక పేరుబడ్డ లాయరు రవికాంత్ రికమెండేషన్‌వలన మధును జూనియర్‌గా తీసుకున్నాడు. ఆయన పేరు మూర్తి.

మూర్తిగారికి కుమార్తెలు తప్ప కొడుకులు లేరు. అందువలన భవిష్యత్తులో కొంపిటీషన్ ఉంటుందన్న భయం లేదనుకొన్నాడు మధు—హాయిగా యిక్కడే రెండు మూడేండ్లు ఉండిపోవటానికి నిశ్చయించుకొన్నాడు. మధును యెంతో అప్యాయతతో ఆదరించాడు మూర్తి. రవికాంత్‌కు విజయవాడ ట్రాన్స్‌ఫర్ కావటంతో తన బస ఛేంబర్‌కి దగ్గరగా ఉన్న హోటల్‌కి మార్చాడు మధు. మూర్తికి కారు ఉండటం మూలాన హైద్రాబాదులో చెట్టుకు పుట్టకు ఉన్న కోర్టులవెంబడి తిరగటానికి హాయిగా ఉండేది—మధుకు. మేజిస్ట్రేటు కోర్టు, డిస్ట్రిక్ట్ కోర్టు, పనంతా మధుకు అప్పగించబడింది. అనతికాలంలోనే మూర్తికి మధుమీద నమ్మకం, గౌరవం యేర్పడింది. ఏపనైనా చక్కగా చేస్తాడన్న ధైర్యం కలిగింది. మధు హుషారుగా ఉండటం, ఫలోక్తిగా మాడట్లాటం చూచి మూర్తి యెంతో మురిసిపోయాడు. తన కుమార్తెను కట్టబెడితే బాగుంటుందనిపించింది మూర్తికి. ఓరోజు మధును పిలిచి యిలా అన్నాడు: "ఇదిగో మధు నీతో ఒక విషయము చెప్పాలనుకొంటున్నాను."

"చెప్పండి చేస్తాను" అన్నాడు బుద్ధిమంతుడిలాగా.

"నువ్వు చురుకైన యువకుడివి. త్వరలో వృద్ధిలోకి వస్తావు. నాకు యెవరున్నారు కనుక. ఈ ప్రాక్టీసంతా నీకే దక్కుతుంది. నీకు మా అమ్మాయిని యిచ్చి వివాహం చెయ్యాలనుకొంటున్నాను" అన్నాడు మూర్తి.

మధు నివ్వెరపోయాడు. కత్తితో వ్రేటు వేసినా నెత్తురుచుక్క లేనట్టుగా మధు మొహం పాలిపోయింది. పాపం తనమీద మూర్తి యెన్ని ఆశలు నిర్మించుకొన్నాడో. సగళతో వివాహం కాకుండా ఉంటే యెంత బాగుండేది? లేదని చెప్పితే—మోసం

విందు ముగిసిన తర్వాత ఉపన్యాసకుడు అందరినీ విసిగించి పార వేస్తున్నాడు. విధిలేక వింటున్నారు అందరూ. ఇది గమనించాడేమో అతను, "చాలా సేపయినట్లుంది నేను మొదలు పెట్టి! ఎవరయినా కాస్త గంట ఎంతయిందో చెప్తారా?" అని అడిగాడు. "నీకు గడియారంతో పనేమిటి? వెనకాలే 'కాలెండర్' ఉంది చూసుకో" అని ఒక శ్రోత అరిచాడు.

జూనియర్ లాయర్

చేయటం అవుతుంది. అయింది అంటే మూర్తికి నిరాశ—నిస్పృహ. తనకు యిక్కడ స్థానం ఉండదు.

"మధూ అలా చూస్తావేం? ఆలోచించి చెప్పు. మా ఆవిడకు కూడా నీ సంబంధం నచ్చింది."

"హరి భగవంతుడా ఏం చెయ్యాలి? నుయ్యికి—గొయ్యికి మధ్య చిక్కుకొన్నాను. ఎటుపోయినా యిప్పు తప్పదు. అలాంటప్పుడు నిజం చెప్పటం మంచి" దని నిర్ణయించుకొన్నాడు.

"క్షమించండి నాకు వివాహమైంది" అన్నాడు మధు. మూర్తి ఆశలన్నీ కుప్పగా కూలిపోయినవి. చివాలున లేచి వెళ్ళిపోయాడు మూర్తి.

ఈ సంఘటన జరిగిన నాటినుండి మూర్తిలో ఏదో ఒక వింత స్వభావం గోచరించింది మధుకు. ముక్తసరిగా జవాబు చెప్పటం, ఒకటి రెండుసార్లు విసుగ్గా నటించటం జరిగింది. ఇదంతా తనకు వివాహం అయినందు కనే మధు గ్రహించకపోలేదు. నెలరోజుల తరువాత ఓరోజు ఛేంబరులో మరో క్రొత్త జూనియర్ సాక్షాత్కరించాడు. అతనిపేరు చెప్పటం అనవసరం. ఆ క్రొత్త జూనియర్ చేతికి మధు చూస్తూన్న డిస్ట్రిక్ట్ కోర్టు వర్కు పూర్తిగా అప్పగించబడింది. నూటికీ కోటికీ ఒకసారి తగిలే క్రిమినల్ ఫైయిళ్ళు మాత్రం మధుకు మిగిలినయ్. ఇంక కొంతకాలం ఈ ఆఫీసులోనే ఉంటే 'సర్దుకో' మని చెప్పే అవసరం మూర్తిగారికి కలుగుతుందని మధు గ్రహించి, తీరా పని నేర్చుకొని దారినపడే సమయానికి మూర్తి ఆఫీసునుండి నిష్క్రమించాడు.

ఆఫీసునుండి నిష్క్రమించిన వారం రోజులకు మధు తల్లి, సరళ ఊరినుండి వచ్చారు—ముందే చెప్పకుండా. గోరుచుట్టు మీద రోకలిపోటు. ఏదైనా అనుభవించక తప్పదు. వెంటనే రూమ్ ఖాళీచేసి చిన్న ఇల్లు తీసుకున్నాడు. స్వంతంగా ప్రాక్టీసు పెట్టడానికి ధైర్యం చాల్లేదు. మరో రెండు సంవత్సరాలపాటు యెవరిదగ్గరైనా ఉంటూ ఈ లోపుగా స్వంతప్రాక్టీసుకు యేర్పాటు చేసుకుంటే బాగుండుననిపించింది. కాని తన మీద దయచూపించే దాత కనిపించలేదు. అడపా తడపా తగిలే చిన్న చిన్న కేసులతో పొట్ట పెళ్ళపోసుకోవటం కూడా కష్టమైంది. ఒకరోజు మధు చెయ్యటానికి పనిలేక హైకోర్టు వరండాలో నిలబడి దూరాన కనిపిస్తున్న గుడిగోపురానికేసి చూస్తూ ని॰

(45 వ పేజీ చూడండి)



(గతవారం తరువాయి)

మల్లిబాబుకు బెజవాడలో బండి తప్పిపోయింది. అక్కడ కొంతసేపు ఆగిపోయాడు. గుడివాడ చేరేసరికి బాగా పొద్దుపోయింది. దారి పొడుగూతా అతని మనసు గుంజాటన పడుతూనే ఉంది.

స్టేషన్‌లో బండి ఆగింది. అతను సామాను సద్దుకుని నెమ్మదిగా ప్లాటుఫారంమీదికి దిగాడు. ప్రయాణీకులను తప్పించుకుంటూ బయటపడేసరికి ఒళ్ళంతా నలిగినట్టయిపోయింది.

ఓ బండివాడు ఎదురుగా వచ్చి "బండి కట్టనా బాబూ?" అన్నాడు.

ఇంటి గుర్తు చెప్పి బేరం ఆడి బండిఎక్కి కూచున్నాడు. బండి సాగిపోతుంటే రెండు సంవత్సరాల క్రితం చూసిన ఊగును పోల్చుకుందుకు చీకటి అడ్డుపడి తృప్తికోసం బండివాడ్ని ప్రశ్నలు వేస్తూ "అగ్రహారం బడి దాటిపోయామా", 'మర్రిచెట్టు ఇంకా రాలేదన్నమాట', 'ఊరు రోజురోజుకు పెరిగిపోతూందన్నమాట' ఇలాంటి హావభావాలతో మనసు లోంచి ఈ మాటలు తోసుకువచ్చి ఇంటి ముందు బండిఆపి 'దిగండి బాబూ' అని బండివాడు హెచ్చరించేసరికి గుండె ఝల్లుమన్నట్టయి వేగంగా కొట్టుకునే గుండెను చిక్కబట్టుకుని బండి దిగింతర్వాత గేటు తలుపు ముందు వరండా, రెండు కిటికీలూ చీకట్లోనే పోల్చుకునేసరికి అన్ని భావాలూ ఇగిరి చక్కాపోయాయి.

గేటుమీద చెయ్యివేస్తే వణుకు పట్టుకున్నట్టయి పట్టు తప్పిపోయింది.

మెల్లగా నిశ్శబ్దంగా గేటు తెరుచుకుంది. వీధి కుక్క దూరంనుంచే ముట్టె ముందుకు చాచి వాసన చూసి వెళ్ళిపోయింది. కిటికీ లోంచి సన్నగా వెలుతురు కనిపిస్తోంది.

అడుగులు చప్పుడు కాకుండా ఎత్తిఎత్తి వేసుకుంటూ అతను తలుపు ముందుకు వెళ్ళి నిలబడ్డాడు.

లోపల్నుంచి పాడిదగ్గు వినిపించింది.

ఎత్తిన అతని చెయ్యి అలాగే ఉండిపోయింది. గుండెలు దడదడ మంటున్నాయి. ఎందుకు పారిపోయినట్టు? ఎందుకు వచ్చినట్టు? ఎవరెవరు ఏమేమిఅనుకుని ఉన్నారో, ఇప్పుడీ రాక ఎలాంటి ఫలితాల నిస్తుందో ఎలా ఊహించటం! ప్రయత్నంమీద రెండవ మారు చెయ్యి తలుపుమీదకు వెళ్ళింది. మళ్ళీ దిగిపోయింది. దూరంగా బండి పోతూన్న చప్పుడు వినిపిస్తూనే ఉంది. బయట తాగులాగుంది చీకటి. ఇంటిముంగు భూతంలా మర్రిచెట్టు ఝుంయ్ మంటూ మూలుగుతూంది.

ఏదో ఉద్రేకంలో అతను గేటువరకు వెనక్కు వచ్చాడు. పేగు సంబంధం కలుక్కుమంది. మళ్ళీ తలుపు ముంగుకు వచ్చి నిలబడ్డాడు.

లోపల్నుంచి చంటిపిల్లవాడి ఏడుపు వినిపించింది. ఓ స్త్రీకంఠం విసుగ్గా మూలగటం విన్నాడు. అతను తలుపు తట్టబోతుంటేనే ఆమె కంఠం దగరగా వినిపించి అతను ముఖం వెనక్కు తిప్పుకుని తలుపువార గోడకు చారబడిపోయాడు. ఆ కంఠం స్పష్టంగా తనకు అర్థం అవుతూనే ఉంది. రెండుసంవత్సరాల క్రితం ఆ స్వరానికి ఇప్పటికీ కొంత మార్పు లేకపోలేదు. లోపల దీపం పెద్దదయింది.

అతను గొంతు పెగల్చుకుని "తమ్ముడూ?" అన్నాడు.

"ఎవరు?" అన్న ప్రశ్న వచ్చింది లోపల్నుంచి.

వెంటనే సమాధానం చెప్పలేక తటపటాయిస్తుంటే తలుపులు తెరుచుకున్నాయి. ఆమె చేతిలో దీపంతో ఇవతలికి వచ్చి "ఎవరు?" అంది.

"నేను" అన్నాడు మల్లిబాబు అతి ప్రయత్నంమీద.

"మల్లీ! నువ్వా?" అంది ఆమె పెద్దఆశతో. ఆ స్వరంలో పెద్ద దుఃఖమూ బాధా కూడా ధ్వనించాయి.

ఆమె చేతిలో దీపం అతని ముఖం ముందుకు సాచి "కన్నీరు పెట్టుకోవల్సింది నేనుమల్లీ. నువ్వు వాటిని తుడవాలి" అంది.

మల్లిబాబు కళ్లు వత్తుకుంటుంటే "లోపలికి దా మల్లీ. నువ్వే ఇలా అయిపోతే ఈ అమంగళి ఏమయిపోవాలి?" అంది.

"అబ్బ! వినలేను రవణా. ఏ బీభత్సం చూడలేక అందరికీ దూరం అయానో చివరికి అదే భరించవలసివస్తోంది" అంటూమల్లిబాబు ఆఖరిమాటలు రుద్ధకంఠంతో లోపల్లోపలే అనుకున్నాడు.

అతను గుండెలమీద అరిచేత్తో రాసుకుంటూ బాధగా తల వూపుతూ "అయితే అంతాఅయిపోయిందా రవణా?" అన్నాడు.

"అంతా అయిపోయింది. అయిపోవటంలో ఆశ్చర్యం లేదు. ఇలా అవుతుందని అందరికీ తెలుసు. అంతా అనుకున్నట్టుగానే నేనూ పిల్లలూ మిగిలాం. అక్క సంతానంలో పెద్దవాడు మిగిలాడు..."

చప్పున అడ్డుపడుతూ "చిన్న తమ్ములు?" అన్నాడు మల్లిబాబు ఆత్రుతగా.

"కలరా తగిలిపోయారు."

"అయ్యో!"—అతని కన్నీటి ప్రవాహానికి అంతులేదు.

"అన్నీ రాయిలా భరించాను. నేనూ ఇద్దరి పిల్లల్ని కన్నాను."

"పిల్లలేరీ" అంటూ మల్లిబాబు ఒక చాపమీద దుప్పటిలో దూరి నిద్రపోతున్న ఇద్దరు పిల్లలనూ సమీపించాడు. రవణమ్మ దీపం దగరకు తెచ్చి వాళ్ళ ముఖాలమీంచి ముసుగు తప్పించింది.

తమ్ముడ్ని అతను గుర్తుపట్టాడు. బాగా చిక్కిపోయి ఉన్నాడు. రవణమ్మ వాడి నుదురుమీద జుట్టు సవరించి "పిల్లలిద్దరూ లేకపోతే బెంగపెట్టుకుని వీ డేమయిపోతాడో అని హడిలిపోయాను. చిక్కిపోయాడుపాపం" అంది.

వాడి పక్కనే ఏడ్నర్థం కుర్రవాడు పడుకుని ఉన్నాడు. దూరంలో ఓ గుడ్డ ఉయ్యాల బరువుగా వేలాడుతూంది.

మల్లిబాబు అక్కడే కూర్చుని "అలా కూర్చో రవణా. జరిగిందేమిటో చెప్పు" అన్నాడు.

ఆమె.దీపం పక్కనే ఉంచి పిల్లలపక్కగా కూర్చుని "చెప్పాలంటే చాలా ఉంది

కాని అదంతా ఇప్పుడు చెప్పలేను మళ్లీ. నెమ్మదిగా చెబుతాను. ముందు అన్నానికిలే. నాలుగు మెతుకులు తిందువుగాని" అంది.

"ఆకలి లేదులే రవణా. దారిపొడుగూతా అవీ ఇవీ తిన్నాను"

"పోనీ అరటిపళ్లు వున్నాయి నాలుగు తిను" అంటూ ఆమె లేవబోతుంటే వారిస్తూ

"ఒద్దు. ఏమీ వద్దు. నువ్వు కూర్చో" అన్నాడు.

ఆమె నిట్టూర్చి "నాన్న కూడా పోయారు. అమ్మ ఎక్కడో అన్నయ్య దగ్గర

ఉంటూంది. ఈ మధ్య ఇరవై రోజుల్నుంచీ ఇక్కడే ఉంటూంది. నిన్ననే అన్నయ్య దగ్గరకు వెళ్ళింది. రెండు మూడు రోజుల్లో వచ్చేస్తుంది" అంది.

దీపం నిశ్చింతగా వెలుగుతూంది. తమ్ముడు చిన్నగా గురక పెడుతున్నాడు. ఉయ్యాలలో పాపాయి 'కెరు'మంటే రవణ వెళ్ళి పాపాయిని తీసుకుని పొత్తిళ్ళలో పెట్టుకుని వచ్చి ఎదురుగా కూచుంది.

"ఇన్ని ఘోరాలు వినటానికే వచ్చావా రవణా?"

రెండు సంవత్సరాలలో రవణమ్మ చాలా మారిపోయింది. ఆమెలో అమాయకత్వం, చిలిపితనమూ ఏమయిపోయాయో ఇప్పుడా చూపులో దీనత్వం తాండవిస్తూంది. ఆమె కదలికల్లో ఆ చురుకుదనం లేదు. రెండుసంవత్సరాల అనుభవంతో ఆమె చాలా ముసలిదయిపోయింది.

"ఆరోజుల్లో నామనసు విప్పి చెప్పుకుందుకు నువ్వుకూడా లేకుండాపోయావు. అక్కయ్యస్థానంలో నేను నిలబడవలసి వస్తుందని కలలోకూడా అనుకోలేదు. పెళ్లి వారంరోజులుందనగా నాచెవిని వేశారు. నేను నేలను అలుముకుపోయి ఏడ్చాను. ఇద్దరికాళ్ళూ పట్టుకొన్నాను. రెక్కలు పట్టుకుని పీటలమీద కూర్చోబెట్టారు. అచేతనంగా ఉండిపోయాను. ఈ కంఠానికి ఒక త్రాడు ఆయన బిగించారు. అంతవరకూ నన్ను రెక్కలు పట్టుకుని కూర్చున్నవారు అప్పుడు నిశ్చింతగా వదిలేసి దూరంగా పోయి కూర్చున్నారు. ఇక నేను ఎలాగూ తప్పించుకోలేననే ధైర్యం వాళ్ళకు చిక్కింది. ఈ ఇద్దరుపిల్లలు పుట్టారు. వీళ్లు పుట్టినప్పట్నుంచీ ఏడుస్తూనే వున్నాను. ఇక జీవితాంతంవరకూ వీళ్ళను పెట్టుకుని కుమిలిపోవలసిందే. ఈరోజుల్లోనే పెద్దపిల్లలిద్దరూ కలరా తగిలి దేముడు దగ్గరికి వెళ్ళిపోయారు. నా బ్రతుకంతా ఏడుపయిపోయింది. వాళ్ళను తల్చుకుని తల్చుకుని కుమిలిపోయాను. పెద్దదాన్ని కొబట్టె సర్దుకున్నాను. బాబు బెంగపెట్టుకుని చిక్కిపోయాడు పాపం. తండ్రిపోతే వాళ్ళంతగా బాధపడిందిలేదు. ఆయన ఉన్నదూ వాళ్ళను ఆప్యాయంగా చేరదీసిందీలేదు. ఎదటపడితే దెబ్బలు తింటూండేవాడు. నేను అడ్డుపడేదాన్ని. ఆ దెబ్బలలో కొన్ని నేనూ తింటూండేదాన్ని. ఏదో— నాటకంలా అంతా జరిగిపోయింది. నన్ను చంపి ఆయన చనిపోయారు. ఈ నెలాఖరికి ఇల్లు ఖాళీచేసెయ్యాలి. ఇంటాయన తొందర చేస్తున్నాడు. అయినా ఇంత ఇల్లు అనవసరం కూడాను."

రెండురోజుల్లో పార్వతమ్మగారు వచ్చేశారు. ఆవిడ అనుకున్న రోజుకంటె ముందే వచ్చేశారు. ఇంట్లో అడుగుపెడుతూనే మల్లి బాబును గమనించి "వచ్చావా నాయనా! మా నాయనకదూ. తండ్రిని బ్రతికివుండగా చూసుకోలేకపోయావు. పోనీలే. వచ్చావు. నాయనా అదేచాలు. అసలెక్కడికి పోయావు

నాయనా” అంటూ ఆమె ఊరిపోతూ అతని శరీరమంతా రెండుచేతుల్తోనూ తడిమింది అప్యాయంగా.

రవణమ్మ ఇవతలికి వచ్చి “వెంటనే వచ్చేశావు వెళ్లినపనేమయినాఅయిందాఅమ్మా?” అంది.

“లేదు తల్లీ. వాడిదగ్గరమటుకు ఎక్కడుంటుంది. దమ్మిడీలేదు. అయినా అబ్బాయి వచ్చాడుగా ఇక పర్వాలేదులే తల్లీ. అన్నీ వాడే చూసుకుంటాడు. నా మనసులో ఎలా జరిగితే బాగుండును అనుకున్నానో అలాగే జరిగింది తల్లీ! బాగుంది బాగుంది...”

రవణమ్మ కోపంగా “ఏవిటమ్మా బాగున్నది? ఈ సంసారంలో నీకు బాగున్నది ఏవిటి?” అంది.

“అదేవిటే అలాగంటావ్. ఇప్పుడు బాధ్యత వున్న వాడు అతను వచ్చాడుకాబట్టి సరిపోయింది. లేకపోతే నీగతేం కావాలి? నిన్ను తల్చుకుని నేను కుళ్లి పోవలసిందేగా. జరిగిందేదో జరిగిందనుకో. ఇలా జరుగుతుందని అనుకున్నామా? పచ్చగా పదికాలాల పాటు వున్నవాళ్ళెంత మందిలేరూ? నీ నుదుటిమీద ఇలారాసి పెట్టివుంది.”

రవణమ్మ విసుగ్గా “సరే లోపలికి రా” అంది.

పార్వతమ్మగారు అక్కడినుంచి కదల్లేదు. ఆమె అతని ముందుగా కూర్చుని “నాయనా జరిగిందంతా వినే ఉంటావు. ఇన్నాళ్ళూ ఎక్కడికిపోయావు. ఎందుకు పోయావు నాయనా? నాన్న ఎంత బాధపడ్డారని... తమ్ముళ్ల సంగతి విన్నావా...” ఆమె కళ్లువత్తుకుని “వినే వుంటావు...ఘోరం నాయనా ...మీతాతగారు......? అంతా ఎవరి దారి వాళ్లు చూసుకుంటున్నారు. ఈ పాడుజీవం ఇన్ని బాధలు చూడటానికి జీవించి ఉంది నాయనా. ఇలా పచ్చికుండలు ఛళ్ళున పగులుతూంటే ఈ హృదయం రాయిలాగా ఉండిపోవాలా? ఏడ్చిఏడ్చి రొమ్ములు వాచి పోతున్నాయి. చిన్నది దానిబాధ సరేసరి. ఈ పిల్లలు...నిన్ను చూస్తే పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్టయింది. పెద్దవాడవయావు. చదువుకొన్నవాడివి. ఈ సరికి ఎక్కడో నాలుగు రాళ్ళు సంపాదిస్తున్నావనుకొంటాను. ఏం ఉద్యోగం చేస్తున్నావు నాయనా?”

“నేను ఉద్యోగం చెయ్యటంలేదు. చదువుకుంటున్నాను. బి. ఏ. పరీక్షకు వెళ్లాను.”

“ఆఁ! చదువుకుంటున్నావా? అంత డబ్బు ఎలా వచ్చింది నాయనా?” అంది ఆమె ఆశ్చర్యంగా.

“సంపాదించుకుని చదువుకున్నాను.”

“బాగానే ఉంది నాయనా. అయితే కట్నం కూడా బాగానే వస్తుందన్న మాట. అమ్మాయి రవణమ్మ ఏడుస్తుంటే అదే చెప్పాను. అబ్బాయి మంచివాడూ తెలివైన



వాడూను. ఏదో ఒకరోజు వస్తాడు. నిన్ను ఆదుకొంటాడు అని చెప్పాను. ఇక ఈ పిల్లలగురించి నాకు బెంగలేదు నాయనా.”

ఆమె పదే పదే అనే ఈ ఆఖరిమాటలవల్ల అతనిలో క్రమ క్రమంగా అల్లరి ప్రారంభించ సాగింది. అతను అనాలోచితంగానే ఇలాంటి పరిణామాలు ఊహించకుండానే వచ్చేశాడు. కాని ఇక్కడ ఇంకోవిధంగా జరిగింది. ఏ అనుబంధం తెంచుకుని దూరంగా పారిపోయాడో ఆ పాశాలు తన్ను బంధించి వేస్తున్నాయి. తను లొంగిపోక తప్పని పరిస్థితులు వచ్చేశాయి.

ఆ పూట భోజనంచేస్తూ అమ్మమ్మమాటలు వినలేక అతను ముఖం చిట్లించుకుంటే రవణమ్మ గ్రహించి తల్లిని మందలించింది. ఆవిడ కూతురుమీద విసుక్కుంటూ అవతలికి వెళ్ళిపోయింది.

రవణమ్మ వడ్డనచేస్తూ “అమ్మ మాటలు పట్టించుకోకు. పుట్టించినవాడు పోషించకపోడు. మా ఖర్మ ఎలాఉందో అలా జరుగుతుంది” అంది.

అతని చేతిలో ముద్ద ఈ మాటలతో కంచంలో పడిపోయింది. అతను కన్నీటిని ఆపుకోలేక ఆమె పక్కకు తిరిగినప్పుడు కళ్ళు వత్తుకున్నాడు. ముద్దలు బలవంతాన మింగుతూ భోజనం అయింది అనిపించాడు. వెళ్లి వరండాలో మంచంమీద నడుం వాల్చాడు. రవణమ్మ అన్న మాటలే అతనిలో పదే పదే తలపుకు రాసాగాయి. పార్వతమ్మగారు వచ్చి దగ్గరగా కూర్చుని “నిద్ర పోతున్నావా నాయనా” అంది.

రవణమ్మ గుమ్మంలో నిలబడి “అతన్ని లేపకు. నిద్రపోనీ” అంది.

పార్వతమ్మ కూతురు దగ్గరకు వెళ్లి “నువ్వుత్తి తెలివితక్కువ దద్దమ్మవి. అడుక్కుతిని పోతావు” అన్న మాటలు అతని చెవినిపడ్డాయి.

“ఎందుకు వచ్చాను ఇక్కడికి?” అను

కున్నాడతడు గుండెలమీద చేతులు వేసుకుని. తెలిసి తెలిసి చేసే ఈ తప్పిదానికి ఫలితాలు తనెందుకు అనుభవించాలి? "ఎవరు దీనికి బాధ్యులో వారే కుమిలిపోవాలి! ఆ భారం వారే భరించాలి" అని మనస్సులో కసిగా అనుకున్నాడు. అయితే ఈ తేనెటీగలతుట్ట మధ్యనుంచి ఎలా బయటపడటం? తన భవిష్యత్తు ఏమి కావాలి? తన నూరేళ్ళ జీవితం ఇలాంటి సమస్యలతో ఆరంభం అయితే ఎలా?"

లోపల తల్లీ కూతుళ్లు మాటమాటా అనుకుంటున్నారు. బాబు వచ్చి పక్కనకూర్చుని పుస్తకం చదువుకుంటున్నాడు.

లోపలనుంచి పార్వతమ్మగారు చేతి సంచీతో ఇవతలకి వస్తూ "నే వెళ్తున్నా నాయనా. అక్కడ కోడలికి జబ్బుగా ఉంది. అబ్బాయి వండుకు తింటున్నాడు. ఇబ్బందిగా ఉంటుంది. నే వెళ్తాను" అంది.

మల్లిబాబు నిర్విణ్ణుడై ఏమీ మాట్లాడలేకపోయాడు. రమణమ్మ గుమ్మంలో తల వంచుకుని నిలబడిఉంది. ముసలావిడ ఒకమారు మనవల్నిద్దర్నీ ముద్దుపెట్టుకుని కన్నీరు పెట్టుకుని "రమణమ్మను నీ చేతికి అప్పగిస్తున్నాను నాయనా. బుద్ధిమంతుడివి, చదువుకున్నవాడివి. నేను నీకు చెప్పనక్కర్లేదు" అంది.

రమణమ్మ "నీ కా విషయం అనవసరం అమ్మా. నువ్వు మొదట్నించీ అంతా నా క్షేమం కోరే చేశావు గనకనా ఈ అప్పగింతలు? ఇవాళ నా క్షేమంకోసం బాధపడకు. నా క్షేమం కోరిన పెద్దవాళ్ళే మీరు అయివుంటే ఇవాళ ఇలా నా జీవితం పరాధీనం కావలసిన అవసరం ఉండేది కాదు. ఒకళ్ళకు నీతులు బాధ్యతలు చెప్పే అర్హత నీకు లేదు. వెళ్ళు" అంది.

పార్వతమ్మ కళ్ళు పెద్దవిచేసి రూక్షంగా చూస్తూ "నోరు మూసుకో" అని అరిచి మల్లిబాబువైపు తిరిగి "దానిమాటలకేం నాయనా. ఇలాగే అర్థం పర్థం లేకుండా వాగుతూంటుంది. నేను వెళ్తున్నాను నాయనా" అంటూ ఆవిడ వెళ్ళిపోయింది.

వద్దని చెబుదామని అనుకుంటూనే మాట పెగలక రమణమ్మవైపు చూస్తూ ఉండిపోయాడు. ఈ తల్లీ కూతుళ్ళిద్దరూ తన మెడకు ఉచ్చులు బిగించటానికి సిద్ధపడుతున్నారా? ఆవిడ ఏదో చెప్పటం ఈ కూతురు గడుసుగా ఆవిడ్ని మందలించటం ఇదంతా నాటకమా? ఆనాడు చిలక్కి చెప్పినట్టు చెబితే రమణమ్మ ఎందుకు ప్రతిఘటించలేకపోయింది? ఈనాడు తన సానుభూతికోసం ఎందుకు నాటకం ఆడాలి?

"నువ్వు ఆనాడు చెప్పినమాటలు అప్పుడు నాకు బోధపడలేదు మల్లీ. తర్వాత పెళ్ళి పీటలమీద ఆ మాటలు గుర్తుకు వచ్చాయి. నువ్వు గుర్తుకు వచ్చావు. నీ శక్తికొద్దీ ఈ

జీవనగంగ

ప్రయత్నాల్ని ప్రతిఘటించావని కూడా నాకు తెలిసింది. నీ ప్రయత్నానికి ఇటు నేను, అటు వాళ్లు కూడా సహకరించలేకపోయారు. ఒంటరివాడవై వెళ్ళిపోయావు. ఇన్నాళ్ళకు చూసిపోదామని వచ్చావు. చూశావు. ఇక వెళ్ళిపో. ఈ భారమంతా నీ నెత్తిన వేసుకోమని చెప్పటం న్యాయం కాదు. నువ్వు పెళ్ళిచేసుకుని పిల్లాపాపాతో సుఖంగా ఉంటే అంతే చాలు. ఎప్పుడయినా వచ్చి చూసిపోతూంటాను. సాగరించి ఆలోచిస్తూ కూచుని బుర్ర పాడుచేసుకోక నే చెప్పిన పని చెయ్యి" అంది.

మల్లిబాబు తలపట్టుకుని "నన్ను ఆలోచించుకోనీ రమణా" అని లేచి ఇవతలకు వచ్చేశాడు.

ఎండ మెరుస్తూంది. వీధివార అతను నడుస్తూ పరిచయం ఉన్నవాళ్ళు ఎదటపడి పలకరిస్తూంటే జవాబులు చెపుతూ వూరు మధ్యకు వచ్చాడు. మల్లిబాబుకు పంతులుగారు జ్ఞాపకం వచ్చాడు. ఈ కుటుంబ సమస్యలలో ఈయన పాత్ర చాలా వరకు ఉంది.

> సత్యం, సుందరం కలిసి వ్యాపారం మొదలు పెట్టారు. మొదటి సంవత్సరం సత్యం తన ఇంటి ఖర్చంతా ఆఫీసు దాంట్లో వ్రాసేశాడు. రెండో సంవత్సరం తన వాటా రెండు రెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాతి ఏడు వ్యాపారం దివాళా తీయించడమే కాక సుందరాన్ని జైలుకు పంపించాడు. విడుదల అవగానే సుందరం సత్యాన్ని చూడటానికి వెళ్ళాడు. సత్యం సుందరం పెళ్ళి చేసుకుందామనుకున్న అమ్మాయితో కాపురం చేస్తున్నాడు. సుందరానికి కోపం వచ్చి 'ఏమ్ సత్యం! నువ్వు మరీ మితిమీరి పోతున్నావ్, ఎప్పుడో ఒకసారి నాకు కోపంవస్తే ఇక మంచివాణ్ణి కాను, జాగ్రత్త!' అని హెచ్చరించాడు.

ఇంటి ముందుకు వెళ్ళి "పంతులుగారూ!" అనిపిలిచాడు.

తలుపు తెరుచుకుంది. ఒక స్త్రీ బయటికి తొంగిచూసి "జబ్బుగా ఉన్నారు లేవటం లేదు" అని సమాధానం చెప్పింది.

"నేను చూడవచ్చా?" అన్నాడు మల్లిబాబు.

ఆమె తలుపు పూర్తిగా తెరిచి పక్కకు తప్పుకుంది. అతను లోపలికి ప్రవేశించి "ఎక్కడ ఉన్నారు?" అని అడిగాడు.

ఈ గొంతు విని గుర్తుపట్టలేక పంతులుగారు లోపల్నుంచే "ఎవరూ?" అంటూ ప్రశ్నించారు.

మల్లిబాబు ముఖం చూడగానే ఆయన నవనాడులూ కృంగిపోయాయి. మల్లిబాబు గుమ్మంలో నిలబడే "ఆరోగ్యం బాగులేదని విన్నాను. నిజమేనా పంతులుగారూ?" అన్నాడు.

పంతులుగారు ఒక్క నిమిషంలో కోలుకుని లేవబోతూ "రా... నాయనా... రా" అని పక్కన ఉన్న కుర్చీ చూపించి "కూర్చో బాబూ..." అంటూ అతి గౌరవం చేస్తుంటే మల్లిబాబు అక్కడ్నించి ఒక్క అడుగయినా కదపకుండానే "ఫర్వాలేదు లెండి. మందు పుచ్చుకుంటున్నారా?" అన్నాడు.

పంతులుగారు దగ్గుతూ "మతి లేదు నాయనా. కాసేపు మామూలుగా ఉంటాను. కాసేపు మతి స్థిమితం లేక వాగుతూంటాను. ఇలా వచ్చి కూర్చో నాయనా నీతో కొన్ని ముఖ్య విషయాలు చెప్పాలి" అన్నారు.

అతను వెళ్ళి కూర్చున్నాడు. పంతులుగారు గొంతు తగ్గించి "ఎందుకు వచ్చావు నాయనా. చెప్పు ఫర్వాలేదు" అన్నాడు.

"మా హితవు కోరిన పెద్దలుగనక ఓమారు చూసిపోదామని వచ్చాను. మరేమీ లేదు. చూశాను. ఇక వెళ్తాను. కాని నాలుగు ముక్కలు చెప్పదల్చుకున్నాను. చెప్పమన్నారా?"

పంతులుగారు తల వంచుకుని "చెప్పు నాయనా చెప్పు. పదిమందికి చెప్పినవాణ్ని చెప్పించుకునే స్థితికి వచ్చాను" అంటూ మూలిగారు.

"ఇంకా మీరు వెనక చేసిందంతా మంచి అనే భావిస్తున్నట్టున్నారు. భగవంతుడి దయవల్ల ఆరోగ్యం కోలుకుని పది కాలాల పాటు జీవించమని నాకోరిక. కాని వెనకటి జీవితం మటుకు కొనసాగించకండి. జీవితాలతో చెలగాటాలు ఆడకండి. నాపరిస్థితిలో ఉన్న ఇంకెవడైనా ఈ పరిస్థితిలో ఏం చేసేవాడో నేను ఆ పని చెయ్యలేకపోతున్నాను. నేను బలహీనుడ్ని. ఈగదిలో నెత్తురు కాలువలు కట్టేది. నిన్ను నమ్ముకున్న వాళ్లు అనాథులయిపోయేవారు. మారమణమ్మలాంటి పసిపిల్లలు నీకూ ఉన్నారు. నేను వాళ్ళ గొంతు

కర్గుతుంటే ఇరవై సంవత్సరాలక్రితం మీ రందరూ తీయించుకొన్న ఫోటో నాకు కనిపించింది. దానిక్రిందఉన్న స్టాంపునుబట్టి ఆ ఫోటో తీసినవారితో భోగట్టా చేసి అన్ని విషయాలు తెలుసుకొన్నాను. ఆ పిల్లను చూచే దిక్కులేక మా ఇంటికి తీసికొని వచ్చాను. బంధువు లున్నట్లు ఈ పిల్లకు తెలియదు. నాకు పిల్లలు లేరు. మీరు అనుమతిస్తే ఆమెను నా కూతుర్ని చేసుకొంటాను. మీ వద్దకు పంపమంటే నేను మీ వద్దకు తీసికొని వస్తాను. జవాబుకొరకు ఎదురు చూస్తూన్నాను.

నమస్కారములు.
ఇట్లు,
బుచ్చి రామయ్య.'

"అత్తయ్యా! సరోజాదేవంటే మామయ్య చెల్లెలేకదూ" అని అడిగాడు శేఖర్.

అవునన్నట్లు సుభద్ర తలూపింది.

"అయితే-చిన్నాన్న ఏమయ్యాడు?"

"ఏమో?"

"అత్తయ్యా - మనం వెంటనే ఆమెను తీసికొనిరావాలి - దగ్గరబంధువును వదులుకుంటామా" అన్నాడు శేఖర్.

"రవీ, ఎప్పుడు వెళతావురా" అంది సుభద్రమ్మ బొంగురుపోయిన కంఠంతో.

తల్లి దుఃఖాన్ని గ్రహించిన రవి "నీ ఇష్టం అమ్మా -నీవూ రా కూడదా" అన్నాడు.

"నేను రాలేనురా."

"మనిద్దరం పోదాము రా" అన్నాడు శేఖర్.

2

ఎన్నడూ తనింటికి కారు రానందున బుచ్చిరామయ్య కొంత కంగారుతో వీధిలోకి వచ్చాడు. రవి, శేఖర్ కారులోంచి దిగారు. ఆ యువకులను చూచి "రండి బాబు—ఏం పనిమీద వచ్చారు" అన్నాడు బుచ్చిరామయ్య.

రవి ముందుకు వచ్చి నమస్కరించి "నేను సుభద్రమ్మగారి అబ్బాయిని—వీడు మా బావ" అని పరిచయం చేసికొన్నాడు.

బుచ్చి రామయ్య సంతోషంతో ఉక్కిరిబిక్కిరై "రండి బాబు—లోనికి" అంటూ మహాగౌరవంతో లోనికి తీసికొని వెళ్ళాడు.

"ఏమేవ్—బంధువులు వచ్చారు—ఇలా రా" అని కేకలేశాడు. పార్వతమ్మ చేస్తూన్న పని ఆపుచేసి వీధిలోకి వచ్చింది.

"వీ రెవరనుకున్నావ్—సుభద్రమ్మగారి అబ్బాయి, వారి బావాను" అంటూ రవిని శేఖర్ని పరిచయం చేశాడు.

వారామెకు నమస్కారం చేశారు. పార్వతమ్మ గబగబా ప్రక్కనున్న మంచంవాల్చి కూర్చుమంది.

పార్వతమ్మ వెనుక నుంచున్న సరళను చూచి—శేఖర్ "ఈమేనాండి—మా చెల్లి సరళా" అని అడిగాడు.

"అవును—నాయనా—అమ్మా! సరళా-ఇలా రామ్మా — సిగ్గు పడతావేం—వీరు పరాయివాళ్ళా—మన ఆత్మీయులమ్మా" అని సరళను దగ్గరకు పిలిచాడు బుచ్చి రామయ్య.

సరళవచ్చి ఆయన ప్రక్క నుంచుంది.

రవి రెప్ప వాల్చకుండా సరళవైపు చూస్తూన్నాడు. సరళ రవి వైపు చూసి తన వంకే చూస్తూన్నాడని గ్రహించి తలదాచుకొంది.

"చూడు తల్లీ! వీరు నీకు బావవుతారు. ఆయన అన్నయ్యవుతారు" అని అన్నాడు.

సరళ వాళ్ళిద్దరికి నమస్కరించింది.

"బాబూ! అమ్మగార్ని తీసికొని రాలేకపోయారా" అన్నాడు బుచ్చి రామయ్య.

"అమ్మకు వంట్లో బాగుండలేదండి."

"నాన్నగారుపోయి అయిదు సంవత్సరాలైయిందనుకొంటాను" అన్నాడు బుచ్చి రామయ్య.

"మీ కెలా తెలుసండి?"

"కాకినాడలో ఫోటోగ్రాఫర్ చెప్పాడు మీ ఇంటి సంగతు లన్నీ. అతనికి మీరు బాగా తెలుసట కదూ?"

"రాఘవరావాండి?"

"ఆఁ ఆయనే నాయనా! నాకు మీ సమాచారం ఇచ్చింది."

శేఖర్ పేపరులో లీనమైపోయాడు.

"ఇదిగోనండి—మా అమ్మగారు ఉత్తరాన్ని మీ కిమ్మన్నారు" అంటూ రవి ఉత్తరాన్ని ఇచ్చాడు.

ఉత్తరాన్ని పూర్తిగా చదివి "అయితే బాబూ! మీ అమ్మగారు ఉత్తరం వ్రాయకపోతే మీ అమ్మాయిని నే నివ్వనా?" అన్నాడు నవ్వుతూ బుచ్చిరామయ్య. పార్వతమ్మ గ్లాసులతో చల్లని మజ్జిగ తీసికొని వచ్చి రవికి శేఖర్కి ఇచ్చింది.

బుచ్చి రామయ్యను లోనికి రమ్మని పార్వతమ్మ సైగ చేసింది.

బుచ్చి రామయ్య రావడంతడవుగా "అలా మాటలు చెప్పుకుంటూ కూర్చుంటే—కూరా నారా ఎట్లా. అసలే పట్నవాసస్థులు. ఏం మనుషులండీ బాబూ మీరు? బజారుకు పోయి ఏదో చూడండి" అని చెప్పి వెడుతూ మళ్ళీ వెనక్కువచ్చి "మంచి మామిడిపళ్ళు-పట్టుకురండి" అని చెప్పి పనిలో మళ్ళీ నిమగ్నురాలయింది.

బుచ్చిరామయ్య తల గోక్కుంటూ "మాటలమధ్య మర్చిపోయానుసుమా!" అనుకొంటూ పంచె బిగించి బజారులోకి ఉడాయించాడు.

భాస్కరుడు క్రిందకు దిగజారిపోయాడు.

ద్వారంవద్దకు సరళ వచ్చి నెమ్మదిగా అంది: "అన్నయ్యా, స్నానానికి లేవరూ" అని.

శేఖర్ లేచి నవ్వుతూ అన్నాడు: "చెల్లీ నన్ను పిలిచావు కాని మీ బావను పిలవలేదేం! వాడి కన్నంపెట్టవేమిటి?"

సరళ అంది చిన్నగా నవ్వుతూ "నీవు తీసికొనిరా అన్నయ్యా" అని.

రవి సరళవైపు చూడగానే లోనికి పారిపోయింది.

"బాబూ! ఇది పల్లెటూరు. మీకు తగిన విధంగా తయారు చెయ్యలేకపోయినాం! ఏమీ అనుకోకండి" అంది పార్వతమ్మ వడ్డిస్తూ.

నిజానికి అన్ని పదార్థాలు చాలా రుచిగా ఉన్నాయ్.

"అదేమిటండి అలా అంటారు. ఇంత చక్కగా ఉంటేను" అన్నాడు శేఖర్.

సరళ గారెలు తీసికొనివచ్చి రవి ఆకులో రెండు వేసి మరి రెండు వేయబోతే చెయ్యి అడ్డుపెట్టి "చాలు సరళా చాలు. వాడికి వెయ్యి మరి నాలుగు-వాడికి బలే యిష్టం" అన్నాడు నవ్వుతూ.

"ఒకేయి-ఒకేయి నాకా నీకా - అరికోసుగా."

సరళ శేఖర్ విస్తరిలో రెండువేసి వెళ్ళిపోతూ రవి విస్తరిలో మరి నాలుగువేసి వెళ్ళిపోయింది నవ్వుతూ.

అంతా గొల్లున నవ్వారు. రవీ వాళ్ళతో కలిశాడు.

"నవ్వడంకాదురా, చిట్టినాన్నా. అవి అన్నీ తినాలి తెలుసా" అన్నాడు శేఖర్ నవ్వుతూ.

మళ్ళీ అంతా నవ్వారు.

సరళ రేఖ

పెరుగుతో అన్నం కలుపుతున్న రవిని చూచి "బాబూ, నీకు చెల్లెలుందికదూ!" అన్నాడు బుచ్చిరామయ్య.

"ఉందండి. వీధిబడిలో చదువుతూంది."

"వసపిటండి" అన్నాడు శేఖర్.

"అయితే సరళకు కాలక్షేపంఅన్నమాట."

పెరటిలో మల్లెపందిరి క్రింద రెండు మంచాలు రవికి, శేఖర్‌కు వేశారు. రవి వెల్లకిలా పడుకొని కదలిపోతున్న మేఘాల్ని చూస్తున్నాడు. చక్కటి చిక్కటి వెన్నెల. మల్లెల సువాసన. చల్లటి పిల్లగాలి. శరీరాన్ని గిలిగింతలు పెడుతున్నాయ్. శేఖర్ సిగరెట్లకై ఊరిమీద పడ్డాడు. వెళ్ళి గంటపైనే అయింది. ఇంకా రాలేదు.

రవి సరళగురించే ఆలోచిస్తున్నాడు. కాంతివంతమైన ముఖం. బంగారుచాయగల శరీరం. అద్దాలవంటి చెక్కిళ్లు. సౌకుమార్యం సౌందర్యం ఆమె సొత్తు. ఆమె ముఖబింబం, మాటతీరు, నడవడిక అన్నీ ఆద్యంతం జ్ఞాపకం వస్తున్నాయ్. ఆమె సముఖంలో ఏదో విచిత్రమైన అనుభవం కలిగింది. ఆమెను తనదాన్నిగా చేసుకోవాలన్న కోరిక అతని హృదయంలో స్థిరంగా నిలిచిపోయింది.

అతని క్లాసుమేట్సు అందమైనవారే - సుమన అందమైనదే. కానీ ఈమె ముందు వాళ్ళు ఎందుకూ పనికిరారు. లేడిపిల్లలా తిరుగుతుంది. అమ్మ సరళను చూచిందంటే వదిలిపెట్టుతుందా! గాజులు గలగలమన్నాయ్. అతని ఆలోచనలకు బ్రేకు పడింది.

"బావా! పాలు..." అంది నెమ్మదిగా.

"ఆహాఁ... నన్ను పిలవడానికి నీకు మాటలు రావేమో అనుకొన్నాను. మాటలు వచ్చాయ్."

ఆమె నవ్వింది.

"అన్నయ్య లేడా?"

"సిగరెట్లు తేవడానికి వెళ్ళాడు. వాడి వంతుకూడా తీసికొనిరాతాగేస్తా" అన్నాడు మళ్లీ నవ్వుతూ.

సరళ నవ్వుతూ పోబోయింది.

"సరళా!" అని పిల్చాడు.

ఏమన్నట్లు వెనుతిరిగి చూచింది.

"సరళా-మాట ఇట్లారా" అన్నాడు మంచముపైలేచి కూర్చుని.

సరళ నెమ్మదిగా మంచమువద్దకువచ్చింది.

"కూర్చో" అని చేయి పట్టుకొని మంచముపై కూర్చోబెట్టాడు.

"సరోజత్త చనిపోయేముందు అమ్మతో గాని, నాతోగాని ఏమన్నా చెప్పమని చెప్పిందా?"

"బంధువులున్నట్లే అమ్మ నాతో చెప్పలేదు" అంది నెమ్మదిగా.

"అవును. ఎందుకు చెప్తుంది. మమ్మల్ని పూర్తిగా మర్చిపోయింది. ఇంత దగ్గరలో ఉండికూడా మాకు తెలియకుండా వెళ్ళిపోయింది."

"మీ నాన్న ఏమయ్యాడు?"

"నాన్న కారు ప్రమాదంలో చనిపోయిన తర్వాతే ఈ ఊరు వచ్చాం. అప్పట్నుంచి అమ్మ ఆరోగ్యం పాడైపోయింది" అంటూ విసుస్తూంది సరళ.

"సరళా! అయిపోయిం తర్వాత ఏడ్చి ఏం లాభం. నీకేం భయంలేదు. మేము లేమూ" అని ఓదార్చాడు.

సరళ మాట్లాడలేదు. కన్నీళ్లు తుడుచుకొంటూంది.

"సరళా—రేపే ప్రయాణం. అన్నీ సర్దుకో" అన్నాడు.

"చూడూ! నీకిష్టమే కదూ ఇంటికి రావడానికి" అని అడిగాడు మళ్లీ.

"ఊఁ" అంది తలూపుతూ.

"ఒరేయి రవీ! ఇదిగోరా సిగరెట్" అంటూ ఒక సిగరెట్టు రవికిచ్చి మంచంమీద కూర్చున్నాడు శేఖర్.

రవి సిగరెట్టు వెలిగించి "అబ్బ! ఇదేం సిగరెట్ రా."

"ఇంత మహాపట్టణంలో ఈ సిగరెట్లకన్న మరేం దొరకలేదు. చుట్టలు మాత్రం కొల్లలు" అన్నాడు నవ్వుతూ శేఖర్.

"ఏం ఊరురా బాబూ ఇది!"

"ఏమిటి బాబూ! మా ఊర్ని పొగడుతున్నారు" అంటూ బుచ్చిరామయ్య వచ్చాడు.

"అబ్బే! ఏం లేదండి—మా రవికి మంచి సిగరెట్ దొరకలేదని—కొంచెం పొగడుతున్నాడు" అని చెప్పాడు శేఖర్ నవ్వుతూ.

"పల్లెటూరు బాబూ! పెద్ద పెద్ద ఖరీదుగల సిగరెట్లు—ఎవరు వాడుతారు బాబూ!" అంటూ తన మంచంవద్దకు వెళ్లాడు ఆయన. చంద్రుడు నెమ్మదిగా మబ్బు వెనక్కి పోయాడు.

సరళ పార్వతమ్మకు బుచ్చిరామయ్యకు నమస్కరించింది.

"అమ్మా! దేవుడు నీకు మేలు చేస్తాడు" అని దీవించాడు ఆయన.

"సరళా! మమ్మల్ని మర్చిపోవుగా" అంది పార్వతమ్మ దగ్గరగా తీసికొంటూ.

"అయ్యో! అదేంటి పిన్నీ—మిమ్మల్నా మర్చిపోవడం" అంది కన్నీళ్లు పెట్టుకొంటూ సరళ.

రవి, శేఖర్లు పార్వతమ్మకు బుచ్చి రామయ్యకు నమస్కరించి "మరి వస్తామండి" అన్నారు.

"మంచిది నాయనా—ఒకరోజున నేనూ వస్తాను మీ ఇంటికి."

"తప్పకుండా రావాలి—మీరు."

"రా సరళా" అంటూ రవి ముందర దారి తీశాడు. సరళ కారులో కూర్చోగానే కారు కదిలింది.

ఇంటి ముందాగిన కారును చూచి పాప ఆనందముతో గెంతుతూ "అమ్మా!—అమ్మా! అన్నయ్య, బావ వచ్చారే" అని తల్లిని కేక వేసింది. సుభద్రమ్మ, సూరమ్మ, అప్పన్న అంతా హడావిడిగా వరండాలోకి వచ్చారు.

కారులోంచి దిగి వస్తూన్న సరళను చూచి సుభద్రమ్మ ఏడుస్తూ ముందుకు వచ్చి సరళను కౌగలించుకొని మరీ గట్టిగా ఏడ్చింది. పాప రవిచేయి పట్టుకొని గుమ్మం వద్ద అలాగే ఉండిపోయింది. తర్వాత నెమ్మదిగా తల్లి వద్దకు వెళ్లి తల్లిని పట్టుకొని తనూ ఏడ్వ మొదలు పెట్టింది.

"అమ్మగారు—లోనికి పదండి" అని సూరమ్మ సుభద్రమ్మను, సరళను లోనికి తీసికొని వెళ్లింది.

సుభద్రమ్మ కన్నీళ్లు తుడుచుకొని "ఏం తల్లీ! ఇంతకాలం ఇక్కడే ఉంటూ కూడా మాకు కబురంపలేదేమి—మీ అమ్మ" అంది బాధతో.

రవి నెమ్మదిగా అన్ని విషయాలు తల్లితో చెప్పాడు.

పాప రేఖ, సరళకేసి చూస్తుంటే "పాపా, ఎవరనుకొన్నావు—ఆ అత్తయ్య కూతురు రోస్తూందని చెప్పలా! ఆ అమ్మాయి తెలుసా" అంది సుభద్రమ్మ సరళ తల నిమురుతూ.

"నీ పేరు సరళా తల్లీ" అంది.

"అవునండి" అంది సరళ నెమ్మదిగా.

"అండి—గిండీ అనకు సరళా! నేను నీకు అత్తనవుతాను. నన్ను 'అత్తయ్యా' అని పిలు" అంది కృత్రిమ కోపంతో నవ్వుతూ.

"అలాగేనండి."

"అదిగో మళ్లీ."

"పొరపాటు అత్తయ్యా."

సరళను దగరిగా తీసికొని నొసటపై ముద్దు పెట్టుకొని "పాపా—వదినకు ఇల్లు అంతా చూపించవే" అంది.

"ఏరీ వాళ్లు" అంది అక్కడ రవి శేఖర్లు కనిపించకపోతే.

"అన్నయ్య గదిలో ఉన్నారమ్మా" అంది పాప.

సుభద్రమ్మ అక్కడకు వెళ్ళుతుంటే రవి ఎదురొచ్చాడు. తల్లిని చూడగనే "అమ్మా! శేఖర్ 12 గంటల ట్రయినుకు అర్జంటుగా వెళ్ళిపోవాలి—భోజనం చేసి వెళ్తాడు—వంటయిందా?" అన్నాడు.

"అదేంరా రవీ, ఏమంత తొందర?" అంది ఆశ్చర్యంతో సుభద్రమ్మ.

"వాళ్ళ టెన్నిస్ టీం బెంగుళూరులో మాచ్ ఆడాలట—వైర్ వచ్చింది, వెంటనే రమ్మని."

"ఎండాకాలంలో ఆటలేమిటిరా?"

"నీకేం తెలుసే ఆటల మజా!...అఁ...అయిందా?"

"అయింది."

"వాడు స్నానం చేస్తూన్నాడు. ముందు వాడొక్కడికే పెట్టు" అంటూ రవి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

3

రోజులు గడుస్తున్నకొలదీ సరళ ఇంటి

(59-వ పేజీ చూడండి)



10-8-60 బుధవారం మొదలు

16-8-60 మంగళవారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

వ్యవహార విషయాలలో అనుకూలమైన సమయం. అయితే మీ ధైర్యానికి పరీక్షా సమయం. గొప్పవారి పరిచయం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలలో శ్రమపడి శక్తి సామర్థ్యాలతో పేరు ప్రఖ్యాతులు నిలబెట్టుకొంటారు. ఎంతపట్టుదలతో వ్యవహరించినా ముందుగా డబ్బు ఖర్చుపెట్టి అత్యవసర సమయంలో చికాకు పడవలసి వస్తుంది. శుభ పుణ్యకార్యాలు స్వల్ప కారణాలవల్ల వాయిదాపడే అవకాశాలున్నవి. కుటుంబంలోనివారు ఏపూటకాపూట అభిప్రాయాలను మార్చుకుంటూ మిమ్ములను ఇబ్బంది పెడతారు. సంచారం అధికంగా ఉంటుంది. హాస్యప్రసంగాలు మితిమీరకుండా చూచుకొనండి. స్నేహితులను నమ్మి ఇడిచిపెట్టిన పనుల్ను, తిరిగి మీరే చేయవలసి వస్తుంది. 12, 13 లలో అకస్మాత్తుగా అనారోగ్యం, వస్తునష్టం. స్వల్పలాభం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ భారాన్ని త్వరగా వదలించుకుని విశ్రాంతిగా ఉందామని ప్రయత్నిస్తారు. అది ఎంతమాత్రం జరుగదు. ధనసంబంధమైన ఇబ్బందులు తొలగిపోతవి. మీ మంచితనాన్ని వినియోగించుకుని మీ పేరుకు భంగం గలిగే విధంగా ప్రయత్నించే మనుష్యులుంటారు. జాగ్రత్తగా ఉండండి. మీరు సాహసంతో ప్రవర్తించటంవల్ల అన్ని విధాలా ముందుకు పోగలుగుతారు. కొన్ని సమయాలలో అక్రమమని తెలిసికూడా తప్పనిసరిగా చేయవలసి వస్తుంది. నీచులతో కలహాలువస్తవి. దేహ సౌఖ్యం తగ్గుతుంది. ఆలోచనలు విశేషం. వేళకు ఆహారము, నిద్రా అమరక పోవటం వల్ల ఆరోగ్యం లోపిస్తుంది. సుబ్రహ్మణ్య కవచం పఠించుకొనటం మంచిది. 14, 15 లలో ఇష్టవస్తుప్రాప్తి, లాభవార్తలు, మంచివారి స్నేహం.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రస్తుతం భాగస్తులతో చిక్కులు రాకుండా చూచుకొనటం అవసరం. మీరు కొన్ని సందర్భాలలో కటువుగా వ్యవహరించవలసి వస్తుంది. ఆదాయం మామూలుగా ఉంటుంది. ఏపని ప్రారంభించినా ఉత్సాహంతో ముందుకు పోగలుగుతారు. సాటి వారి సహాయం బాగుంటుంది. ముఖ్యంగా ఒకరిద్దరి మనస్సును కష్టపెట్టి మీ ప్రయత్నాన్ని నెరవేర్చుకోవలసి వస్తుంది. అధికారులతో అతిచనువుగా వుండతగిన సమయం కాదు. ఐతే, విరోధంరాకుండా చూచుకొనటంకూడా అవసరమే. బంధువులు కాని, స్నేహితులుకాని మిమ్ములను స్తోత్రం చేస్తున్నారంటే మీచేత పని చేయించుకొనటానికి ఆరంభమన్నమాట. మొత్తంమీద అతిమెళకువతో తప్పుకొనవలసినకాలం. ఇతరులకు మీ సలహాలు ఉపయోగించవు. 10, 11 లలో కారణంలేని మనోవేదన, శుభవార్తలు, శ్రమవల్ల కార్య సాఫల్యం.

గ్రహస్థితి

వృషభంలో అంగారకుడు, కర్కాటకంలో బుధుడు, కర్కాటక సింహాలలో సూర్యుడు, సింహంలో శుక్ర రాహువులు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు, మకర కుంభ మీన మేషాలలో చంద్రుడు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఆంతరంగికమైన బాధలవల్ల మీరు సతమత మవుతూవుంటే మిమ్ములను చూచి కొంతమంది అసూయపడుతూ ఉంటారు. కలహాలు ఆరంభం అయ్యేటట్లు కనిపించినా దైవికంగా తొలగిపోతవి. వృత్తి ఉద్యోగాలలో అసంతృప్తి తొలగిపోతుంది. డబ్బు రాబడి పెరిగి కుటుంబంలో సుఖము, ఆనందము లభిస్తవి. కాని, దూరమందున్న వారి వద్దనుంచి వచ్చే వార్తలు నిరుత్సాహకరంగా ఉంటవి. లోగడ మీరు ఇతరులకు చేసిన వాగ్దానాలవల్ల ఈ సమయంలో భారం పైన పడే అవకాశాలున్నవి. స్వంత అవసరాలను కూడా మానకుని కూడబెట్టిన డబ్బు పెద్ద మొత్తంగా ఖర్చు చేయవలసి వస్తుంది. విపరీతమైన ఆలోచనలవల్ల ముఖ్యమైన ఉత్తరాలు వ్రాయటం, డబ్బుకు సంబంధించిన లెక్కలు మొదలయినవాటిలో పొరపాట్లువచ్చే అవకాశాలున్నవి. 12, 13 లలో ఇతరులతో పోటీ, ధర్మకార్య విఘ్నం, బంధువిరోధం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అవకాశాలు కంటిముందు కనుపిస్తూ ఉంటవి. అయితే వాటిని వినియోగించుకొనటమా, మానటమా! అనేది సమస్యగా తయారవుతుంది. కోర్టు కచేరీలలో అనుకూలమైన కాలం. తలవని తలంపుగా స్నేహితుల సహాయం లభిస్తుంది. తాత్కాలికంగా ఆడంబరాన్ని తగ్గించుకోవలసి వస్తుంది. ఉత్తరపు దిక్కుకు ప్రయాణంచేసే సూచనలున్నవి! ప్రస్తుతం ఇతరులవద్దనుంచి రావలసిన డబ్బును నమ్ముకుని ఏపనీ తలపెట్టవద్దు. మీ వృత్తికి సంబంధించిన కార్యకలాపాలలో "దూరపుకొండలు నునుపు" అనే విషయం గుర్తుంచుకొనటం ముఖ్యం. ఉష్ణప్రకోపంవల్ల నరముల బలహీనతకనుపిస్తుంది. శిరోబాధ, 15, 16 లలో సంఘంలో విజయం. విలువగల వస్తువులు కొంటారు, ధనలాభం.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఆరంభంలో భయంకరంగా కనుపించిన వ్యవహారాలు క్రమక్రమంగా అనుకూలమవుతవి. ఇతరులవద్దనుంచి క్రొత్తవిషయాలు తెలుసుకో గలుగుతారు. డబ్బు మాత్రం విశేషంగా ఖర్చు అవుతుంది. ఏపని ప్రారంభించినా చురుకుగా జరిగి సంతృప్తికరమైన ఫలితం కనుపిస్తుంది. ఇంతకుముందు ఏవిధంగా సంబంధంలేని మనుష్యులుకూడా

ఈవారము ధరలు:

బంగారంధరలో పెద్దగా హెచ్చు తగ్గులు ఉండవు. 11, 12, 13 తేదులలో కొద్ది పెరుగుదల, వెండిధర కొద్దిగా పెరిగి నిలకడగా ఉంటుంది.

పసుపుధరలో క్రమంగా పెరుగుదల వస్తుంది. వేరుశెనగపప్పు నూనెధరలు, వారంమధ్యలో అకస్మాత్తుగా పెరగగల అవకాశాలున్నవి. నూవులు, నూవులనూనెధర ఆరంభంలోతగ్గి వారం రెండవభాగంలో పెరుగుతుంది.

గోధుమలధర సాధారణం తేజీ, శెనగల ధర బాగుంటుంది. మినుములకు గిరాకి వస్తుంది. మిర్చి ధర, పెరుగుదల వచ్చి నిలుస్తుంది (గతవారంకన్నా).

మిమ్మల్ని సహాయం కోరటానికి వస్తారు. సంఘంలో పేరుప్రతిష్ఠలు క్రమంగా వృద్ధి అవుతవి. ఆత్మీయులలో ఒకరిద్దరు మీకు వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి ఆరంభిస్తారు. కుటుంబంలో అశాంతికరమైన సూచనలున్నవి. విద్యావంతులు, అధికారులు మొదలయినవారి ఆదరాభిమానాలు లభిస్తవి. 14, 15 లలో శుభకార్యాలలో పాల్గొంటారు. శుభవార్తలు తెలుస్తవి.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఎంత ఉదారంతో ప్రవర్తించినా అవతలివారు గ్రహించకపోవటంవల్ల మనస్సుకు బాధ కలుగుతుంది. శ్రమకు తగినట్లు ఫలితం పొందలేకపోతారు. ఇంతకుముందు కన్నా మేలు అనిమాత్రం భావించవచ్చు. హోదా నిలబెట్టుకొనటం శ్రమగా తోస్తుంది. మీ మాటతీరునుబట్టి సుఖసౌఖ్యాలతో తులతూగుతున్నారని లోకులు భావిస్తారు. అందువల్ల కూడా కొంతభారం పైనపడే అవకాశాలున్నవి. ఆదాయంకన్నా ఖర్చులు ముందు రావటంవల్ల అప్పులబాధ తప్పదేమోనని పిస్తుంది. విద్యార్థులకు, రచయితలకు ఉత్సాహకరంగా ఉండదు. వ్యవహారరంగంలో ముందుపనులు ఆలస్యం, వెనుకపనులు ముందుగా జరుగుతూఉంటవి. బంధువుల ఇండ్లకు ప్రయాణం చేయవలసివస్తుంది. 14, 15 ల్లో సభాగౌరవం, వృత్తిలో అభివృద్ధి, విలాసగోష్ఠి.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఏది ఎలాఉన్నా బండి సాఫీగా పోతూ ఉండటంవల్ల విచారించవలసిన అవసరం ఉండదు. సాటివారిలో మంచిపేరు సంపాదించుకొంటారు. ఇతరులనిమిత్తం శ్రమపడవలసివచ్చినా మీ కార్యకలాపాలకు భంగం వుండదు. ఇంతకుముందు మీరుచేస్తున్న ఆలోచనలు కార్యరూపంలోకి వస్తవి. వృత్తి ఉద్యోగాలలో పైవారివల్ల మాటవస్తుందేమోననే ఆందోళన కలుగుతుంది. అయితే సులభంగా తప్పిపోతుంది. మనిషి ఒకచోట, మనస్సు మరొకచోట అన్నట్లుగా ఉండటంవల్ల పనులలో వ్యయప్రయాసలు కనుపిస్తవి. పిల్లల ఆరోగ్యంగురించిజాగ్రత్తగాఉండండి. స్నేహితుల కలహాలలో మీరు జోక్యం కలిగించుకోదగిన సమయంకాదు. కాని తప్పకపోవచ్చు. 11, 12 లలో ప్రయత్న భంగం, అనారోగ్యం, స్నేహితులను గురించి విచారవార్త.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ముఖప్రీతిమాటలను నమ్మటంవల్ల కలిగే ఫలితం అనుభవంలోకి వస్తుంది. మొత్తంమీద నష్టకష్టాలు రాకుండా తప్పుకుంటారు. కాని మానసికంగా బాధమాత్రం ఉంటుంది. బంధువర్గంలో గౌరవం పొందకలుగుతారు. క్రమక్రమంగా స్వశక్తిమీద ఆధారపడగల అవకాశాలు లభిస్తవి. శుభకార్యాలు అనుకూలిస్తవి. యంత్రాలు నడిపే వారికి అనుకూలమైనకాలం. విద్యార్థులకు చురుకుగా ఉంటుంది. వ్యవహార విషయాలలో మీమాట చలామణి అవుతుంది. పిల్లలఆరోగ్యం సరిగా ఉండదు. కుటుంబంలోనివారితో వచ్చిన తగాదాలు క్రమక్రమంగా సమసిపోతవి. సలహాచెప్పేవారు తమ అంతస్తుకు తగినట్లు చెప్పవచ్చు. మీ అవకాశాన్నిబట్టి ఉపయోగించుకొనటం అవసరం. 14, 15 లలో ఆదాయంలో పెరుగుదల, మీమాటకు విలువ, ఇష్టవస్తుప్రాప్తి.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఆదాయం తక్కువకావచ్చు. తీరుబాటుగా ఉంటామని మాత్రం అనుకోవద్దు. అనవసరంగా స్నేహితులు మిమ్మల్ని కవ్వించటంవల్ల కలహాలకు దిగవలసివస్తుంది. వృత్తివ్యాపారాలలో విశేషంగా శ్రమచేసికూడా ప్రయోజనం పొందలేకపోతారు. ప్రయాణాలు చేయవలసివస్తుంది. అకస్మాత్తుగా వస్తువులుపోయే అవకాశాలున్నవి. ఈపయంలో దూరమందున్న ఒకానొకమిత్రుని ద్వారా సహాయం లభిస్తుంది. కుటుంబంలో ప్రశాంతత గోచరిస్తుంది. ముఖ్యమైనపనులు మీరు మరచిపోయినా ఆత్మీయుల సహాయంవల్ల సకాలంలో నెరవేరుతవి. ఆడంబరంకోసం ప్రాకులాడతగిన సమయంకాదు. ఉష్ణప్రకోపంవల్ల అనారోగ్యం చేస్తుంది. వ్యవహారాలలో అనుకూలత. 14,15,16 తేదులలో ఆస్తివృద్ధి ప్రయత్నాలు, ఉత్తరదిక్కునుంచి లాభం.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ముఖ్యంగా ఆత్మీయులవల్ల ప్రోత్సాహం లోపించటంవల్ల ఏవిషయంలోను సాహసించలేకపోతారు. అందరిని సంతృప్తిపరచటం శ్రమగా తోస్తుంది. ఎప్పటికప్పుడు ఉద్రేకం వస్తుంది. కాని సమయానుకూలంగా తగ్గించుకోగలుగుతారు. ధన విషయంలో పేచీలు రాకుండా చూచుకొనటం మంచిది. దుబారా ఖర్చులను చాలవరకు తగ్గించుకోగలుగుతారు. సాధ్యమైనంతవరకు మీ నిత్యకృత్యాలలో పనులు నిలచిపోకుండా చూచుకొనండి. ఇతరులకు సహాయం చేయబోయి సమర్థించలేక శ్రమపడవలసివస్తుంది. ఇతరులతో కలసి చేయుపనులలో విభేదాలు వచ్చే అవకాశాలున్నవి. 10,11 లలో వృత్తిలో అనుకూలత, ప్రయాణము, దైవకార్యాలు.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

శ్రమకు తగినట్లు ప్రయోజనం పొందుతారు. డబ్బుకంటే గౌరవం ప్రధానంగా పాటుపడటంవల్ల విరోధులుకూడా మీమీద తప్పు చూపలేకపోతారు. వ్యాపారంవంటి వాటిలోపెట్టుబడి పెట్టటంవంటి ఆలోచనలు అనుకూలిస్తవి. నూతన కార్యక్రమాలలో మంచివారి సలహాలభిస్తుంది. అధికారులవల్ల కార్యసిద్ధి, ఉంటుంది. ఖర్చులు ప్రయాస అధికమనే చెప్పవచ్చు. మిమ్మల్ని లోగడ ఎగతాళిచేసినమనుష్యులు తమ తప్పును అర్థం చేసుకోగలుగుతారు. అకస్మాత్తుగా మీకు కనుపించే సంఘటనలు ఆశ్చర్యాన్ని, విరక్తిని కలిగిస్తవి. అనేక విషయాలలో ముందుగా జాగ్రత్తపడటానికి అవకాశం లభిస్తుంది. మానసికంగా బాధిస్తున్న సందేహాలు అకస్మాత్తుగా విడిపోతవి. 12,13 లలో పట్టుదలలు, ప్రయాణసూచనలు, ధర్మఖర్చులు.

—దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి



వనితాలోకం

మన జీవిత లక్ష్యాలు

సి. అన్నపూర్ణ


ఆమధ్య భారతదేశం సందర్శించిన ఒక అమెరికన్ వనిత నేటి మన స్త్రీల పరిస్థితిని సమీక్షిస్తూ, మనదేశంలో అత్యధిక సంఖ్యాకులైన స్త్రీలు ఇటు పూర్తిగా అధునాతనము, అటు పూర్తిగా సనాతనము కాని పరిస్థితిలో ఉన్నారని తన అభిప్రాయాన్ని వెలువరించింది. ఆమెకు భారతదేశమంటేను, ముఖ్యంగా మన స్త్రీలంటేను అమితమైన గౌరవము. మన స్త్రీలను గురించి తెలుసుకొనేందుకు, వారి నైజతత్వాన్ని ఆకళించుకొనేందుకు ఆమె, అనేక పురాణాలను, కావ్యాలనను, ఆధునిక గ్రంథాలను అతి శ్రద్ధాసక్తులతో పఠించింది. ప్రాచీన భారత స్త్రీల మహోత్తర సంస్కృతీ వైభవాలు ఆమెను ఆశ్చర్యచకితురాలిని చేసేయి. అదే విధంగా, తోరూదత్, ఇందిరా గాంధీ, విజయలక్ష్మి పండిట్, సరోజినీదేవి, మొదలైన ఆధునిక భారత నారీమణుల ప్రతిభా విశేషాలు ఆమెను ముగ్ధురాలిని గావించాయి. ఆమె ఎంతో ఉత్సాహంతో భారతదేశం పర్యటించింది. అయితే ఈ సందర్శనంలో ఆమె ముఖ్యంగా మన మధ్యతరగతి మగువల విషయంలో కొంత ఆశాభంగాన్నే పొందింది. బాగా విద్యావతులై పెద్ద అంతస్తుల్లో ఉన్న స్త్రీలు, ఆధునిక విజ్ఞానాన్ని, సంప్రదాయాలను అలవరచుకొని ప్రాచీన నాగరకతను, సంస్కృతిని విస్మరించకుండా ఆదర్శప్రాయంగా వ్యవహరిస్తున్నారు. అటు పోతే ఏమీ చదువు సంధ్యలు లేకుండా గ్రామసీమల్లో జీవించే స్త్రీలు, ఆంగ్లేయ సంపర్కం లేకుండా, సనాతనమైన భారతీయ స్త్రీ సంప్రదాయలను అవగాహన చేసుకొని, పాశ్చాత్య నాగరికతా వ్యామోహంలో పడకుండా, తమకున్న అవకాశాలతో సంతృప్తిపడుతూ సుఖాస్పదమైన జీవితాలను గడుపుతున్నారు.

అయితే పట్నవాసపు మధ్యతరగతి స్త్రీలు పై రెండు వర్గాలకూ దూరమయ్యేరు. వారు పెద్ద చదువుకున్న వారూ కాదు, పూర్తిగా చదువు లేనివారూ కాదు. వారికి ఆధునిక విజ్ఞానంలో పాండిత్యం లేదు. అయితే పరిచయం లేకపోలేదు. మన ప్రాచీన స్త్రీల నాగరికతను సంస్కృతిని అర్థంచేసుకొనే శక్తిసామర్థ్యాలు, బుద్ధి సూక్ష్మత వారికి ఉన్నవో లేవో వారికే తెలియదు. మన పాతకాలపు భావాలు ఒకసారి వారికి చాలా మంచివిగా కనబడతాయి. ఒకసారి అసహ్యంగా కనబడతాయి. ఒకసారి వారు ప్రాచీన ప్రబంధ నాయికలను అనుకరింప చూస్తారు. మరొకసారి హాలీవుడ్ చలనచిత్ర నాయికలను అనుకరింప చూస్తారు. నిజానికి ఈ పరిస్థితికి పూర్తిగా వారే బాధ్యులు కారు. వారి ఆర్థికపరిస్థితి అటువంటిది. వారు నివసించే సంఘముయొక్క స్థితిగతులు అటువంటివి. వారు తమ మనస్సులను వికసింప చేసుకొనగల అవకాశాలు తక్కువ. ఆదర్శవంతమైన గృహస్థాశ్రమ జీవితాన్ని గురించి స్థిరమైన అభిప్రాయాలను ఏర్పరచుకొనేందుకు వారికి తీరిక లేదు. అయినప్పటికి ఎప్పుడో తీరిక చేసుకొని ఏవేవో చదువుతారు. వారు చదివిన విషయాలను సమన్వయ పరచుకొని, నిత్యజీవితంలో ఉపయోగించుకొన కలిగిన ప్రతిభాశక్తులు కలవారు చాలా అరుదు. ఒక గ్రంథం పఠించినప్పుడు వారి కొకవిధమైన భావాలు కలుగుతాయి. మరొక గ్రంథం పఠించేసరికి ఆ భావాలు చెరిగిపోయి వాటికి విరుద్ధమైన నూతన భావాలు పొడచూపుతాయి. జీవితాన్ని అర్థంచేసుకొని, ఒక ఉన్నత లక్ష్యాన్ని జీవిత పరమార్థంగా స్థిరపరచుకొని, ఒక మహావాహినిలా గంభీరంగా ముందుకు పోగలిగిన మనోధైర్యం ఏర్పడదు. తత్ఫలితంగా తాడు తెగిన గాలిపటంలా జీవయాత్ర సాగిపోతుంది. చిన్న చిన్న విషయాలన్నీ మనను కలత చెందిస్తాయి. అణుమాత్రం కష్టం సంభవిస్తే జీవితమంతా భగ్నమైనట్లు విలపిస్తాము. కొద్దిగా సుఖస్పర్శ తగిలేసరికి, చీకటిరోజుల నన్నింటిని మరచిపోయి ఆనందోద్వేగంతో కంపించిపోతారు. అంతేకాని, జీవిత తత్వాన్ని అర్థంచేసుకొని ఈ తత్తరపాట్లకు భయపడక గంభీరంగా చిరునవ్వు నవ్వకలిగే శక్తి మనకు లేదు.

అయితే కేవలం చదువుకున్నంతమాత్రాన ఆ శక్తి మనకు రాదు. ఆ శక్తిని అబలలకు ప్రసాదించి, వారి జీవితాలను విజయవంతం చేయడమే మన ప్రాచీన స్త్రీధర్మం యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం. పూర్వపు స్త్రీలు బాల్యవివాహితులై, కట్టుకున్న పతికి బానిసలవలె నిత్యం సేవచేస్తూ, పతి ఎటువంటివాడైనా దైవమని భావిస్తూ, రామాయణాది గ్రంథాలనుపఠిస్తూ నూతిలో కప్పల్లాగ ఉండేవారని మనం హేళనచేస్తాం కదూ...? వారి పాతివ్రత్యాన్ని మనం అజ్ఞానంగా తూలనాడతాం కదూ? అంతకంటే వారి తత్వంలో మరొక గంభీరార్థాన్ని మనం గ్రహించలేం. డా॥ రాధాకృష్ణన్ అంటారు. "హిందూ ధర్మము ననుసరించి భార్యయొక్క లక్ష్యము మహోన్నతమైనది. కఠిన నియమాన్వితమైనది. ఈ లక్ష్యమింకను పెక్కుమంది అమాయకురాండ్రైన హిందూసతీమణు లనుసరించుచున్నారు.

"అతడు ధర్మపత్నీవ్రతుడు గాకున్నచో నేను ధర్మపత్నినే యగుదును; అతఁడతిచారియైనను నేను నిర్వికారచిత్తనగుదును. అతఁడన్యకాంతారతుఁడైనను నేనాతని రాకకై వేచియుందును — ఇటి అంధప్రాయమైన పతిభక్తిలో దోషమున్నచో, నీవిధమైన ప్రేమతోడనే మనలను ప్రేమించు భగవానుని యందుకూడ దోషమున్నదనవచ్చును. మనము క్షణికములైన ఇహలోక సౌఖ్యములచే నలసి, తిరిగి వచ్చునందాక, భగవాను డేయలసట గాని లేకుండా, నోర్పుతో మనకై వేచియుండి, మనలను ప్రేమించును. మన మెవ్వరిని ప్రేమింతుమో, ఆ వ్యక్తియందలి లోపములను జయింపఁగల చలనములేని పరిశుద్ధ ప్రేమయే దైవత్వమైన గుణములలో గుణ

ఎప్పుడూ ఇంతే—44 శంకర్



రాజమని చెప్పవచ్చును," ఈవిధంగా వారి జీవితాల్లో గంభీరార్థం ఇమిడి ఉంది. ప్రాచీన భారత స్త్రీలు జీవితాన్ని మనకంటె వాస్తవికంగా, మనకంటె ఉదాత్తంగా చూసేరు. కొన్ని లక్ష్యాలకై వారి జీవితాలను అంకితం చేసేరు. ఇట్టిమహత్తరమైన గంభీరతత్వం ఏ దేశపు స్త్రీల విషయంలోను మనకు కనబడదు. అందువలన పాశ్చాత్య నాగరకతా వ్యామోహంలోపడి మన ప్రాచీన స్త్రీధర్మాన్ని, తత్వాన్ని తృణప్రాయంగా హేళనచేయడం మన తెలివి తక్కువతనమే అవుతుంది. అయితే నేను మనం అంధంగా వారిని అనుకరించనక్కరలేదు. వారి జీవితసత్యాలనుమాత్రం దృష్టికి తెచ్చుకుంటూ మన జీవితాలను సరిదిద్దుకోవాలి. తద్వారా, మనలోని ప్రత్యేకతను నిలబెట్టుకోవాలి. అప్పుడే మనకు నిజమైన మనోవికాసం కలిగి జీవితాన్ని సక్రమపథంలో నడిపించుకోనగలుగుతాము.

అయితే మనం ఆధునిక విజ్ఞానాన్ని, పాశ్చాత్యుల అభిప్రాయాలను వెలివేయనక్కర్లేదు. ఆధునిక విజ్ఞానం అనంతమైనది. ఎన్నో దేశాలలో ఎంతోమంది మహాత్ములు ఎన్నో అమూల్య గ్రంథాలద్వారా రత్నములవంటి అభిప్రాయాలను వెలిబుచ్చేరు. పాశ్చాత్యులనుండి మనం నేర్చుకోవలసినవి కేవలం వారి వేష, భాషలు, హావభావాలు, వెకిలిచేష్టలు, హాలీవుడ్ భంగిమలు కాదు. నిత్యజీవితానికి తోడ్పడే మహత్తరమైన విజ్ఞానాన్ని వారు క్రోడీకరించారు. వారి కృషిని మనం అభినందించి, వారి ఉదాత్త భావాలను, మనం తీసుకోంటే తప్పేమీలేదు.

ఈ విధంగా మన జీవితాలను ఉదాత్తం చేసుకొని, సార్థకం చేసుకోవాలంటే పాశ్చాత్య, భారతీయ విజ్ఞానాలను చక్కగా సమన్వయ పరచుకొని, మన జీవితాలను తదనుగుణంగా నడిపించుకోవాలి. అప్పుడే భారతీయ స్త్రీ తన ప్రత్యేకతను నిలబెట్టుకొనగలుగుతుంది. తన కుటుంబానికి, జాతికి దేశానికి, అశేషమైన సేవ చేయగలుగుతుంది. నేను వ్రాసినదంతా ఏదో వేదాంతమని తీసిపారవేయకుండా, తోటి సోదరీమణులు నా అభిప్రాయాన్ని సహృదయతతో గ్రహించకలరని విశ్వసిస్తున్నాను.

★

నల్ల చాదు

20-7-60 పత్రిక వనితావాణి శీర్షికలో కె. సుందరిదేవిగారు నల్లచాదు, ఎర్రతిలకం, కుంకుమ చేసేవిధము తెలియచేయమని వ్రాశారు. నాకు తెలిసినవిధము వ్రాస్తున్నాను.

కుంకుమ:- వెలిగారం కలిపిన నిమ్మకాయరసంలో పసుపుకొమ్ములు నానపెట్టాలి. నిమ్మరసంలో పసుపుకొమ్ములు మునిగివుండాలి. 2, 3 రోజులు నానినతర్వాత పసుపుకొమ్ములు ఎరుపుగా అవుతాయి. అప్పుడు వాటిని బాగా ఎండపెట్టిదంచాలి. ఆదంచిన పొడిని పల్చనిగుడ్డలో వేసి జల్లిస్తె మెత్తని, చక్కని కుంకుమ వస్తుంది.

నల్ల చాదు:- మనకు కావలసినంత సగ్గుబియ్యాన్ని వెడల్పాటిపాత్రలో వేసి నూనె లేకుండా వేయించాలి. నల్లగా, బొగ్గులా అయేవరకూ వేయించాలి. తర్వాత దానిలో నీళ్ళుపోసి అరగంటసేపు మరగనివ్వాలి. మరిగాక దానిని గట్టిగా రాళ్ళులా అయ్యేవరకూ యెండపెట్టాలి. మనకు కావలసినప్పుడు నీళ్ళతో అరగదీసి వాడుకొనవచ్చును. సగ్గుబియ్యం బదులు గంటెలుకూడా వాడవచ్చు.

ఎర్రతిలకం:- తుమ్మ జిగురు తెచ్చి 4, 5 రోజులు నీళ్ళల్లో నానపెట్టాలి. నానిన తరువాత దానిని బాగా మరగనివ్వాలి. మరుగుతున్నప్పుడు దానిలో సింధూరం కలపాలి. నానపెట్టేటప్పుడు, ఎక్కువ నీళ్ళుపోస్తే తిలకం పల్చగా అవుతుంది. కాబట్టి సరిపడేనన్ని నీళ్లుపోయాలి.

లావణ్య కుమారి
(బొబ్బిలి.)

నిద్రారాక్షసం

రాధ

మానసికంగా, శారీరకంగా మానవ జీవితానికి "నిద్ర" ఎంతో ముఖ్యమైనది. నిద్రలోని సౌఖ్యాన్ని గమనించని మానవులే లేరు. పగలంతా చమటోడ్చి పాటుబడే శ్రమజీవులమొదలు తిన్నది అరుగక పాటుబడే సుఖజీవులకుగూడ నిద్ర అవసరమే. ఒకటేమిటి? చిన్న పెద్ద అనే భేదం లేకుండా మానవజీవిత పరిమాణంలో సగంజీవితం నిద్రకే వినియోగిస్తున్నారు. నిద్రమీదశాస్త్రజ్ఞులు పరిశోధనలుజేయడం అలావుంచి రచయితలు గ్రంథాలుగూడ వ్రాసినారు. జీవితమే సుఖదుఃఖాలనే వలయములో జిక్కుకున్న పరిమాణము. కారుమబ్బులలాంటి చీకటితెరలలో దుఃఖాశ్రువులతో నిండిన జీవిగూడ తన నిద్రలోనే తన కష్టాలన్నీ మరచి కొంతసేపయినా సుఖంగా బ్రతకగలుగుచున్నాడు. జీవితములో ప్రతినిత్యము నిద్ర అవసరమే. నియమితకాలంగా నిద్రిస్తే దేహారోగ్యంగూడ చక్కగా వృద్ధికలుగుతుంది. నిద్ర సరిగాపట్టని మానవులకు శారీరకంగాగాని, మానసికంగాగాని వేదన కలగడం నిజం. అట్టివారు వెంటనే తగినచర్య దీసుకొని ఆరోగ్యపద్ధతులు అవలంబించడం అవసరం.

మనం చారిత్రకంగా పరిశీలించినా పౌరాణికంగా పరిశీలించినా నిద్రయొక్క ప్రాముఖ్యత, ప్రత్యేకత అర్థమౌతుంది. రామాయణం చదివితే నిద్రఅనగానే "కుంభకర్ణుడు", "ఊర్మిళాదేవి" జ్ఞాపకమొస్తారు. నిజంగా వీరిద్దరిలో కుంభకర్ణుడు జీవితాంతంవరకు ఆరునెలలు నిద్ర, ఆరునెలలు మెలకువతోనే గడిపినట్లుగా మనకు తెలుస్తుంది. కానీ ఊర్మిళాదేవి విషయంలో పతి ఎడబాటును సహించలేక, కృంగి కృశించి పోయి జీవితాన్ని మళ్లీపోరలా చేసుకొనే దానికంటే ఏ విషయాలు తెలియకుండా నిద్రలోనే మైమరవాలనే వుద్దేశ్యంతో కొంతకాలమే వూర్మిళాదేవి నిద్రించింది. అయినా నేటికీ మనవారు ఎవరైనా పురుషులలో ఎక్కువగా నిద్రిస్తేకుంభకర్ణుడికి, స్త్రీలలో ఎక్కువగా నిద్రిస్తే ఊర్మిళాదేవికి పోలుస్తారు.

రావణుడు సర్వలోకాలు జయించిన సందర్భంగా కోరకున్న వారికి కోరకున్నట్లు కోరికలు నెరవేరుస్తున్నాడట. కుంభకర్ణుడి వంతురాగానే నిద్రలోని సుఖసౌఖ్యాలను గమనించిన కుంభకర్ణుడు "నేను నిద్రపోతున్నప్పుడు ఏఆటంకము లేకుండా సుఖంగా నిద్రపోనిమ్మని" కోరుకున్నాడట. ఈ కోరిక విన్న తరువాత ఒక రావణునకేగాక ఆచటనున్న సభికులందరికి నవ్వాగలేదు.

ఒకసందర్భములో శ్రీకృష్ణదేవరాయలకు గూడ నిద్రమీద సందేహం చిరాకు గలిగింది. ఆంధ్ర సార్వభౌముడు పరాక్రమశాలి, ప్రజ్ఞా దురంధరుడైన శ్రీ కృష్ణదేవరాయలు తన అందాల సుందరైన "చిన్నాదేవి" మీద తన ప్రేమనంతా వెదజల్లి ఆమె ఎడబాటులో ఒక్కక్షణమైనా జీవితం గడిపేవాడు గాడు. ప్రేమ అంటే సర్వస్వాన్నే మరిపింపజేస్తుంది. ఒకనాటి వెన్నెల రాత్రి మనస్సును పరవళ్లు ద్రొక్కించి మైమరపించే వాతావరణంలో శ్రీకృష్ణదేవరాయలు ఏకాంతంగా తన సుందర నిలయమైన వుద్యానవనంలో గూర్చొని చిన్నాదేవితో సరసాలాడుతున్నాడట. ఆమెకు ఆరాత్రి పదిగంటలు దాటగనే నిద్ర కళ్ళమీదకు వచ్చి తాండవమాడుచున్నదట. ఎంత ప్రయత్నించినా ఆమె ఆ నిద్రబారినుంచి తప్పించుకోలేకపోయింది. తెలియకుండానే ప్రభువులవారితో మాట్లాడుచూ నిద్రాదేవి ఒడిలో వాలిపోయింది. ఇక రాజుతో మాట్లాడటానికి ఎవ్వరూ లేకపోయారు. ముచ్చట్లుగా కబుర్లుజెప్పి మనస్సు నుల్లాసపరిచే చిన్నాదేవి నిద్ర కృష్ణదేవరాయలకు నచ్చింది గాదు. ఆమెను కుదిపి కుదిపి నిద్రాభంగము చేయడానికి ప్రయత్నించాడట. ఇంతలో అప్పాజీ వచ్చి నిద్ర మహాత్మ్యం చెప్పగానే ఆరాజు తన ప్రయత్నాన్ని విరమించుకోవడమే గాకుండా ఆనాటి నుంచి కృష్ణ దేవరాయలు తన రాజ్యంలో రాత్రి పదిగంటలు దాటిన తరువాత ఎవరినీ మెలుకవలో వుంచేవాడు గాదట. అందువల్ల నీతని రాజ్యపు ప్రజలంతా చక్కని దేహారోగ్యం గలిగి ఉక్కుముక్కలుగా యుండేవారిని ప్రతీతి.

నిద్రా మహాత్మ్యం అంటే విశేషమేమి లేదు. ఆ విషయం ప్రతివారికి తెలిసినదే. మానసికంగా పగలంతా శ్రమపడి యంత్రంలా పనిజేసిన శరీరానికి తగినంత విశ్రాంతి కలిపించి ఆమరునాడు ఆశరీరంలో యుండే పరికరాలన్నీ అదేవిధంగా పనిజేయాలనే మనం "నిద్ర"కోసం ప్రాకులాడుతాము. నిద్రకుగూడ నియమిత స్థానాలున్నాయి. అవి అతిక్రమించినా శరీరానికి మంచిదిగాదు. చక్కని ఆరోగ్యవంతులైన పిల్లలకు రాత్రి 10 గంటలు, పెద్దలకు ఏడుగంటలు నిద్ర చాలు. ఈ నియమిత నిద్ర లేకపోయినా ఏదో లోపంగాను, మత్తుగాను యుంటుంది.

నేడీ రోజుల్లో అసలు నిద్ర అంటే ఏమిటో అర్థం జేసుకోకుండానే నిద్రపోతున్నారు. పగలల్లా పాటుబడి రాత్రిపూట నిద్రపోయేవారు కొందరు, రాత్రల్లా పాట్లు, పచార్లు జేసి పగలల్లా నిద్రబోయేవారు మరి కొందరు మనకు కనిపిస్తూనే యున్నారు. సూర్యోదయమైన రెండు గంటలకు గూడ నిద్ర లేవనివారు, రాత్రి రెండు జాములు దాటినా నిద్రపోనివారిని చూస్తే మనకు చాలా చిరాకుగా యుంటుంది. స్త్రీగాని, పురుషుడుగాని రాత్రి పదిగంటలు దాటగనే నిద్రించి తెల్లవారు జామున ఐదు గంటలకల్లా లేచి తమపనులు ముగించుకొని నిత్యకృత్యంలోజేయడం చాల సరళమైన పద్ధతి. పిల్లలనుగూడ పెందలకడనే భుజింపజేసి నిద్రించి పెందలకడనే నిద్రలేపడం వుత్తమమైన అలవాటు. ఆఫీసులో ఎక్కువ పని జేసామని, పరీక్షలలో ఎక్కువ చదివామని ఇంతకు అంతగా నిద్రపోవడం మరికొందరికి అలవాటు. చలికాలమని, క్రొత్త కాపురమని సాకు జెబుతూ నిద్ర ఎక్కువగా పోయాము అంటారు మరికొందరు. అసలు ఈ ఎక్కువ తక్కువ నిద్రలనే విషయం ఎందుకు రావాలి? కాలక్రమేణా చేయవలసిన పనులన్నీ చక్కగా నెరవేర్చి క్రమసానంగా నిద్రించే మానవులకు నిద్రఎక్కువ, తక్కువ అనే సందేహమే రాదుగదా!


నవనాగరికతా ప్రపంచములో అన్ని మార్పులలో పాటు నిద్రలోగూడ మార్పు వచ్చిందంటే నమ్మండి. పూర్వపు రోజుల్లో మన పెద్దలు పగలు నిద్రపోయేవారు గాదు. పగటినిద్ర మంచిదికాదని అంటారు పెద్దలు. ఉల్లాస, వుత్తేజాలతో యుండవలసిన శరీరం పగటి నిద్రమూలంగా మత్తుగా, మందంగా యుంటుంది. రాత్రిపూట సరియైన వేళకు నిద్రించినవారుగూడ పనిపాట లేదని పగటి విలువగల కాలాన్నంతా నిద్రకే వినియోగించటం చాల శోచనీయం. పనిలేని వారందరు పుస్తకాలు చదువుతునో, ఏదైనా చిన్నచిన్న వృత్తి విద్యలు నేర్చుకొని కాలక్షేపం చేయడం మంచిదిగాని నిద్రపోవడం మంచిదిగాదు. ఇలాంటి విషయాలన్నీ అందరికీ తెలిసినవే. కానీ ఆచరణలో పెట్టడమే వారికి కష్టంగా తోస్తుంది.

కొందరు స్త్రీ పురుషులు ఒకరికొకరు పోటీవేసుకొని ఎవరు ఎక్కువనిద్ర పోదామా అన్నట్లుగా నిద్రపోతారు. వారిలో ఎవరికి ముందు మెలకువ వచ్చినా ప్రక్కవారు ఇంకా లేవలేదుగదా అనే ఆలోచనతో నిద్రపోతారు. నిర్ణీతకాలం దాటకముందు మెలకువ వస్తే మళ్లీ నిద్రపోవడం మంచిదే గాని దాటినతరువాత వస్తే నిద్రపోవడం ఆరోగ్యకరంగా మంచిదిగాదు. అదే అలవాటుగా చెంది చివరకు ఎంత ప్రయత్నించినా మానుకోలేని దురుణంగా తయారౌతుంది. మనం ప్రతినిత్యం ఎందరినో కళ్ళారా,

చూస్తున్నాము. చెవులారా వింటున్నాము. పార్వతమ్మగారి రాము ఉదయం పదిగంటల దాకా లేవడని, ప్రక్కింటిసరోజ స్కూలు ఫస్టుబెల్ అయినా నిద్ర లేవదని, ఎదురింటి పూర్ణచంద్రరావు రాత్రల్లా సినిమాలు, వినోదాలతో సంచారంచేసి పగలల్లా నిద్రపోతున్నాడని మనకు తెలుస్తూనే యుంటాయి. ఎందుకు ఈ బాధలన్నీ? వీరంతా క్రమంగా తమ నిద్రను ఆచరణలో పెడితే ఎదుటివారు అనుకోటంగూడ జరుగదు.

ఇంకోరకం తరహా వాళ్ళను మనం చూస్తూంటాము. కొందరంటుంటారు "నాకోసం మీ రొస్తే ఉదయం 9 గంటలదాక ప్రయోజనంలేదు. ఆలోపల వస్తే నేను నిద్ర లేవను" అంటారు ఘనంగా. ప్రక్కవ్యక్తికి ఆమాటకు ఎంత చిరాకు గలుగుతుందో అర్థమే చేసుకోరు. మరికొందరు బెడ్ కాఫీ, బెడ్ సిగరెట్ అవేవో నాగరికతాలక్షణాలని మురిసిపోతారు. వీటిమూలంగా ఆరోగ్యానికి ఎంత భిన్నమో అర్థంచేసుకోరు. కనీసం అర్థంచేసుకున్నవారైనా ఈ దురలవాట్లు అంటే ఎక్కువ తక్కువ నిద్రలు, పగటి నిద్రలు నిద్రలేవగనే కాఫీ సిగరెట్లు మానుకుంటారని భావిస్తాను.

ఈవిధంగా నిద్ర ఎక్కువైనందువలన గూడ అనేకలోపాలున్నయ్. కనుక వాటిని గమనించి ఆరోగ్యపద్ధతులలో నిద్రపోయి జీవితాలను సుఖమయంచేసుకొని చిరకాలం జీవించడం చాల అవసరము. అలాంటివారికి సంఘంలోగూడ మంచి గౌరవం, ప్రతిభ తప్పకుండా లభిస్తాయి. ★



జాకెటుకు, పిల్లల గౌన్లకు డిజైన్లు

— జి. ఎస్. వాణి (ఏలూరు)

ఒక పొరబాటు

27-7-60 తేది ఆంధ్రసచిత్ర వారపత్రికలో నాగూరువాణిగారు వ్రాసిన "మూఢనమ్మకాలకు మూలవిరాట్టులు" అనువ్యాసం చక్కగా ఉన్నది. ఆదినుండీ అంతంవరకూ తమ అభిప్రాయాల్ని చక్కగా వెలిబుచ్చారు. "అనాది నుండి వచ్చిన ఆచారాలు సంప్రదాయాలనే అజ్ఞానాంధకారంలో దాగితెన్నూ కనుపించకుండా ఈ కాలం అభాగ్యులు కొందరు కొట్టుకొనిపోయి తమ పచ్చని కాపురాల్లో చిచ్చు పుట్టిస్తున్నారన్న మాటల్లో సత్యాంశాలుఉన్నాయి. కానీ, ఈ విషయంలోనే వీరు పొరపడ్డారు. అనాది నుండీ వచ్చిన ఆచారాలు పూజలూ తీర్థయాత్రలూ మొదలగునవి, మూఢవిశ్వాసాలు, పిచ్చి అనాచారాలూ ఎంత మాత్రమూ కాదు. సంతానం కోసం సలిపే తీర్థయాత్రలూ అవీ నిష్ప్రయోజనమే అయితే బయట ఇలాంటి పద్ధతులు ఎందుకు ఆచరిస్తారు. ఆ మాత్రం భగవంతుడిమీద భక్తిలేకపోతే ఇవన్నీ ఎందుకు చేస్తారు? సంతానం దైవప్రేరణ కాకపోతే మానవ శక్తియా? మానవుడు చంద్రమండలానికి పోయే ప్రయత్నం చేస్తాడు కానీ మనిషిని సృష్టించగలుగుతాడా? ప్రత్యేకమైన సూర్యుణ్ణి సృష్టించ గల్గుతాడా?

ఆచారాలూ తీర్థయాత్రలూ ఇప్పటివికావు. సనాతన ధర్మాలు. వీటిని పాటించిన పురాతనులెవ్వరూ పాడుకాలేదు. ఇప్పుడు మనం ఉంటేది విజ్ఞానయుగంలో. భారత దేశం ఎప్పటికీ సనాతన ధర్మాలకు పుట్టిల్లే. కానీ ఇప్పుడు పాశ్చాత్య నాగరికత ననుసరించడం వల్ల ఈ అనాది నుండి వచ్చిన ధర్మాచారం మొదలగు వాటిని ఎవ్వరూ పటించుకోరు. ఇప్పటికి గూడా తిరుపతి వెంకటేశ్వర మహిమలు వినడంలేదా? ఆ వడ్డికాసుల వాడికి ఎంతో మంది మొక్కుకుంటారే? వారి ప్రయత్నాలను ఆ దేవుడు సఫలం చేయడం లేదా? (నాకు అనుభవం ఉంది కనుక వ్రాస్తున్నాను) కళ్ళు ఎదురుగుం

వనితా వాణి



ఫరవా లేదు

"నాగూరువాణి" గారి "మాధవమ్మ.కాలకు మూలవిరాట్టులు" బాగున్నదనే చెప్పాల్సివస్తుంది. పూర్వాచారాలను దురాచారాలుగామార్చి వాటిని దాటుకుంటూ అంటే ఒక్కసారి వదిలివేసి ముందంజవేయాలన్న ఉద్దేశ్యం చాలాసమంజసంగానేవుంది. పూజలూ, పునస్కారాలులాటి ఆచారాలు పూర్వుల సంస్కృతిగా పరిగణిస్తారు కొంతమంది పెద్దలు. వాటిని విమర్శించడం యిరవయ్యో శతాబ్దపువారి సంస్కృతేమోనని తర్కించేవారున్నారు. ఏది ఏమయినప్పటికీ వాణిగారి వ్యాసం ఘాటుగా వుందంటే అతిశయోక్తి కాదేమో!

డానే ఆచారాలు తీర్థయాత్రల వల్ల మొక్కుకోవడం వల్ల కలిగే ఫలితాలు చూస్తున్నాము కదా? కట్టుబాట్లు ఆచారాల వల్ల మనిషిలో కొంచెమైనా భగవద్భక్తి పుట్టుతుంది అనే పెద్దలమాట నిజమెంగుకు కాకూడదు? తమలో ఉండే దివ్యశక్తిని గ్రహించి పునీతులయ్యే కబీరుదాసు వంటివాళ్ళు ప్రపంచంలో నూటికి పదిమంది. అట్లా అందరూ అయ్యేట్టుంటే ప్రపంచంలో పాప పుణ్యాలు ఎందుకు? తీర్థయాత్రలు ఎందుకంటే ఆ ఒక్క నిమిషమయినా భగవంతుని సాన్నిధ్యంలో తమ హృదయాల్ని లీనంచేసి ఆనందించటం. ఇంక మిగతా విషయాలు ప్రశంసనీయమైనవి. మధ్య తరగతి కుటుంబాలు తమ పరిస్థితులను అధికం చేసికొని మెలగినప్పుడే ఏ ఆచారానికైనా అర్థం ఉంది అన్నేమాట నిస్సంశయంగా సత్యం. "ఆధ్యాత్మికతనుండి నిత్య జీవితానికి అటంకం ఏర్పడకుండా చూసుకునేది మన బాధ్యత" అనే అభిప్రాయం చాలా బాగుంది.

ఆ ఒక్క పొరపాటు తప్ప వాణిగారి మిగతా అన్ని అభిప్రాయాలు నాకు చాలా నచ్చినవి. ఇంత బాగా వ్రాసినందుకు నా ధన్యవాదాలు.

పి. సుచరిత, సురపురం (గుల్బర్గా).

నాగరాజు గారి 'కయ్యానికీ వియ్యానికీ కావలసిన సమశీలం' అన్న వ్యాసం ఒక తీరుగా నడవక తికమకపెట్టి పచ్చివక్క నమిలినట్టుగావుంది.

కుశీలాకృష్ణ (విజయవాడ).

*   *   *

కొంత నిజం

15-6-60 ఆంధ్రపత్రికలోని 'ఉత్కళ మహిళల ఆచారాలు' అనే వ్యాసం చదివి చాలవిచారము కలిగినది. ఎందుకంటే దీనిలోని ఆచారములు కొంతవరకు నిజం. గాని కొన్ని ఆచారాలు చదువుతుంటే మరినిజంగా చూసేవ్రాశారో లేక వినివ్రాశారో అని సందేహం కలిగింది. అందుకే సాధ్యమైనంత వరకు తెలిసిన విషయాలే వ్రాయవలసిందని నా మనవి.

ఎ. బేగమ్ (కూచిండా).

*   *   *

"సలహా"

సదభిప్రాయంతో స్త్రీలకొరకు "వనితా లోకం" "వనితావాణి"అని రెండుకాగితాలు ప్రత్యేకిస్తారు కదా! అట్లాగే పురుషులకు కూడా ప్రత్యేకశీర్షిక పెట్టినట్లయితే బాగుంటుంది. స్త్రీలమాదిరే పురుషులుకూడా వారి వారి అభిప్రాయాలు ఆశయాలు తెలియపరుస్తుంటారు.

సచి (పూనా).

నిజం

వనితాలోకం లోని వ్యాసములు, కుట్లు, వంటలు చాలాబాగుంటున్నాయి.

స్త్రీ నుదురుకు తిలకమువలె ఆంధ్ర పత్రికకు వనితాలోకం వన్నె తెస్తున్నది.

నాగుమంత్రి ప్రమీలాదేవి (ప్రొద్దుటూరు).

*   *   *

సందేహాలు

ముఖ్యంగా నేను వారపత్రికను వనితా లోకం వ్యాసాలకు—సరళగారి సలహాలకూ తీసుకొంటున్నాను. చదువుకొన్నవారికీ చదువుకోనివారికీ వారిసలహాలు చాలా ఉపకరిస్తున్నవి.

ఇంతకీ సలహాల సరళ గారిక్కి పెళ్ళి అయిందా?...ఒకవేళ అయితే పిల్లలు...? తెలియపరుస్తే నా సందేహం తీరిపోతుంది మరి.

బి. ముంతాజ్ (అమలాపురము).

తీరుతుందని హామీ ఏమిటి?

*   *

బాగుంది

20-7-60 ఆంధ్రపత్రికలో ప్రచురించిన "వనితల మనస్తత్వాలు" అను శీర్షికపైన శ్రీ "భాగ్యం"గారు వ్రాసిన వ్యాసం చాల బాగుంది. నిజంగా సంసార సాగరాన్ని సులాసాగా ఈదుకపోవాలంటే భార్యాభర్తల అన్యోన్యతేనని పైవ్యాసం ద్వారా ఋజువుచేసారు. ఇంత చక్కని వ్యాసం వ్రాసినందుకు శ్రీ "భాగ్యం"గారికి "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"ద్వారా నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలను అందచేయుచున్నాను.

యల్లంరాజు సుశీల (నాగార్జునసాగర్ డామ్)

*   *   *

వద్దు

హెయిర్ స్టయిల్స్ నేర్పమని వ్రాసినది చదివి నా సలహా మంచిది కాదని అరవిందగారు అన్నారు. నేను సలహా ఇవ్వలేదు. నేర్చుకుందామనే అభిలాషతో అడిగాను. నిత్యజీవితములో మనకు పనికివచ్చే వ్యాసాలు గురించి చర్చించడం మంచిదే! నే కాదనలేదు. వాటితోపాటు కుట్లుకూడా నేర్చుకొంటూంటే మంచిది అనుకుంటాను. ఈ వనితాలోకం శీర్షికద్వారా తెలియనివి తెలుసుకోవచ్చనేభావంతో నేర్పమని కోరేను. అది వనితలహక్కు అని అనుకున్నాను....అనుకుంటున్నాను.....అనుకుంటానుకూడా! సరేలెండి దానిగురించి వాదిద్దామనే తలంపులేదు నాకు. ఏమనుకోకండేం...మొండిగా మళ్ళీ హెయిర్-స్టయిల్స్ నేర్పమంటోందని కోప్పడవద్దు గానీ నా యీ చిన్న ఆశను నిరాశచేయవద్దు.

కె. ఆర్. లక్ష్మి (పర్లాకిమిడి).

*   *   *

అసలు వారికి ఎసరు

సరళగారికి అభినందనలు. విమర్శలతో విరుచుకుపడ్డవారికి వినయంగానే చెప్పారు చెప్పాల్సిన నాలుగూను.

ఆడవారికి ఎసరుపెట్టేది ఆడవారే. స్త్రీకి న్యాయం స్త్రీలే ముందు చేసుకోవాలి. ఏపాపంఎరగని పురుషుల్ని ఆడిపోసుకోనడం సబబు కాదు. ఈఅసలువారు అబలలే.

శారదాసారధి (శ్రీపురం).

*   *   *

జూనియర్ లాయర్

(26-వ పేజీ తరువాయి)

పడ్డాడు. తన కష్టాల్ని గట్టెక్కించమని భగవంతుని ప్రార్థిస్తూ.

ఎవరో అపరిచితవ్యక్తి మధుదగ్గర కొచ్చి "ఏమండీ మధుసూదనరావుగారూ కులాసాయే?" అన్నాడు. మనిషి ఎవరైందీ ఆలోచిస్తూ "కులాసా" అన్నాడు మధు. "అయ్యా మేము ఎంగేజ్ చేసిన లాయరు గారు వారితండ్రిగారికి జబ్బుగావుందని చెప్పి ఊరికెళ్ళాడు. ఈ చిన్న కేసు మీరు చేసి పెట్టండి" అన్నాడు ఆవ్యక్తి. ఆశ్చర్యంతో చూస్తూ నిలబడ్డాడుమధు. "అయ్యా దీనిలో ఆలోచించాలిసిన విషయం లేదు. రెండే పాయింట్లున్నాయి. ఇది క్రిమినల్ కేసు. ఈ కాగితంలో అన్ని విషయాలు పూర్తిగా ఉన్నాయి. కొద్దిసేపులో కేసు పిలుస్తారు. మా ప్లీడర్ గారికి యివ్వబోయే ఫీజు మీకు యిస్తాను" అన్నాడతను. అది చిన్న అప్పీలు విషయం. తేలిగ్గా గెలవచ్చు. పార్టీ కోరిక మీద ఒప్పుకున్నాడు. ఈలాంటి అవకాశాలు జారవిడవకూడదని నిర్ణయించుకున్నాడు. కేసంతా అరగంటలో చదివి గ్రహించుకున్నాడు. వాదించవలసిన పాయింట్లుకూడా వ్రాసిఉన్నాయ్. కేస్ బెంచిమీదికి పిలవంగానే మధు లేచి నిలబడ్డాడు. ఒకటి రెండుసార్ల అనుభవంతప్ప ఎక్కువలేదు మధుకు. ప్రాసిక్యూటర్ అనుభవజ్ఞుడు. ప్రాసిక్యూటర్ కు మధును చూడగానే ఉత్సాహం వచ్చింది. తను చెప్పదలచింది గబగబా మంచినీళ్ళప్రాయంగా చెప్పేశాడు. అనుభవంలేని మధుకు కొంత భయం వేసింది. ఈలాంటి క్లిష్టఘడియల్లోనే మానవుని శక్తి సామర్థ్యాలు తేలిపోయేది. తను జీవితంలో సాగించుతున్న పోరాటంలో ఈలాంటివి ఎన్నో వస్తుంటాయి. వీటిని ఎదుర్కొగలిగితేనే తాను నిలిచివుండేది. నిశితవిమర్శతో తన కేసును కూలంకషంగా చర్చించి అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లుగా వాదించాడు మధు. అప్పీలు గెలిచింది. దీనితో తన భవిష్యత్తుకు ఒక ఆశాకిరణం ప్రసరించింది అనుకొన్నాడు. పార్టీ ఫీజు చేతిలో పెట్టి కుశలప్రశ్నలు వేశాడు.

అప్పీల్ కేసు గెలిచిన ఫలితంగా సుప్రసిద్ధ న్యాయవాది ప్రకాశరావు ఆఫీసులో స్థానం లభించింది. ప్రకాశరావు సహృదయుడు. ప్రతిచిన్న కేసును కూలంకషంగా చదివి, ఆకళింపు చేసుకొనే స్వభావం వారిది. ఫీజు యిచ్చినంత తీసుకునే స్వభావమేగాని అడిగి తీసుకునే అలవాటులేదు. అందుకే ప్రకాశరావు ఆఫీసులో ఎంతపని ఉన్నప్పటికీ రావలసినంత వచ్చేదికాదు.

ప్రకాశరావు సగంపనంతా మధుకు అప్పచెప్పాడు. మధు ఆఫీసులో చేరినప్పటినుండి కోర్టుకు సరిగ్గా వెళ్ళటం మానుకున్నాడు ప్రకాశరావు. సాహిత్యంలో అభిరుచి పెరిగింది. కనిపించిన గ్రంథం చదవటం, దారిన పోయే ప్రతి సాహితీప్రియుడితోను సాహిత్యంగురించి చర్చించటం; గ్రంథరచన చేయటంలో ప్రకాశరావు తనకాలాన్ని వినియోగించుకొనేవాడు. ప్రకాశరావు సరిగ్గా సమయానికి కోర్టుకురాకపోవటంవలన కేసులు వాయిదాలు పడటం జరుగుతుండేది. వీలైనంత వరకు అన్నిపనులు మధు చూచుకొనేవాడు. ఒక్కొక్కసారి పరిష్కారమార్గంలేని సమస్యల్లో చిక్కుకొనేవాడు. ప్రకాశరావు కోర్టుకు రాకపోతే "ఏమయ్యా పెద్ద ప్లీడర్ గారు గ్రంథాలు చదువుతూ ఇంట్లో కూర్చుంటే మాగతేం కావాలి? మా జీవితాలు నాశనమవుతున్నాయి. అంత చేయలేనప్పుడు కేసెందుకు తీసుకోవాలి?" అని పార్టీలనటం, "మీ సీనియర్ కు మరో కోర్టులో పనిఉంటే నువ్వు వాదించరాదు?. ఎన్నిరోజులు వాయిదా వేయాలి? నా ముందున్నది యిది ఒక్క కేసేకాదని తెలియదూ" అని జడ్జీ మందలించటం జరిగేది. ప్రకాశరావుకు చెప్పేధైర్యంలేక, పార్టీలకు, జడ్జీకి సమాధానం చెప్పలేక సతమతమయేవాడు మధు. అన్నింటికి తోడుగా డబ్బు సరిగ్గా ముట్టేదికాదు. ప్రకాశరావు మీద ఉండే అపారమైన అభిమానంవలన నోరు మెదపకుండా ఉండేవాడు. ఎంతకష్టపడుతున్నా చిరునవ్వుతో కష్టాలను ఎదుర్కోవటమే మధు నేర్చుకొన్నాడే గాని నోరు తెరచి అడిగే స్వభావం లేదు.

ఈ రోజుల్లో ఒక వింతసంఘటన జరిగింది. సరళకు పురటిరోజులు. ఇవ్వాళో రేపో అన్నట్టుగా వుంది. చేతిలో చిల్లిగవ్వ లేదు. హాస్పిటల్ లో చేర్పించాలి. పార్టీలను డబ్బడిగితే యివ్వాళ,రేపు అనటం, లేదా "ప్రకాశరావుగారికే యిస్తాం లెండి" అనటం జరుగుతుండేది. మొదట్లో పని కరువుగా ఉండేది. ఇప్పుడు చేతినిండా పని ఉన్నా రోజుకు అయిదు రూపాయలు కూడా దొరికేది కాదు. పురిటికి కనీసం నూరు రూపాయలు పై ఖర్చులు మరో యాభై రూపాయలు కావాలి. ఏం చెయ్యాలి? ఆత్మాభిమానం చంపుకొని నోరు తెరచి అడగటానికి మనస్సురాలేదు.

ఇదిగో - అదిగో అనటమే కాని ఒక్కళ్ళయింటూకూడా ఒక్క చిల్లిగవ్వైనా యివ్వలేదు. ఎలాగైనా సాయంత్రానికి డబ్బు తీసుకొచ్చి సర్దుబాటుచేస్తానని వాగ్దానంచేశాడు-సరళకు. కాని వట్టి చేతులతో యింటికి పోలేక, నల్లకోటు,గౌను కోర్టులో పారేసి ట్యాంక్ బండ్ కి వెళ్ళాడు. చీకటి పడింది. కిలకిలా నవ్వుకుంటూ యువతీ యువకులు అటూ యిటూ హాయిగా తిరుగుతుంటే తనుమాత్రం నక్షత్రాలు లెక్కడుతూ కూర్చున్నాడు. ఎటు చూచినా, ఎవరి మొహంలో చూచినా ఆనందరేఖలు తనలో తప్ప. అలా వచ్చే పోయేవాళ్ళను చూస్తూ ఎంతోసేపు నిలుచున్నాడు.

బాగా చీకటిపడింది. అంతసేపటివరకు కిటకిట లాడుతున్న ప్రదేశం నిర్జనం అయింది. మళ్ళీ తన మెదడులోఆలోచనలు కెరటాలలా ఉప్పొంగినయ్. అంతా అబద్ధపు బ్రతుగ్గా వుంది. దమ్మిడీ సంపాదన లేదు. ఖాళీ జేబులతో ఉండేవాడికి ఆ పల్లెటూళ్ళోనే ఉండిపోతే బాగుండేదనిపించింది. అనవసరంగా వచ్చి పట్టణములో కాపురం పెట్టినందుకు విచారించాడు. ఇంట్లో తిండిగింజలు నిండుకొన్నాయి. సరళ ఆస్పత్రిలో ఉంది. ఇంటి అద్దెకూడా కట్టలేదు. ఛీ ఈ దారిద్ర్యం ఎలా వదిలిపోతుంది. ఇనుప కడ్డీలు పట్టుకొని నిర్మలంగా ఉన్న నీటివైపు చూచాడు. విశాలమైనచెరువు తనను ఆహ్వానిస్తూంది. ఒక్కసారిదూకితే ప్రపంచానికీ తనకూ ఒక్కసారే శాశ్వతంగా సంబంధం తెగిపోతుంది. కష్టాలు నష్టాలు ఉండవు. రెండు మెట్లు క్రిందికి దిగాడు. ఇంకో మెట్టు దిగితే నీటిలో కలిసిపోవచ్చు.

"ఐస్ క్రీమ్! ఐస్ క్రీమ్" అంటూ మధు దగ్గర కొచ్చి "సార్! చాల లోతుఉంది సార్ దిగవాకండి" అన్నాడు అయిస్ క్రీమ్ బాయ్. మధుకు ముచ్చెమటలు పోసినయ్. తనేం చేస్తున్నదీ వెంటనే గుర్తు తెచ్చుకొన్నాడుమధు. "ఇది లోతుగా ఉంటుందా? కాళ్ళు కడుక్కొందామని దిగాను" అని చిన్న అబద్ధం ఆడి బయటపడ్డాడు. లాంతరు స్తంభం వెలుతురులోకి

రోగి: నా కాలికి దెబ్బతగిలిందండీ.

వైద్యుడు: (పరధ్యానంగా) దానికేం? అనక ఎవరిచేతనైనా డిస్పెన్సరీకి పంపండి. కట్టు కట్టుతాను.

—హెచ్. బి. గోపాలరావు (అవిడి).

రాగానే "సార్ మీరా? అలా ఉన్నారేం? నన్ను గుర్తు పట్టలేదా? నేనుసార్. అన్యాయంగా నన్ను దొంగతనం కేసులో పట్టుకుంటే విడిపించారు" అన్నాడు ఆకుర్రాడు.
"ఓహో నువ్వా, పాత క్లయింటువా?"
"అవునుసార్ యిప్పుడు యీ వ్యాపారం

జూనియర్ లాయర్

చేసుకొని గౌరవంగా బ్రతుకుతున్నాను" అన్నాడు ఐస్‌క్రీం చేతికందిస్తూ. కనీసం ఆ కుఱ్ఱవాడికి జీవితంమీద ఉండే నమ్మకం కూడా తనకు లేకపోయింది.


రాత్రి యింటికి చేరుకునే సరికి ప్రొద్దుపోయింది. గడపలో కాలుపెట్టగానే "సార్ మీకోసం రెండు గంటలనుండి వెయిట్ చేస్తూన్నామండీ. ఇది క్రిమినల్ కేసుసార్" అని అంటూ అడ్వాన్సుగా నూరురూపాయలు చేతి కిచ్చాడు క్లయింటు. ★

పారిపోయిన

బొమ్మల కథ

సత్యమూర్తి

రపే మని ప్రక్కనున్న దుడ్డు కర్రతో ఆ గెడ్డం వాడ్ని తల మీద మళ్ళీ లేవకుండా మోదాడు.





వెంటనే ఆ గెడ్డం వాడి బట్టలను తను వేసుకుని తన మొల నుండి చిన్న సంచి తీసి, అందులో నిగెడ్డం మీసాలను పెట్టుకుని



ఆ ఇంట్లోంచి బయటకు వస్తాడు. సరిగ్గా అదే సమయానికి

హంతకుణ్ణి వెతుకుతూ, అటు వస్తున్న ఒక పోలీసు (303) గెడ్డం వేషంలో పోతున్న హంతకుణ్ణి చూసి




అని లాటీ కర్ర విసురుతాడు

లాటీ కర్ర కాళ్ళ కడ్డం పడి క్రింద పడ్డాడు కాని పోలీసు అతన్ని పట్టుకోడానికి దగ్గరకు



రాగానే గబుక్కున లేచి పోలీసుని స్పృహ తప్పి పడేలా కొట్టాడు.



అనుకుని ఆ పోలీస్ యూనిఫారమ్ని వేసుకుని, ఇంకో వైపు పరుగెత్తాడు... కాని....



అటు వైపు యస్.ఐ. గారు మరి కొందరు పోలీసులు హంతకుణ్ణి వెతుకుతూ పోలీసు వేషంలో ఉన్న హంతకుణ్ణి చూసి



యస్.ఐ. గారిని చూడగానే హంతకుడు ఇంకో వైపుకి పరుగెత్తాడు ఖంగారుగా



మంగయ్య యుక్తి

టి. సుబ్బలక్ష్మి

అనగా అనగా ఒక వూళ్లో మంగయ్య అనే రైతు ఉండేవాడు. అతను చాలా పిరికివాడు. అతని భార్య వెంకమ్మ చాలా గయ్యాళి. "ఆమె నోట్లో నువ్వుగింజ కూడా నానదు. దానికి తగినట్లుగా ఆమె వారి ఇంట్లో జరిగేటి విషయాలు, తన భర్తకి ఏపని చేతకాదని ఇరుగు, పొరుగువారితో అనేది. మంగయ్య కడు బీదవాడు. దానికి తగినట్లుగా అతనికి గంపెడు పిల్లలు. మంగయ్యకి ఏపని చేతకాదు. ఎవరైనా తెచ్చి పెడితే హాయిగా కాలుమీద కాలు వేసుకొని తింటాడు. కాని ఎవరు తెచ్చిపెడతారు. అతని పిల్లలందరు నానా వత్త. వారు మాత్రం ఏం పని చేయగలరు? మంగయ్యను రోజూ వెంకమ్మ ఏదైనా పని నేర్చుకోమని లేకపోతే అందరు పస్తులు పడుకోవాలని పోరు పెట్టేది.

ఒకరోజున మంగయ్య, వెంకమ్మ పోరు పడలేక, కట్టుబట్టలతో పారిపోయాడు. తెల్లవారినతర్వాత తన మొగుడు కనిపించకపోయేసరికి పని మీద ఏవూరయిన వెళ్లాడనుకుంది. రెండు, మూడు రోజులయింది. కాని మంగయ్య రాలేదు తన పోరు పడలేక తనభర్త ఆత్మహత్య చేసుకున్నాడనుకుంది. తనవల్ల నేకదా చనిపోయాడని కుమిలి ఏడ్చింది. మంగయ్య పనీ పాటూ లేదుగాని, ఊళ్లో అంతా అప్పులెట్టాడు. వారందరు ఒక్కమాటుగా వచ్చిపడి అప్పు తీర్చమన్నారు. వెంకమ్మ తమ దురదృష్టానికి విచారిస్తూ ఇల్లు అమ్మేసి, అప్పులన్నిటిని తీర్చేసి అక్కడ నిలవ నీడలేక, పక్క గ్రామములో వున్న తన అన్నగారింటికి పిల్లలతోసహా వెళ్లిపోయింది.

ఇంక మంగయ్య సంగతి: రాత్రి బయలుదేరినవాడు తెల్లవారేవరకు నడచినడచి ఒక అడవిలోకి చేరాడు. ఏమి చెయ్యడమా అని ఆలోచిస్తూ, అటు నిటు చూస్తున్నాడు. కొంతమంది దొంగలు రొట్టె, జున్ను, పండ్లు మూటకట్టుకొని ఒక చెట్టుకొమ్మకి కట్టి స్నానానికి వెళ్ళారు. హఠాత్తుగా మంగయ్య దృష్టి మూటమీద పడింది. వెంటనే పరుగెత్తికెళ్ళి మూట విప్పి దాంట్లో వున్నవి తినడం ప్రారంభించాడు. దొంగలు స్నానాలు ముగించుకొని వచ్చి, మంగయ్య తమ ఆహారము తినడము చూసి కోపగించుకొని మంగయ్యని తరమడం ప్రారంభించారు. మంగయ్య శక్తికొద్దీ పరిగెట్టి చాలాదూరం పోయాడు. అక్కడ ఎవరు లేరని నిర్ధారణ చేసుకొని, అక్కడేవున్న ఒక చెట్టుఎక్కి కూచున్నాడు. ఇంతలో కొందరు దొంగలు ఎవరింట్లోనో దొంగతనము చేసి, ఆ డబ్బు పంచుకొనుటకై, మంగయ్య కూచున్న చెట్టుకిందకొచ్చి పంచుకొంటున్నారు. మంగయ్య ఎలాగైనా ఆ డబ్బు సంపాదించాలని నిశ్చయించుకొన్నాడు. వెంటనే మంగయ్యకి ఒకయుక్తి తట్టింది. గబగబా ఆ చెట్టునవున్న ఆకులను, పుల్లలను విరిచాడు. తను తెచ్చుకున్న నల్ల దుప్పటిని నెత్తిమీద ముసుగులా వేసుకొని, పుల్లలను, ఆకులను ఒక్కొక్కటిగా దొంగలమీద వేయుచూ "హి, హిహిహి" అని వికృతంగా అరవసాగాడు. దొంగలు చెట్టుపైకి చూచి, ఏ భూతమో, దెయ్యమో అనుకొని హడలిపోయారు. మంగయ్య వెంటనే "ఒరేయి! మీలో బలిష్ఠుడు, శూరుడయినటువంటి ఒకయువకుని నాకు బలివెయ్యండి. లేకపోతే మిమ్మల్నందరిని ఒక్కగుటలో మింగేస్తాను జాగ్రత్త!" అన్నాడు ధీమాగా. దొంగలు భక్తివినయములతో సాష్టాంగపడి 'ఓ! భూతమా! ఈసారికి మమ్ములను క్షమించుము ఈధనమును తీసికొనుము. మరొకమారు వచ్చినపుడు నీకు మంచి యువ్వానుని బలివేయుదుము" అని వేడుకొనిరి. మంగయ్య తనయుక్తికి తానే మెచ్చుకుంటూ "సరే! పొండి. మరొక్కమారు వచ్చినపుడు తప్పకుండా బలివేయండి. నే నిక్కడే ఉంటాను" అన్నాడు. దొంగలు అంగీకరించి, ఆ ధనమును అక్కడ వదలి, వెనక్కిచూడకుండా పారిపోయిరి. మంగయ్య చెట్టుదిగి ఆ ధనము నంతను మూటకట్టుకొని హుషారుగా, ఈల వేసుకుంటూ ఇంటికి బయల్దేరాడు.



ఇంటికి వస్తూంటే దారిలో అందరూ మంగయ్య దెయ్యమయి వచ్చాడని కేకలు పెట్టారు. మంగయ్య ఇదేమిటి ఇలా కేకలు పెడతారని



ఆశ్చర్యపోయాడు. వెంటనే వారందరినీ పిలిచి గర్వంగా తాను చేసిన పనినంతా పూసగుచ్చినట్లు చెప్పాడు. అందరూ మంగయ్య యుక్తికి మెచ్చుకున్నారు. మంగయ్య తన భార్యా, పిల్లలు ఎక్కడున్నారని అడిగాడు. వారందరూ జరిగినదంతా చెప్పారు. మంగయ్య తన భార్య అమాయకత్వానికి నవ్వుకుంటూ, వారందరి దగ్గర శెలవు తీసుకొని పక్క గ్రామానికి బయల్దేరాడు. ఆ గ్రామంలో వున్నవారందరిని వాకబు చేసి తన యిల్లు తెలుసుకున్నాడు. యింటికి వెళ్లి తలుపు తట్టాడు. భార్య ఎవరో అనుకొని మామూలు ప్రకారం తలుపు తీసి, తన భర్తను చూసి కెవ్వున కేక పెట్టింది. మంగయ్య ఆమెను సముదాయించి జరిగిన కథనంతా చెప్పాడు. వెంకమ్మ తన భర్త యుక్తికి మెచ్చుకొని యింట్లోకి తీసికెళ్లి తలంటిపోసి, మంచి భోజనం పెట్టింది. ఆ వేళ యింటిల్లిపాదీ పండుగ చేసుకున్నారు. ఆ డబ్బునంతనూ ఒక పాత్రలో పోసి, దూరంగా ఒకచోట గొయ్యి తవ్వి, ఆ పాత్రను గొయ్యిలో పెట్టి గోతిని పూడ్చి దానిమీద ఆనవాలుగా ఒక మొక్కను నాటాడు! మంగయ్య అవసరం వచ్చినప్పుడల్లా కావలసిన డబ్బు తీసుకొని జాగ్రత్తగా వాడుకొంటూ, భార్యా, పిల్లలతో సుఖంగా కాలం గడిపాడు.

ఆ దొంగల ధర్మమా అని మంగయ్య దరిద్రం తీరింది, వెంకమ్మ పోరూ తప్పింది. ★

"భగవంతుడు మనకు చెవులు ఎందుకిచ్చాడురా?"

"ఆర్పిన బీడీ పీకలు ఉంచుకోడానికి."

—డి. పి. కృష్ణమూర్తినాయుడు
(న్యామద్దల)

విగ్రహం విహంగం

(గత సంచిక తరువాయి)

ఆ ప్రకారమే మూడవ రోజు కంతా మూడుమూర్తులా యువరాజు ప్రతాపునుపోలిన ఒకవిగ్రహం నగరిముందు బజారువీధిలో వెలిసింది.

ఆ విగ్రహం యువరాజు కంటే చాలా అందంగా ఉండేలా తయారు చేశారు. విగ్రహం మీద పూర్తిగా మందపాటి బంగారు రేకును పొదిగించారు. అందువల్ల అది పైకిచూడ డానికి బంగారు విగ్రహంలానే కన్పిస్తోంది. రెండుకళ్లకూ రెండు ఇంద్రనీలాల నమర్చిఉన్నారు. చేతిలో ఒక పొడుగాటి ఖడ్గము, తలకు కిరీటమూ ఉన్నాయి.

ఏ చలికాలమైతే యువరాజును తన పొట్టన పెట్టుకుందో ఆ చలికాలమింకా పోలేదు. భయంకరమైన తన చల్లదనాన్ని ప్రపంచాని కంతటికీ వ్యాపింపజేసి, నిరంకుశ పరిపాలన చేస్తోంది. పగటికంటె రాత్రిళ్ళు మరీ చలిగా ఉంటున్నాయి. ఒకరోజు చలిబాధకు తట్టుకోలేక ఒక చిన్న పిట్ట దక్షిణ దేశాలకు వెళ్ళిపోదామని ఆ నగరం మీదుగా ఎగురుతూ పోతోంది. అది సాయంకాలమవడం వల్లనూ, ఆ పిట్ట అప్పటికే చాలా అలసిఉండడం వల్లనూ ఆ రాత్రి ఆ నగరంలో ఎక్కడైనా గడిపి ఉదయమవగానే మళ్ళీ ప్రయాణం సాగించవచ్చు ననుకుంది. కొంతదూరంలో నడిబజారులో ఉన్న యువరాజు విగ్రహం దానికి కనిపించింది. వెంటనే అది క్రిందికి దిగివచ్చి, విగ్రహం పాదాలవద్ద వాలి "ఇచ్చట కొంత వెచ్చగా ఉన్నట్టుంది. ఈ రాత్రి ఇక్కడ గడిపి, ఉదయమవగానే వెళ్ళిపోతాను" అనుకుంది.

పగలంతా తిరిగి తిరిగి చాలా అలసిపోయిఉండడంవల్ల దానికి త్వరలోనే నిద్రపట్టింది. ఉన్నట్టుండి దానిమీద ఒక చుక్క నీళ్ళుపడ్డంతో అది చటుక్కున మేల్కొంది. ఆనీటి చుక్క ఎక్కణ్ణుంచి వచ్చినదని అది ఆశ్చర్యపోయింది. ఆకాశం వేపు చూచింది. కాని, ఆకాశంలో ఒక దూదిపింజంత మబ్బు కూడా లేదు; నిర్మలంగా, నీలంగా ఉంది. చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. నక్షత్రాలు మినుకు మంటున్నాయి. "అయితే మరి ఈ నీటిచుక్క ఎక్కణ్ణుంచి వచ్చింది? ఇదిచాలా వింతగా ఉంది" అని అది విస్మయపడుతూండగానే దానిమీద మళ్ళీ ఒక చుక్క పడింది. ఆ నీటిచుక్క లెక్కడనుంచీ రాలుతున్నాయో దానికర్థం కాలేదు. ఇక అక్కడనుంచి లేచిపోవాలనుకుని అది తన చిన్న రెక్కలను విప్పింది. అంతలో మరో చుక్క నీరు దానిమీద పడింది. దానికి భయమేసింది. విగ్రహం వేపు చూచింది. వెన్నెలవెలుగులో ఆ విగ్రహం అందంగా కనుపిస్తూంది. కాని విగ్రహం కళ్ళల్లోంచి నీళ్లు కారుతున్నాయి. విగ్రహం ఏడుస్తూ ఉండడం చూచి ఆ చిన్నపిట్ట ఆశ్చర్యపోయింది. అది రెక్కలు ముడుచుకుని అలానే కూర్చుని "నీ వెవరు?" అని ఆ విగ్రహాన్ని అడిగింది.

"నేను ఈ నగరాన్ని పాలించిన విక్రమ మహారాజు కుమారుణ్ణి. నాపేరు ప్రతాప్! కాని, ప్రజలందరూ నన్ను 'సుఖప్రభువు' అని పిల్చేవారు". విగ్రహం జవాబు చెప్పింది.

"నువ్వు సుఖప్రభువని చెప్పుకుంటూనే ఏడుస్తున్నావు. ఇది చాలా వింతగా ఉంది" అన్నది చిన్నపిట్ట.

"నేనెప్పుడైతే అంతఃపురంలో ఉన్నానో అప్పుడు నిజంగానే నేను సుఖప్రభువును. అందువల్లనే ప్రజలందరూ నన్నలా పిల్చేవారు. అప్పుడు కష్టమంటే ఏమిటో నాకు తెలియదు. నా తలిదండ్రులు నన్నెక్కడికీ వెళ్ళి, ఏ కష్టాన్నీ చూడనివ్వలేదు. అయితే నేనిప్పుడు సుఖప్రభువును కాను. ఎంతోమంది బాధపడుతూండడం చూచాను. చాలామంది పిల్లలకు అన్నంలేదు. చాలామంది స్త్రీలకు కట్టుకునేందుకు బట్టలు లేవు. లక్షలాది ప్రజలు జబ్బులతో బాధపడుతున్నారు. వారందరికోసమూ నేనెంతగానో దుఃఖిస్తున్నాను!"

"ప్రపంచంలోని ప్రజలందరూ భాగ్యవంతులు కారు. ఈ విశాలమైన ప్రపంచంలో ఎప్పుడూ కొంతమంది దీనవారు ఉండనే ఉంటారు. వారు బాధలుపడుతూనూ ఉంటారు. దీనిలో ఏమీ వింతలేదు". చిన్నపిట్ట జవాబు చెప్పింది.

"అవును. కాని, నిజమైన ప్రభువు అతని ప్రజల కష్టసుఖాలలో పాలు

పంచుకోవాలి. అందువల్లనే నా ప్రజలు సంతోషంగా ఉండడాన్ని నేను కోరుతున్నాను. వారికి మంచి చెయ్యాలనుకుంటూ ఉన్నాను". యువరాజు ఏడుస్తూ అన్నాడు.

అతని కన్నీళ్ళు ఆ పిట్టమీద పడ్డాయి. అతని దుఃఖాన్ని చూచి అది చాలా బాధపడింది. "కానీ, నీవిప్పుడు ప్రాణంతో ఉన్న మనిషివి కాక, విగ్రహ రూపంలో ఉంటున్నావు కాబట్టి ఒక అడుగు కూడా ముందుకు వెయ్యలేని అసమర్థుడివి. ఇక నువ్వెలా నీ ప్రజలకు సాయం చెయ్యగలవు?" అని అడిగింది.

"నేనొక విగ్రహాన్ని మాత్రమే అయినా, నువ్వు ఈ విషయంలో నాకు సాయపడినట్లయితే నేనిక్కడి నుంచే నా ప్రజలకు మేలుచెయ్యగలను. ఇప్పుడు ఈ నగరపు ఉత్తరపు కొనన ఉన్న గుడిసెలో ఒక బిడ్డ ఆకలితో చస్తూ ఉండడం నేను చూశాను. ఆ బిడ్డను చావునుంచి తప్పించగలను. కానీ నువ్వు సాయపడాలి."

"నేను నీకు ఏం సాయం చెయ్యాలి?" చిన్నపిట్ట అడిగింది.

"ఈ రాజభవనానికి ఉత్తర దిక్కుగా నాలుగుమైళ్ళ దూరంలో ఒక బీద ముసలి నదికట్టున ఒక చిన్న గుడిసెలో నివసిస్తోంది. ఆమె బిడ్డకు కొన్నిరోజులనుంచీ ఆహారం లేక ఆకలితో చచ్చిన శవంలా పడివుంది. కానీ, ఆ గుడిసెలో తినడానికేమీ లేదు. భిక్షమెత్తుకుని వచ్చినా కూడా ఆ బిడ్డకు పెట్టడానికి శక్తిలేక ఆ ముసలితల్లి బాధపడుతోంది. కాబట్టి, నా ఖడ్గంలోవున్న ఈ వజ్రాన్ని ఊడదీసుకు వెళ్ళి ఆమెకివ్వు" అన్నాడు యువరాజు.

"నేనిప్పుడు చాలా ఆకలితోనూ, చలితోనూ బాధపడుతున్నాను. రేపు తీసుకువెళ్ళి యిస్తాను" అన్నది పిట్ట.

"కానీ — అంతవరకూ ఆ బిడ్డ బ్రతుకదు." యువరాజు దీనంగా అన్నాడు. అతని కళ్లలో నీళ్ళు కారుతున్నాయి. ఆ దృశ్యం చూచిందిపిట్ట. అతనిస్థితికి జాలిపడింది: "నువ్వు దుఃఖించ నక్కరలేదు. నేనిప్పుడే ఆ వజ్రాన్ని తీసుకునివెళ్ళి ఆమెకిచ్చివస్తాను" అని, వెంటనే ముక్కుతో పొడిచి వజ్రాన్ని ఖడ్గం నుంచి ఊడదీసుకుని, వేగంగా యువరాజు చెప్పిన ఆ బీద ముసలి యింటివైపు వెళ్ళిపోయింది.

ఆ గుడిసెలో పిల్ల దాని తల్లి ఏడుస్తూ కూర్చునివుంది. చచ్చిన దానిలా ఆ అమ్మాయి తల్లిప్రక్కన నేలమీద పడివుంది. చిన్న పిట్ట వేగంగా వెళ్ళి ముసలమ్మ ఒడిలో ఆ వజ్రాన్ని వేసింది. దాన్ని చూచి ఆమె ఆశ్చర్యపోయింది. భగవంతుడా చిన్నపిట్టద్వారా తన కా వజ్రాన్ని పంపి, తన బిడ్డను కాపాడినందుకు అతనికి వందనములర్పించింది.

చిన్నపిట్ట యువరాజువద్దకు వెనుదిరిగి వచ్చింది; యువరాజు చాలా సంతోషించాడు. దాని సహాయమునకు మెచ్చుకుని కృతజ్ఞతతో వందనములర్పించాడు.

బీద ముసలి ఆ వజ్రాన్ని జాగ్రత్తగా పరీక్షించి చూచి, అది మేలుజాతి వజ్రమని తెలుసుకుని, చాలా సంతోషించింది. అది చాలా వెలగలిగి వుంటుందని భావించింది. వెంటనే దాన్నొక గొప్ప రత్నాల వర్తకుని దగ్గరకు తీసుకునివెళ్ళి, పెద్ద మొత్తానికమ్మి, బిడ్డకు కావలసిన ఆహారపదార్థాలు తీసుకునిపోయి పెట్టింది. ఆ అమ్మాయి ఆకలి బాధనుంచి తేరుకుని లేచికూర్చుంది. తనబిడ్డ ప్రాణాలను కాపాడినందుకు ముసలమ్మ ఆ చిన్నపిట్టకు మనసులోనే వందనాలర్పించింది.

ఆ మర్నాటి ఉదయం నిద్రలేవగానే చిన్నపిట్ట యువరాజుతో — "ఇచ్చట చాలా చలిగావుంది. నేను వెచ్చగావుండే దక్షిణ దేశాలకు వెళ్ళిపోతాను" అన్నది.

యువరాజు బాధగా చూశాడు: "నా ప్రియమిత్రమా! నీవు వెళ్ళిపోయేముందు నాకు ఈ ఉపకారం కూడా చేసి మరీ వెళ్ళు" అన్నాడు.

"ఏ ఉపకారం?" చిన్నపిట్ట అడిగింది.

"ఈ నగరంలోని ఎనిమిదవ వీధిలో ఒక పాలవడుచు పాలనంతా క్రిందపోసుకుని ఏడుస్తూవుంది. ఆ పిల్ల డబ్బులేకుండా యింటికి వెళ్ళితే ఆమె తల్లి కొడుతుంది. కాబట్టి, నా కళ్ళకు పొదిగించివున్న

పెద్దమనిషి — (దర్జీవానితో) ఏమయ్యా, చూడు, నువ్వు సరిపోదు అన్న గుడ్డతో ప్రక్క వీధిలో టెయిలర్ నాకు ఎంత చక్కగా సూట్ కుట్టి ఇచ్చాడోను! ఇంకా గుడ్డ మిగిలితే అతని కొడుకు ఆరేళ్ల వాడికి ఒక చొక్కా కూడా కుట్టాడట!

టెయిలర్ — మా అబ్బాయికి 18 ఏళ్ళు సార్!

— కె. సోమాద్రి (బొంబాయి)

ఇంద్రనీలాలలో ఒకదానిని తీసుకు వెళ్ళి ఆ అమ్మాయికివ్వు. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి" అన్నాడు యువరాజు.

"ఆ పనిమాత్రం నేను చెయ్యను. నీవు గ్రుడ్డివాడివై పోతావు. ఆ తర్వాత నీవు చూడడానికెప్పటిలా అందంగా కనుపించవు." అన్నది పిట్ట.

"నేను గ్రుడ్డివాడినైనా ఫరవా లేదు. తప్పనిసరిగా యివ్వాలి. ఆ పిల్లకు సాయం చేయాలి! నామీద దయ యుంచి ఈ ఇంద్రనీలం ఒకటి ఊడ దీసుకు వెళ్ళి ఆమెకివ్వు. అప్పుడు గాని నేను సంతోషంగా వుండలేను.

యువరాజు దయార్ద్ర హృదయానికి చిన్నపిట్ట అత్యంతగానో ప్రేమించింది. అతని కళ్ళను పొదిగించి వున్న ఒక ఇంద్రనీలాన్ని ఊడ దీసుకువెళ్ళి వీధిలో పాలు క్రింద పోసుకుని ఏడుస్తున్న అమ్మాయి కుండలో వేసింది. ఆ అమ్మాయి ఏడవడం మాని, ఆ ఇంద్రనీలాన్నెత్తుకుని సంతోషంతో యింటికి పారిపోయింది. ఆమె తల్లి ఆ నీలాన్ని చూచి, "ఇది చాలా అద్భుతమైన మణి. అమూల్యమైనది. నేను దీనిని గొప్ప మొత్తానికి అమ్ముతాను." అని అనుకుంటూ, ఆ ఆనందంలో పాలను గురించిన మాటే మరచిపోయింది. ఆ తర్వాత ఆమె దానిని పెద్ద మొత్తానికమ్మి, తన కుమార్తెతో సుఖంగా వుండసాగింది. తన కిప్పుడు మంచి ఆహారము, అందమైన దుస్తులు లభించినందుకు పాల పడుచు కూడా చాలా సంతోషించింది.

ఆ మర్నాటి ఉదయం చిన్నపిట్ట యువరాజుతో, "నేనిక్కడ చాలా కాలం వుండిపోయాను. ఇప్పుడు

విగ్రహం విహంగం

దక్షిణ దేశానికి వెళ్ళాలనుకుంటున్నాను. కాబట్టి నీ నుంచీ వీడ్కోలు పుచ్చుకుంటున్నాను" అన్నది.

"అయితే నీవు వెళ్ళేముందు మరో ఉపకారం చేసి వెళ్ళవలసిందిగా కోరుతున్నాను. నామీద దయయుంచి ఈ ఒక్క ఉపకారమూ చెయ్యాలని ప్రార్థన!" అన్నాడు యువరాజు.

"సరే, అలాగే చేసి వెళ్తాను, అదేమిటో చెప్పు!" అన్నది చిన్న పిట్ట.

"ఈ ప్రక్క వీధిలో ఉన్న ఒక యింటిలోని ఒకగదిలో నివసిస్తున్న వృద్ధుడొకడు ఒక పుస్తకం వ్రాస్తున్నాడు. అతడింతవరకూ తన జీవితాన్నంతా పుస్తకాలు వ్రాయడంతోనే గడిపాడు. కానీ అతని పుస్తకాలు ఎవరూ కొని అచ్చువేసుకోలేదు. అయినా అతడు పుస్తకాలు వ్రాయడం మాత్రం మానలేదు. అతడు నివసిస్తున్న గది చాలా చిన్నది. ఆ గదిలో చాలా చలిగా వుంటుంది కూడా. అతనికి కప్పుకోవడానికి దుప్పటి కూడా లేదు. తినడానికి అన్నం మెతుకైనా చాలినంత దొరికేది కాదు. అతడిప్పుడు చాలా ఆకలితో వున్నాడు. కాబట్టి నువ్వు ఈ నా రెండవ కన్నుకు వున్న నీలాన్ని కూడా ఊడదీసుకు వెళ్ళి అతనికివ్వు" అన్నాడు యువరాజు.

"నీవు ఎంత దయగలవాడివి ప్రతాప్. నీలాంటివాడిని యింకొకడిని నేను యిదివరకు ఎచ్చట చూడలేదు" అని ఆ పిట్ట అతని రెండవ కంటికి అమర్చిన నీలాన్ని కూడా తీసుకెళ్ళి వృద్ధుడు రాసుకుంటూన్న బల్లమీద పడేసింది. వ్రాయడంలో నిమగ్నుడై వున్న అతడు ఆపిట్ట నీలాన్ని తెచ్చి బల్లమీద పడెయ్యడం గూడా గమనించలేదు.

కొంతసేపటి తర్వాత వృద్ధుడు తన బల్లమీద ప్రకాశిస్తున్న నీలాన్ని కనుగొన్నాడు. దానిని చేతిలోకి తీసుకుని "ఇది చాలా విలువైనది. భగవంతుడే నా దరిద్రాన్ని పారద్రోలడానికి నాకీ ఇంద్రనీలాన్నిచ్చాడు కాబోలు. నేను దీనిని అమ్మి, ఆ డబ్బుతో నా జీవితాన్ని సుఖమయం చేసుకుంటాను" అని, వెంటనే ఒక షరాబు దగ్గరకు వెళ్ళి పెద్ద మొత్తానికి అమ్మివేశాడు. ఇప్పుడతనికి తినడానికి చాలినంత ఆహారమూ, కప్పుకోవడానికి దుప్పటీ అన్నీ లభించాయి ఆ ఇంద్రనీలం వల్ల. ఆ తర్వాత అతడు మరీ మంచి పుస్తకాలు వ్రాయడానికి మొదలెట్టాడు. అది

హోమ్‌వర్క్

ఒక విద్యార్థిని తల్లి వద్దనుంచి పాఠశాల ఉపాధ్యాయునికి వచ్చిన ఉత్తరంలో ఇలా ఉన్నది:

"కాకాయి చెరువుచుట్టూ 50 సార్లు తిరగడానికి కొంత టైమ్ పట్టుతుందని మీరు లెక్క ఇచ్చారు. దానిమూలంగా మా వారు ఒకరోజు పని మాను కొని చెరువుచుట్టూ లెక్క ప్రకారం తిరిగారు. అయనకు కాళ్లునొప్పి పుట్టాయి. ఒకరోజు పని దండుగ అయినది. ఇంతా అయ్యాక అయన చేసిన లెక్క తప్పు అని మీరు కొట్టివేశారట. కనుక ఇకనుంచి మా అమ్మాయికి హోమ్‌వర్క్ ఇవ్వకండి."

—జి. అంబారావ్
(కాకినాడ)

చూచి యువరాజు చాలా ఆనందం పొందాడు.

చూడడానికి అందంగా వుండిన యువరాజిపుడు గ్రుడ్డివాడిలా అందవిహీనంగా తయారయ్యాడు. చిన్నపిట్ట యువరాజు అందవిహీనమైన ముఖాన్ని చూచి చాలా చింతించింది. కానీ, యువరాజు మాత్రం తన ప్రజలకు ఆపత్కాలంలో సాయపడ్డాను కదా అని సంతోషంగానే వున్నాడు.

యువరాజు చిన్నపిట్టను చూచి మళ్ళీ యిలా అన్నాడు: "మిత్రమా! నా శరీరంమీద ఒక వరుస బంగారు రేకు పొదిగించారు. లోపలమాత్రం సీసంతో తయారుచేశారు. నామీద బంగారం వుండడం నా కిష్టంలేదు. అది లేకపోతేనే నాకెంతో ఆనందంగా వుంటుంది. కాబట్టి, దీన్ని కూడా ఒలిచి బీదలకు పంచిపెట్టమని నా మనవి. అలా చేస్తే నేను నీకు చాలా కృతజ్ఞుణ్ణి! అప్పుడు గానీ నేను పూర్తిగా ఆనందించను"

చలిలో ఎగిరి ఎగిరి చిన్నపిట్ట అప్పటికే చాలా అలసిపోయివుంది. అయినా అది యువరాజు దయాగుణాన్ని ప్రేమిస్తోంది కాబట్టి, ఇంకా అతనికి సాయం చెయ్యాలనుకుంది. ప్రతాప్ చెప్పిన ప్రకారం అతని విగ్రహం మీద వున్న బంగారు రేకునంతా ఒలిచి బీదలకు యిచ్చివేసింది.

యువరాజు కిప్పుడు సంపూర్ణానందం కలిగింది: "నేను నా విధిని నిర్వర్తించాను. అందువల్ల నేనిప్పుడు అమితానందం పొందుతున్నాను" అని అంటూనే ఆ విగ్రహం ఎత్తున నుంచీ గొప్పగా శబ్దం చేసుకుంటూ క్రిందకు పడిపోయింది. చిన్నపిట్ట విగ్రహం పడిపోతూ వుండడం చూచింది. ఆ దృశ్యంచూచి దాని హృదయం బ్రద్దలైంది. ఆ ఎత్తు నుంచీ అదికూడా క్రిందికిపడి, విగ్రహం పాదాలముందు ప్రాణాలు విడిచింది.

ఉన్నట్టుండి అకస్మాత్తుగా యువరాజు విగ్రహం పడిపోవడం, విగ్రహం మీదున్న బంగారు రేకు ఒలిచివుండడం, కళ్ళల్లోని ఇంద్రనీలాలు, ఖడ్గములోని వజ్రమూ లేకపోవడం, విగ్రహం పాదాలవద్ద ఒక చిన్నపిట్ట పడి చనిపోయి వుండడం యివన్నీ చూచి ఆ నగర ప్రజలకేమీ అర్థంకాకుండా ఈ విషయం చెప్పడానికి అమాత్యులవద్దకు పరుగెత్తుకు వెళ్లారు.

భగవంతుని ఆజ్ఞప్రకారం రెండు అద్భుత వస్తువులు తీసుకుని పోవడానికై ప్రపంచమంతా తిరిగి తిరిగి ఇద్దరు దేవదూతలు అక్కడికి వచ్చారు. సరిగా అదే సమయానికి అమాత్యులు కూడా అక్కడికి వచ్చారు. కానీ యువరాజు విగ్రహం ఎందుకలా పడిపోయిందో అతనికి కూడా అర్థం కాలేదు. ఆ సమయంలో ఆకాశంనుంచీ యిలా వినిపించింది. "అమాత్యా! సోదరులారా! ఇప్పుడు మీతో మాట్లాడుతున్న మేము దేవదూతలం. మీ యువరాజు ఎప్పుడో చనిపోయినా మళ్ళీ ఈ విగ్రహరూపంలో యింతవరకూ పునర్జీవిగా నిలచి, తన రాజ్యంలో తన ప్రజలు పడుతున్న బాధలను చూచి, సహించలేక, తన వద్దనున్న సర్వస్వాన్నీ తన ప్రజలకు పంచిపెట్టాడు. ఈ విషయంలో మీ యువరాజుకు ఈ చిన్నపిట్ట చాలా సాయపడింది. తన ప్రజలు సంతోషంగా వుండడం చూచి, యిప్పుడు ఆనందంతో ప్రాణాలు విడిచాడు. ఈ యువరాజు మరణించిన తర్వాత తను జీవించి వుండడాని కిష్టం లేక ఈ చిన్నిపిట్ట కూడా అతని పాదాలవద్ద పడి ప్రాణాలు

(63-వ పేజీచూడండి)

చౌ చౌ

ది హౌండ్ ఆఫ్ బాస్కర్ విల్స్
ది నేకెడ్ ట్రూత్
థండర్ రోడ్

హామర్ ఫిలింస్ వారి టెక్నికలర్ చిత్రం 'ది హౌండ్ ఆఫ్ ది బాస్కర్ విల్స్' కానన్ డాయిల్ సమర్పించిన షెర్లక్ హోమ్స్ కథల్లో ఒకటి. సర్ ఆర్థర్ కానన్ డాయిల్ అపరూపసృష్టి షెర్లక్ హోమ్స్—అపరాధ పరిశోధక చక్రవర్తి. ఆ పాత్రసృష్టించిన కానన్ డాయిల్ చాలా మందికి తెలీదు. తెలిసినా షెర్లక్ హోమ్స్ వలనవల్లనే. అలాటి సజీవపాత్ర కథానాయకుడుగా కానన్ డాయిల్ కథాసృష్టి చేశారు. అత్యద్భుతమైన ఆ సృష్టిలో ఒక అంశం తెరకు సరిఅయింది. కథ తెర కథగా మారటంతో కథగానికథ అయి ఆశించినంతగా బాగులేదనిపిస్తుంది. షెర్లక్ హోమ్స్ తార్కిక లాఘవంపై ఆధారపడి అపరాధ పరిశోధన జరుగుతుంది. తర్కవితర్కాలను తెరకెక్కించటంతో తలనొప్పి రావటం కూడా జరుగుతుంది.

ఒకానొక ఎస్టేటు అధిపతి హఠాత్తుగా చిత్రంగా ఒక గుహలో చచ్చిపోతాడు. దానికి చిలవలు పలవలు కలిపి ఆ ఎస్టేటు వారసత్వానికి వచ్చే ఎవరికయినా సరే ఆ ఖర్మ తప్పదని శాపం ఏదో ఉందని అంతా నమ్ముతారు. ఆ గుహలో ఏదో పాతాళ భైరవి (భయంకరమైన నరకలోకపు కుక్క)




వుందని అది అందర్నీ చీల్చి చెండాడుతోందని చుట్టుపట్ల వాడుక. ఈ రహస్యంలోకి షెర్లక్ హోమ్స్ అపరాధ పరిశోధనా కిరణం ప్రసరించి, ఆ ఎస్టేట్ వారసుడి చావును తప్పించి, పాతాళభైరవిని కూడా చంపినకథ చాలావరకు రక్తికట్టించటానికి ప్రయత్నించారు. చిత్రంలో 'సస్పెన్సు'కు పోషణలేదు. టెరెన్స్ ఫిషర్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో పీటర్ కషింగ్, ఆంద్రీ మోరెల్, క్రిస్టఫర్ లీ నటించారు. చిత్రంలో వేగం తక్కువ. తర్కం ఎక్కువ. కాలక్షేపం అనుకోసం అందరికీ సుఖంగా వుంటుంది. చదివి ఆనందించదగిన తర్కలాఘవం దృశ్యకావ్యం కాలేదు. శ్రేష్ఠకావ్యం కావటానికి తగ్గ విశేషమూ లేదు. చలనచిత్ర కావ్యం ఇది అందుకనే కాలేదు. కమ్మగా లేదు.

* * *

పసపట్టయిన కథ ఉండగానే, పసగలనటన ఉండగానే చిత్రం జనరంజకమౌతుందనుకోవటం పొరబాటనేది ప్రత్యక్ష సత్యం. ఆ సత్యమే 'ది నేకెడ్ ట్రూత్' అనే చిత్రంగా విడుదల అయింది. అయితే గిరాకీ అట్టే కనిపించని యీ చిత్రం చూసినవాళ్ళందరినీ సంతోషపెడుతుంది. నీలివార్తా

(58-వ పేజీ చూడండి)



హైదరాబాద్ మూవీస్ వారి జల్సారాయుడులో జగ్గయ్య, జమున

పక్షిరాజావారి “విమల”లో సావిత్రి, సంధ్య

వార్తాభరణం

మద్రాసు

శ్రీ [illegible] ప్రొడక్షన్స్ వారు “[illegible]” [illegible] [illegible] ప్రారంభించి [illegible] [illegible] షూటింగు జరుపుకుంటున్నది. [illegible] ఎస్. వి. రంగారావు, [illegible] ఎస్. వి. [illegible] నటిస్తున్నారు.

*　　*　　*

ఎ. వి. ఎం. (ఆంధ్రలో) [illegible] వారు [illegible] “[illegible]” [illegible] [illegible] [illegible] [illegible].

*　　*　　*

[illegible] వారు [illegible] చిత్రం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

*　　*　　*

శ్రీ వెంకట్రామా ఫిలిమ్స్ వారు నిర్మిస్తున్న “[illegible]” [illegible] షూటింగుల్లో ప్రస్తుతం తయారవుతున్నది. [illegible]రావు, రాజనాలం, రమణారెడ్డి, [illegible], [illegible], [illegible]రావు, [illegible] [illegible], కృష్ణకుమారి, కమలకుమారి ఇందులో నటిస్తున్నారు. [illegible] ఛాయ, [illegible] [illegible] సంగీతం, [illegible] దర్శకత్వం వహిస్తున్నారు.

*　　*　　*

[illegible] ఫిలింస్ వారి “[illegible] బిడ్డ” [illegible] [illegible] జరుగుతున్నది. [illegible] షూటింగులో ప్రస్తుతం [illegible] జరుగు[illegible]. [illegible], [illegible], [illegible],

[illegible], కృష్ణకుమారి, [illegible] ఇందులో నటిస్తున్నారు. వి. శంకర్ రావు [illegible] సంగీత దర్శకత్వం [illegible] చేస్తున్నారు. వి. ఎస్. [illegible] దర్శకత్వం. ఛాయాగ్రహణం కె. ఎస్. ప్రసాద్. రచన, నిర్మాణం [illegible] నిర్వహిస్తారు. [illegible] [illegible] [illegible] చేయాలని సంకల్పం.

*　　*　　*

“[illegible] [illegible] [illegible]” అనే [illegible] చిత్రం [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible].

*　　*　　*

ప్రసాద్ [illegible] (ఆంధ్రలో) [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible], [illegible] ప్రధాన [illegible] [illegible] చిత్రం [illegible] [illegible] [illegible] [illegible].

*　　*　　*

[illegible] [illegible] [illegible] వారి “[illegible]

బాటు "కోళ్ళకులం" వారింకి స్టూడియోలో షూటింగు జరుగుతున్నది. రసవద్భరితంగా ఉండే ఈ చిత్రం ప్రజానురంజకం కాగలదని విని కిడి. ఎన్. టి. రామారావు, జమునా, నాగయ్య, బి. సరోజాదేవి మున్నగువారు ఇందులో పాల్గొంటున్నారు. శ్రీ గాలి పెంచల నరసింహారావు (గాలిరాజా) సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. భవాని అలంకారం, మండోదరి పూర్వాభ్యుదయం ఇటీవలనే చిత్రీకరించారు. బి. సరోజాదేవి మండోదరి పాత్ర నిర్వహించింది.

* * *

తెలుగులో మంచి విజయం పొందిన "అప్పగారి చింతామణి" హిందీలోకి '[illegible]' [illegible] మాడరన్ థియేటర్స్ నిర్మించి [illegible] పూర్తిచేశారు. త్వరలో [illegible] ప్రదర్శనలో విడుదల అవుతుంది కూడా.

* * *

వల్లభరెడ్డి ప్రొడక్షన్స్ వారి సాంఘిక చిత్రం "కన్నకూతురు" '[illegible]' అనే

వార్తావరణం

హిందీ చిత్రానికి అనువాదం. "[illegible]" అనే తమిళ చిత్రం [illegible]. నాగేశ్వరరావు, అంజలి, దేవిక ముఖ్యపాత్రలు. ఆగస్టు 15-వ విడుదల కానున్నది.

* * *

అశ్వరాజ్ ప్రొడక్షన్స్ వారి తెలుగు చిత్రం "[illegible]" [illegible] కార్యక్రమంతోను అతి త్వరలో పూర్తి కాగలదని. [illegible] జరుగుతోంది. సెప్టెంబర్ 30-వ తేదీకి విడుదల చేయాలనుకుంటున్నారు. ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, [illegible], శోభన్ బాబు, రమణారెడ్డి, సావిత్రి, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి ఇందులో నటించారు. సంగీతం ఘంటసాల, దర్శకుడు రజనీకాంత్.

* * *

[illegible] ఫిలింస్ వారి [illegible] [illegible]

[illegible] వారి '[illegible]'లో ఎన్. టి. రామారావు

[illegible], ఎస్. ఎస్. [illegible] తెలుగు, తమిళ, హిందీ భాషలలో [illegible] చిత్రంలో [illegible] ఎన్నిక అయింది. తెలుగులో [illegible] ఎన్నిక పూర్తి కాలేదు.

* * *

"[illegible]" చిత్ర ప్రయత్నాలు [illegible] ([illegible]) [illegible] శ్రీ [illegible] రంగారావు, [illegible], [illegible] గీతాలు [illegible] [illegible].

* * *

[illegible] ఫిలింస్ వారి [illegible] చిత్రానికి [illegible] ఘంటసాల, [illegible] సంగీతం [illegible] [illegible] [illegible] [illegible].

* * *

[illegible], ఎస్. [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] నాగేశ్వరరావు [illegible].

* * *

[illegible] ఫిలింస్ వారి చిత్రం [illegible] [illegible]. శ్రీ [illegible] దర్శకుడు. సావిత్రి, [illegible], [illegible] రావు, రమణారెడ్డి, [illegible], [illegible] [illegible] నటిస్తున్నారు.

శ్రీ [illegible] వారి 'అభిమానం'లో నాయకుడు నాగేశ్వరరావు.

[illegible] కథ

[illegible]

[illegible] కథ

[illegible] 'అభిమానం'లో [illegible]

[illegible] కథ

[illegible] 'అభిమానం'లో [illegible]

వగైరా వగైరా

హాస్యనటుడి ఆత్మకథ

'అలాగేనా' అన్నాను నేను. 'ఈనాడూ అలాగే వున్నావు,' అనే మాటలు విని [illegible] 'నేనే' అన్నారు రేలంగి. అయితే 'నాటికీ నేటికీ భేదము?' అన్నారు మరొకరు.

'ఏమీ లేదు. వంద రూపాయలు సంపాదించుకునే రోజుల్లో ఎలా వున్నానో ఇంత [illegible] అలాగే వున్నాను. [illegible] ఎక్కువ లేవు. [illegible] ఆ తర్వాత [illegible] సినిమాలు, [illegible]' అన్నారు ఆ హాస్య నట [illegible].

'[illegible] బండి' అన్నారో ప్రతికంఠం. '[illegible]

[illegible] ఇప్పుడు చిత్రాలలో [illegible] ఎక్కువ [illegible] అని [illegible] కల్యాణి [illegible] 'ఆయన [illegible] అంటే [illegible]' అన్నారు రేలంగి.

అయితే నిజంగా పర్యటనకు మీరు వెళ్ళలేదేం? అన్నారొకరు.

'సిలోను [illegible] అక్కడ లేదు కదా?' అన్నది ముక్తసరిగా ఆయన కంఠం.

నవ్వుతూ [illegible] నిజంగా [illegible] డాక్టర్ వేషం (టి. యస్. [illegible] తనకు రెండో [illegible] ఎస్. [illegible] నటిస్తున్నట్టు రేలంగి చెప్పారు. [illegible] అనుకున్నారు. ★



శ్రీ ప్రొడక్షన్స్ వారి 'అభిమానం'లో నాయిక సావిత్రి.

"ది నేకెడ్ ట్రూత్"

(64-వ పేజీ తరువాయి)

నర్తకుని చిత్ర జీవితం ఈ చిత్రం.

హాలీవుడ్ చిత్రమైతేసరి–ఎగబడే 'అసంప్రేక్ష్యకారిత్వం'తో 'ది నేకెడ్ ట్రూత్' చూడనివాళ్ళుఉంటే చూసినవాళ్లు వాళ్ళని చూసి జాలిపడవచ్చుకూడా.

'ది నేకెడ్ ట్రూత్' ఒక నీలివార్తా విలేఖరి కథ. ఆ విలేఖరి నడిపించిన కథ. బయటికి పెద్దవారైనా అంతరంగికజీవితంలో చిన్న చూపు చూడవలసిన ఒకలార్డ్, (హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు) ఒక రచయిత్రి, ఒక నటుడు వీరిని గురించిన అసలు కథలు బయటపెట్టి, పెడతానని బెదిరించి డబ్బులు గుంజుకొనడానికి ప్రయత్నించే నీలివార్తా పాత్రికేయుడి జీవితం దినదినగండంగా ఎలా గడిచిందో తగుమాత్రపు తళుకుతో చిత్రించారు.

నలుగురు ప్రముఖవ్యక్తుల అంతరంగిక రహస్యాలు ఈ పత్రికాధిపతివద్దఉంటాయి. ఆ రహస్యం బయటపడితే తమ బ్రతుకు అపహాస్యం పాలవుతుందనే బెంగ యీ నలుగురిని బాధిస్తుంది. రహస్యం బయటపెట్టనందుకు లంచం 10,000 పౌన్లు అడిగి లేదా బయటపెడతానని బెదిరిస్తాడు నీలివార్తాహారుడు. కాగా యీ నలుగురు ప్రముఖవ్యక్తులూ వ్యష్టిగా, సమష్టిగా యీ 'పీడ' వదిలించుకొనడానికి జిత్తులతో ఎత్తులువేస్తారు. దీన్ని చిత్రంలో బహు సమర్థంగా చిత్రించారు.

టెర్రీ థామస్, పీటర్ సెల్లర్స్, పెగ్గీ మౌంట్, షిర్లీ ఈటన్, డెనిస్ ప్రయిస్ యీ చిత్రంలో ఉన్న నటులు. ఉన్న వారల్లా ఉండతగవాళ్ళనిపించారు. అలా నటించారు.

ఈ చిత్రంలో విశేషం ఒక్కటి. హీరో, విలన్ అని పేరుపెట్టదగిన పాత్రలు లేకపోవడం! జర్నలిస్టును హీరోగా తీసుకోడానికి పాత్ర స్వభావాన్నిబట్టి వీల్లేదు. 10,000 పౌన్లు యిస్తే రహస్యం దాచేవ్యక్తి 'జీరో' యేకాని 'హీరో' కానేకాదు. మిగతా ప్రముఖులంతా 'విలన్స్'గా సరిపోయారు. హీరోయిన్ లేదు. అంతా అందరే. అంతా ఒకరికొకరు 'విలన్'లే. దాంతోనే హాస్యం పుట్టింది. పుట్టినదాన్ని చక్కగా పోషించారు నటులు. దర్శకుడు మేరియోజంపీ. ★

థండర్ రోడ్

అసమాన వేగంతో అద్భుతమైన ట్రిక్ షాట్స్‌తో ముచ్చటగొల్పే చిత్రం 'థండర్ రోడ్' యునైటెడ్ ఆర్టిస్టుల చిత్రం.

కెంటకీ పర్వతసీమల్లో చిరకాలంగా ఉన్న ఎలిజబెత్ రాజవంశీకుల కథ యిది. వీరికి, ప్రభుత్వ ఖజానాశాఖవారికి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనేది. వీరు తామే విస్కీ మొదలయిన పానీయాలు తయారుచేసుకుంటూ వుండేవారు. అది వారి హక్కుగా భావించేవారు. దాని విక్రయంలో ప్రభుత్వాదాయం దెబ్బ తినేది. ఈ రాజవంశీకుల్లో ఇద్దరు అన్నదమ్ములుగల కుటుంబం ఒకటి ఉండేది.



"జిస్ దేశ్ మే గంగా బహతీ హై"; పద్మిని, రాజ్‌కపూర్ నృత్యగీతం.

అన్న ఒకరోజున పోలీసులను, కొంతమంది దొంగల ముఠాను తప్పించుకుని తీవ్రవేగంతో కారులో విస్కీ పోసుకుపోతూఉండగా కారు బోల్తాపడి కథ తీరిపోతుంది. కథానాయకుడు అయిపోతాడు.'

ఇలా చెబితే అసలు కథ ఆనేది ఎక్కడుంది అనిపిస్తుంది. ఈలోగా ఇద్దరు ముఠాల మధ్య కథానాయకుడు ఒక్కడౌతాడు. ఎవరికీ న్యాయం చేయగల నమ్మకంలేదు. తన జీవితం దినదిన గండం. ప్రాణప్రదంగా తమ్ముణ్ణి ప్రేమిస్తాడు. తమ్ముడికీ అతని ప్రేయసికి జత కలిసేలా కథ అంతమౌతుంది.

రహదారిమీద అహరహం జరిగే కారు ప్రమాదాలు, వేగంతో ప్రేక్షకులు చకితులయ్యేటట్లు చిత్రించారు. అన్నగారుగా రాబర్ట్ మిచమ్ చాలా గొప్పగా నటించాడు. ఆర్థర్ రిప్లీ దీనికి దర్శకుడు. ★

వార్తాభరణం

బొంబాయి

దేవ్ అండ్ సన్‌దేవ్ ప్రొడక్షన్స్ నిర్మించిన 'బత్వారా' తయారయింది. ఎడిటింగ్ జరుగుతోంది. ప్రదీప్ కుమార్, నిరూపారాయ్, రెహమాన్, శశికళ, జబీన్ జవహర్ కౌల్, లీలాచిట్నీస్ వగైరా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు కరుణేశ్ ఠాకూర్. ఎస్. మదన్ సంగీత దర్శకుడు.

* * *

జస్వంత్ ఝవేరీ చిత్రిస్తున్న 'జై చితోడ్' చిత్ర నిర్మాణం చురుకుగా సాగుతోంది. మహారాణా ప్రతాప్‌గా జైరాజ్, అక్బర్‌గా బిపిన్‌గుప్త నటిస్తున్నారు. నిరూపారాయ్ నాయిక పాత్ర ధరిస్తున్నది. సంగీతం ఎస్. ఎన్. త్రిపాఠీ.

* * *

మన ఆంధ్రప్రదేశ్‌లో 'నాగార్జున కొండ' సుందర ప్రదేశమనీ, ప్రకృతి సౌందర్యం అక్కడ కళ్లకు కడుతుందని విని సోహరాబ్ మోడీ ఇంతవరకు మద్రాసు చిత్రకారులు రాని 'నాగార్జున కొండ'కు వచ్చారు. తన చిత్రం 'మేరాఘర్ మేరే బచ్చే' కొఱకు ఔట్‌డోర్ దృశ్యాలు చిత్రించారు. సుదేశ్ కుమార్, కవితా, నాజ్ సుబిరాజ్ ముఖ్యులు వారు ఈ చిత్రంలో నటించారు. హైదరాబాద్ నగరంలో కూడా కొన్ని దృశ్యాలు వీరు తీసుకున్నారు.

* * *

అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, మహమూద్, నంద, శశికళ, మన్‌మోహన్‌కృష్ణ, నానాపల్సీకర్ నటిస్తున్న చోప్రా చిత్రం 'కానూన్' కోర్టు విచారణలతో నిండి ఉన్న అపూర్వ చిత్రం. ఇందులో రష్యన్ జానపద నృత్యరీతి ప్రవేశపెట్టే యత్నం జరుగుతున్నది. సలీల్ ఛౌధురీ సంగీత దర్శకుడు.

"రామం" ★

లో స్వేచ్ఛగా తిరుగుతూంది. ఆమె వచ్చిన నాటినుంచీ గృహవ్యవహారాలను చక్క పెడుతూంది. ఏం చేసినా ఉల్లాసంగానూ, ఉత్సాహంతో చేసేది. ఆమె మాటల్లో, పని పాటల్లో ఆచారవ్యవహారాలలో ఒక విశిష్టత, సంస్కారం ఉన్నాయి. సరళ మన స్తత్వాన్ని అర్థం చేసుకొని సుభద్రమ్మ విస్తుపోయింది. పొంగిపోయింది. ఆమె హృదయం మీదనుంచి ఒక బరువు తొలగిపోయింది.

రవికి ఒకరోజున ఉత్తరం వచ్చింది.

"రవీ! నీకు ఉత్తరం వచ్చిందిరా" అంది తల్లి.

"సరళా వచ్చేటప్పుడు లెటర్ని తీసుకొని రా." అని పైకి వెళ్ళాడు.

సరళ కవర్ని తీసుకొని వచ్చి బల్లపై పెట్టింది.

రవి, "సరళా! ఉత్తరాన్ని చదువు" అంటూ మంచంపై పండుకొన్నాడు. సరళ కవర్ని చించి, ఉత్తరాన్ని చూసి అన్నయ్య వ్రాశాడు" అంది.

"చదువు మరి."

"ఓ కేయి ర..."

"ఇదేంటి బావా! ప్రియమయిన బావకు" అని వ్రాయక అంది.

'వాడంతేలే...చదువు."

"నేను ఇంతవరకు వ్రాయక పోవడానికి కారణం తీరిక లేక. మేం డబుల్సు ఫైనల్సులో ఓడిపోయాం. సింగిల్సులో నేను గెలిచాను. ఈవాళ నేను తిరిగి మద్రాసు చేరుకొన్నాను. ఇక్కడ అమ్మా వాళ్లు అంతా ఖులాసాగా ఉన్నారు. నీవు నన్ను స్టేషను లో ఒక్కమాట అడిగావు-సరళను గురించి."

చదవడం ఆపుచేసి సరళ రవివైపు చూసింది.

"ఫర్వాలేదులే—చదువు" అన్నాడు రవి.

"నేను మనఃపూర్వకంగా చెప్పుతున్నాను. నాకేం కష్టంలేదు. నీవు నిజంగా అదృష్టవంతుడవు. లేకపోతే సరళలాంటి పిల్ల నీకు దొరకదు."

సరళ ఉత్తరాన్ని రవిపై విసరి "నేను చదవను బాబూ" అంటూ వెళ్ళిపోయింది.

రవి గభాలున చెయ్యి చాచి పట్టుకున్నాడు.

"అంత సిగ్గు ఎందుకు సరళా! ఇక్కడెవరున్నారు?"

"నేను చదవను బాబూ."

"అయితే చదువుతాను విను" అని మళ్ళీ అన్నాడు—"ఇది మనిద్దరి భవిష్యత్తుగురించి తెలుసా?"

సరళ మాట్లాడలేదు.

"నాన్నకు యీ విషయం తెలుస్తే మండి పడతాడు. నిజమే. కాని అత్తయ్యను సరళంటే చాల ఆపేక్షని మొదటి రోజునే తెలుసుకొన్నాను. మా నాన్నకు జడిసి— ఆమెను విడనాడకు. ఇంకో ఈ విషయం ఎవ్వరితోనూ చెప్పలేదు. చెప్పను కూడాను.

సరళ రేఖ

(37-వ పేజీ తరువాయి)

ఎప్పుడో రావలసిన గొడవలు ఇప్పుడే రావడం మంచిదికాదు. ఆ గొడవ లన్నీ అప్పుడే చూసుకొందాం. అత్తయ్య, పాపను అడిగానని చెప్పు. సరళకు నా హృదయపూర్వక అభివందనాలని చెప్పు.

ఇట్లు,
శేఖర్."

రవి ముగించి సరళవైపు చూశాడు. సరళ కిటికీలోంచి పొలాలకేసి చూస్తూంది. గాలికి ముంగురులు నొసటపై రెపరెపలాడుతున్నాయి.

"ఏమిటి సరళా! అంత దీర్ఘంగా ఆలోచించుతున్నావ్?"

"బావా! మీరు చేస్తూన్న పని మంచిది కాదు. పెద్దనాన్నకు కోపం వస్తుంది. ఇంత కాలంనుంచి వారు మీపై ఆశలు పెట్టుకొన్నారు. అక్కయ్యనే మీరు చేసుకోండి. నామూలంగా మన కుటుంబంలో కలహాలు రాకూడదు" అంది ప్రబతిమాలుతూ.

"అయ్యిందా తమరి ఉపన్యాసం—ఒకరికి కోపం వస్తుందని మన జీవితాలను పాడు చేసుకొంటామా! నాపై వాళ్లు ఆశలుపెట్టుకుంటే అది నా తప్పా? మరి నా ఆశలు ఎవరు తీరుస్తారు? ఇప్పటివరకు వాళ్ళకు నేను మాటియ్యలేదే—పోనీ అమ్మకూడా మామయ్యతో ఈ విషయంలో మాట్లాడలేదే?"

"......................"

మాట్లాడవేం?"

"........."

"నీకిష్టం లేదా—నన్ను చేసుకోడానికి?"

సరళ తలెత్తి రవికేసి బరువుగా చూసి అంది: "ఆహాఁ—అదికాదు బావా."

"ఏది కాదు—అనవసరంగా మనస్సు పాడు చేసుకోకు. నీకు ఎందుకు ఇంతభయం. అమ్మ వుంది మనకి తోడు."

"అమ్మకు కోపం వస్తుందేమో"—అంది మెల్లిగా.

"ఎంత అమాయకురాలవు సరళా. అమ్మకే ఈ ఉద్దేశం లేకపోతే ఆమె నగలు, చీరలు నీకు ఇస్తుందా? మొన్న నీ పుట్టినరోజున నిన్నెంత చక్కగా తయారుచేసింది? పెళ్ళికూతురులా." అన్నాడు నవ్వుతూ బుగ్గపై చిటికె వేస్తూ.

"పొండి."

"పోతున్నానులే. ఇంకా రెండు రోజులేగా?"

"బావా! అప్పుడే సెలవులైపోయాయా— మళ్ళీ ఎప్పుడూ రావడం?"

"జనవరిలో" అన్నాడు శేఖర్ ప్రంపిన ఉత్తరాన్ని పెట్టెలో పెడుతూ.

4

పక్కపైనుండి లేచి అలవాటు ప్రకారం పాకిస్తాన్ ట్యూన్ చేసి వస్తూంటే - ఇంటి ముందు బండి ఆగింది, సరళ గుమ్మందాక వెళ్ళింది. బండిలోంచి దిగుతున్న మనిషిని చూడగనే ఆ నమాలు పట్టింది. అచ్చం శేఖరన్నయ్యలా ఉన్నాడు. శేఖరు తండ్రిని ఊహించి లోనికి ఒక్కపరుగులో వెళ్లింది.

"అత్తయ్యా - పెద్దనాన్న వస్తున్నారు." అంది సరళ ముఖంకడుక్కొంటున్న సుభద్రమ్మతో.

"ఏ పెద్దనాన్న?"

"శేఖరన్నయ్య నాన్నగారు."

"అఁ అన్నయ్య - వచ్చాడు" అంటూ సుభద్ర హాలులోకి వచ్చింది. మొహం తుడుచుకొంటూ.

గంగాధరం లోనికి వచ్చాడు.

"ఆదేమిటన్నయ్యా - ఉత్తరం ముక్కన్నా వ్రాయకుండా వచ్చావు - వదినను కూడా తీసికొని రాలేకపోయావా" అంది తువ్వాలు భుజాన్న వేసుకొంటూ,

"అది వస్తే అక్కడ వాళ్లను చూచేదిక్కవరు." అంటూ కూర్చున్నాడు ఆయన.

"అమ్మడూ! అమ్మాయేది?"

"పాపా! ఇంకా నిద్రపోతూంది."

"ఎదిగిందా? ఎప్పుడో చూచాను."

"చూద్దువు గాని."

"అమ్మడూ - స్నానానికి నీళ్ళు పెట్టమను - ఒళ్లంతా చెమటతో తడిసిపోయింది" అన్నాడు చొక్కా విప్పుతూ,

"సూరమ్మ - సూరమ్మ-"

"అమ్మ..."

"నీళ్లు బాత్ రూంలో పెట్టు - లే అన్నయ్యా..." అంది సుభద్రమ్మ గంగాధరం తువ్వాలు తీసికొని స్నానానికి దారి తీసాడు.

విద్యార్థి తండ్రి—ఏమండీ చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ వేళ మా అబ్బాయితో 'వెర్రి గుడ్డు' అన్నారట. మా ఇంట్లో కోడిగుడ్డు, బాతుగుడ్డు తప్పించి ఈ వెర్రిగుడ్డు, పిచ్చిగుడ్డు లేవే!

ఉపాధ్యాయుడు—వెరీగుడ్ అన్నానండీ!

—బి. సీతారామ నాయుడు
([illegible]బాదు)

స్నానంచేసి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. సుభద్రమ్మ ఎదురుగా కూర్చుంది. సరళ టిఫిన్ కాఫీ పట్టుకువచ్చి టీపాయ్ మీద పెట్టింది.

"ఈ అమ్మాయి ఎవరు" అన్నాడు సరళను చూచి.

"మన సరోజ కూతురు – పాపం! తల్లి దండ్రులను చిన్నతనంలోనే కోల్పోయింది."

"ఓహో! సరోజ కూతురా! ఆమె పోయి ఎంత కాలమైందేమిటి?"

"సంవత్సరంపైన అయ్యింది – ఇంటివద్ద అంతా బావున్నారా?"

"బాగానే ఉన్నారు."

"రవి?"

"వాడికేం – పూలరంగడిలా ఉన్నాడు–కాఫీ బాగుంది. అమ్మడూ! ఎలాగన్న నీకు వంట పని బాగా చేతనవును" అన్నాడు తనింటిదగ్గర కాఫీని జ్ఞప్తికి తెచ్చుకొంటూ.

"నేను కాదన్నయ్యా – చేసింది. సరళ చేసింది. ఇంటి పనులలో వంటపనులలో అది ఘట్టు."

"అల్లాగా" అంటూ బద్ధకంగా వళ్లు విరుచుకొని" అమ్మడూ! రాత్రి నిద్రలేదు – నిద్రపోవాలి – నాపెట్టె అవి ఎక్కడ పెట్టారు." అన్నాడు.

"పైన మేట్ల గదిలో పెట్టాను పెద్ద నాన్నా" అంది సరళ.

సరళకేసి చూసి మేడపైకి వెళ్లిపోయాడు ఆయన.

....

మేడపైన పిట్టగోడకు దగ్గరగా మంచం వేసుకొని బరువుగా పండుకొన్నాడు గంగాధరం. గుడ్డి వెన్నెల–అతని చేతనున్న రేడియం వాచీ ధగ ధగా మెరుస్తూంది. మంచినీళ్ళున్న చిన్న కూజాను బల్లపై పెట్టిపోతున్న సరళను చూసి– "ఇదిగో అమ్మాయి– సుభద్రను పిలు" అన్నాడు.

ఇంతలో సుభద్ర అక్కడకు వచ్చింది.

"ఏమన్నయ్యా – లైటు వేసుకోలేదేమి" అంటూ స్విచ్ నొక్కింది. గంగాధరం లేచి కూర్చున్నాడు.

"తలనొప్పి తగ్గిందా?" అంది.

"తల నొప్పికేంగాని—అమ్మడూ! వాళ్ల పెళ్లిమాటేంచేశావ్?"

"ఎవరిది—రవిదా!"

"ఆఁ వాడిదే" అని మళ్ళీ ఇట్లా అన్నాడు. "సుమనకూ చదువు పూర్తయింది. ఇక వీడికీ ఈ సంవత్సరంతో పూర్తి అయిపోతుంది. వచ్చే—నెలనుండి కాబోలు వాడి పరీక్షలు."

ఈ మాటలు రవిగదిలో కూర్చున్న సరళకు స్పష్టంగా వినిపించుతున్నాయ్.

సరళ గుండె దడదడా కొట్టుకుంటూంది. పాప సుఖంగా నిద్రపోతున్నది.

సరళ రేఖ

"ఈ ఎండలలో వీళ్లపెళ్లి చేసివేస్తే ఆ కాస్త బరువు తొలగిపోతుంది మనకు" అని చెప్పి సుభద్రమ్మకేసి చూశాడు.

"రవా పెద్దవాడైనాడు–వాడి అభిప్రాయం తెలుసుకోవాలిగా అన్నయ్యా!"

"వాడి అభిప్రాయం వాడికేం తెలుసు కర్ర నాగన్న–నీ అభిప్రాయం చెబుదూ" అన్నాడు సూటిగా.

సుభద్ర నెమ్మదిగా అంది "మా బావే బ్రతికుంటే నాకు ఈ సమస్య ఉండేదికాదు. నాకు ఏం చెయ్యాలో తోచటంలేదు. అయినా అడిగావు గనుక చెప్పుతున్నాను, సరోజ కూతుర్ని రవికిచ్చి చేయమని మా బావకోరారు—మా బావ..."

సుభద్రమాటకు అడ్డువచ్చి "అయితే కొంప తీసి దీన్ని రవికిచ్చి పెళ్లి చేస్తావా?" అన్నాడు.

"ఏం ఎందుకు చెయ్యకూడదూ! నీ కూతురెంతో ఇది అంతే–సరోజకు జరిగిన అన్యాయానికి మా బావ చివరి రోజులలో కుమిలిపోయారు. దాని కూతురుకు నేను అన్యాయం చేయను. సరళకు అన్యాయం చేస్తే మాబావ సరోజ నన్ను క్షమించరు" అంటూ కన్నీళ్లు పెట్టుకొంది సుభద్రమ్మ.

గంగాధరం మాట్లాడకుండా కూర్చున్నాడు. అతని ముఖం కోపంతో ఎర్రబారిపోయింది. గోడ గడియారం "టక్" "టక్" మని భయంకరంగా శబ్దం చేస్తున్నది.

"ఇంతవరకు నన్నెందుకు మాయపుచ్చావు" అన్నాడు కోపంతో కఠినంగా.

"నే నెవర్ని మాయపుచ్చలేదు. అది అనాథ. తల్లీ తండ్రీలేనిది. అలాంటి దాన్ని ఎక్కడకు తరుముతావు చెప్పు. నీవే ఈ నా స్థానంలో ఉంటే ఇటా మాట్లాడుతావా?"

"ఎందుకు తరిమివేయడం. ఏదో ఒక సంబంధం చూసి ముడిపెట్టు......చిన్నప్పట్నుంచి దానికి ఆశలు పెట్టావు. అప్పుడే అది చిన్న బంగ్లాను చూసింది రవిడిస్పెన్సరీకి. ఈసంగతి తెలుస్తే అది ఎంత బాధపడుతుంది. ఇప్పుడు నీవు చేస్తున్నది బాగులేదు. జాగ్రత్తగా ఆలోచించు.

ప్రక్కనే ఉన్న సూరమ్మ "అదేమిటి బాబూ! అబ్బాయిగారు ఇక్కడే ఆసుపత్రి పెడతానన్నారు" అంది.

"నీవు నోరుమూసుకో–నీకేం అవసరం. ఎక్కడ ఉండవలసినవాళ్ళు అక్కడేడ్వండి" అని కొట్టేటట్టు లేచాడు.

పిడికిలి బిగించి "ఇదే చెపుతున్నాను అమ్మడూ! నేను కోరింది నీవు వప్పుకుంటే సరేసరి— నామాట వినకుండా నీ కిష్టమైనట్లు ఈ కార్యం జరిపితే—నీకూ–నాకూ బంధుత్వం తెగి పోయిందన్నమాటే–జాగ్రత్తగా ఆలోచించుకో" అన్నారు.

"నీ వింత స్వార్థపరుడవనుకోలేదు... ఊరికే ఆవేశపడకు. ఎందుకూ ఈ వాదోపవాదాలు–ఇదే ఆఖరిసారిగా చెప్పుతున్నాను. రవికి మా సరళను ఇచ్చి పెళ్లిచేస్తాను. మన రక్త సంబంధాలు పోయినాసరే" అంటూ అక్కడ్నించి వెళ్లిపోయింది సుభద్రమ్మ.

గంగాధరం కోపంతో ఇల్లు అదిరిపోయేటట్లు అరిచాడు–తిట్టాడు.

సుభద్రమ్మ విసురుగా పోయింది.

మెట్లు దిగుతూంటే రవి గదిలోంచి ఏడుపు వినిపించింది. సుభద్రమ్మ రవి గదిలోకి వెళ్లింది. రవి పక్కపై రేఖ సుఖంగా నిద్రపోతున్నది. సరళ బల్లపై తలపెట్టి వెక్కి వెక్కి ఏడుస్తూంది. సుభద్రమ్మ నెమ్మదిగా వెళ్ళి సరళ తలనిమురుతూ "ఎందుకమ్మా ఏడుస్తావు! నేనుండగా నీకేం కష్టంరాదు తల్లీ" అంది మృదువుగా.

"అత్తా! నాగురించి ఎందుకత్తయ్యా పెద్దనాన్నతో పోట్లాట పెట్టుకున్నావ్. సుమ అక్కనే ఇచ్చి రవి బావకు పెళ్లి చేద్దాము" అంది దుఃఖం ఆపుకొంటూ.

"ఎందుకమ్మా అనవసరంగా మనస్సు పాడుచేసుకొంటావు. నీకెందుకే ఈగొడవలు నీవు నిశ్చింతగా ఉండు. చూడు మొఖమెంత బరువుగా ఉందో. పద అప్పుడే 12½ అయింది." అంటూ పాప నెత్తుకొని సరళతో పడకగదిలోకి పోయింది.

5

సాయంత్రం కాలేజీనుండి నేరుగా ఇంటికి చేరుకున్నాడు రవి. హాలులో గంగాధరం ఏదో చెప్పుతూంటే శాంతమ్మ వింటూంది. రవి రాగానే ఎవరూ మాట్లాడకుండా కూర్చున్నారు. రవి తిన్నగా మేడమీదున్న తన గదిలోకి పోయాడు. రికార్డులను రేక్ మీద పెట్టి బట్టలు మార్చుకొని స్నానానికి క్రిందకు వచ్చాడు. హాలులో ఎవరూ లేరు. స్నానం చేసి హాలులోఉన్న వారపత్రికను తీసికొని తన గదిలోకి పోయాడు. టేబుల్ పై లెటరుంది. సరళ వ్రాసిన కవరు. పత్రికను ప్రక్కనుపెట్టి కవరు చించాడు.

"ప్రియమైన బావకు!

ఇక్కడ అమ్మ, పాప అంతా బాగానే ఉన్నారు. మీరు క్షేమమని తలుస్తాను. నిన్న ఉదయం పెద్దనాన్న (శేఖరన్నాన్నగారు) వచ్చారు. రాత్రి చాలా గొడవైంది. అమ్మపై పెదపెద్ద కేకలు వేశారు. అమ్మకూడ కఠినంగానే సమాధానమిచ్చింది. నన్ను మీకిచ్చి చేస్తానంటే పెదనాన్న కోపంతో చిందులుత్రొక్కి "నీవు నా మాట వినకుండా నీ ఇష్టమైనట్లు ఈ కార్యం జరిపితే నీకు నాకూ బంధుత్వం తెగిపోయిందన్నమాటే" అని

కట్టిగా చెప్పారు. సూరమ్మ ఏదో అందని వానిపై విరుచుకుపడారు. మగవాడు ప్రొద్దుట ఎవరితో చెప్పకుండా తిరిగివెళ్లి పోయారు. మాకు చాలా భయంగా ఉంది. అక్కడ ఏం గొడవజరుగుతుందో అని. ఇంతే సంగతులు.

ఇట్లు,
సరళ.

ఉత్తరాన్ని డ్రాయరులో పెట్టాడు. ఇందాక హాలులో ఈ విషయంగురించే నన్నమాట వారిఆలోచనలు. ఇందుకే నన్నమాట మామయ్యా కనిపించలేదు ఆ నాల్గు రోజులు. ఎక్కడికో వెళ్ళాడనుకొన్నాను. ఇంటికి వెళ్ళాడా! అంతా ఈయన ఇష్టం గాబోలు. మహా పెద్దమనిషి తయారయ్యాడు. ఎవర్ని భయపెడతాడు.

"అబ్బాయిగారూ! అమ్మగారు భోజనానికి రమ్మంటున్నారు" అంటూ నౌకరొచ్చాడు.

"పద వస్తున్నా" అంటూ వాడివెనకనే వెళ్ళాడు.

హాలులో సుమన స్నేహితులతో కబుర్లు చెప్తూన్నది. రవిని చూడగానే-ముందుకు వచ్చి "ఈయనే-మా బావ రవి" అంటూ వారికి పరిచయం చేసింది.

"బావా! ఈమె వరం-మా లేడీస్ క్లబ్ సెక్రటరీ. ఈమె రమ, ఈమె క్రాంతి-ఈమె మతి-ఈమె..."

"సరే సుమనా! నాకు చాలా పని ఉంది. మీతో కబుర్లు చెప్పడానికి నాకు తీరిక లేదు" అంటూ పోబోయాడు.

"రవిగారూ! మరేంలేదు! రేపు సాయంత్రం మా క్లబ్ వార్షికోత్సవం. మీరు తప్పకుండా రావాలి" అంటూ వరం ఇన్విటేషన్ కార్డు ఇచ్చింది.

"థాంక్స్-నాకు తీరికలేదండీ-క్షమించాలి."

"అదేం కుదరదు బావా-నేను తీసికొని వస్తాగా" అంది సుమన వరంతో.

వాళ్లు టా! టాలు. ఛీ-ఛీలు చెప్పకుంటూ వెళ్లిపోయారు. సుమన వాళ్ళను సాగనంపి తిరిగి వచ్చింది. రవి భోజనం ముందు కూర్చున్నాడు. సుమన డ్రస్సు మార్చుకొనుటకు పోయింది. భోజనం చేస్తూన్న రవిని చూచి "ఏమయ్యా-పెళ్ళి కూతురు స్థిరపడిందటగా" అంది శాంతమ్మ.

"ఎవరు చెప్పారు అత్తా?"

"ఏం తెలియనట్లు మాట్లాడుతావేం బాబూ. మీమామయ్యతో మీ అమ్మచెప్పిందట-సరోజ కూతుర్నిచ్చి చేస్తానని"

"..................."

"నా అమ్మాయి నీకు నచ్చలేదా-రవీ?"

"నచ్చలేక కాదమ్మా-నాకా ఉద్దేశం ఎప్పుడూ లేదు."

"పోనీ రవీ జీవితంతో సంబంధించినది. చేసుకొన్న వాళ్ళ ఇష్టప్రకారం జరిగితేనే కానీ వాళ్ళ సంసారాలు సుఖంగా పోవు" అంది నిట్టూర్పుతో.

"......................."

"పెళ్ళికన్నా పిలుస్తావా-రవీ?"

"అదేమిటి అత్తా! మేం అంతకఠినాత్ములం కాదు" అన్నాడు బాధగా.

"మరేం అనుకోకు రవీ-నవ్వుతాలు-"

"అబ్బో ఎంత ఉదారపరులు-తడిగుడ్డతో గొంతుక కోస్తారు" అంది కోపంతో సుమన.

రవి తలెత్తి ఆమెకేసి చూసి అన్నాడు "నేను ఎవరి గొంతుకా కోయలేదు."

"ఇప్పుడు చేస్తూన్న పనేమిటో - ఇది గొంతుక కోయటంకాదా?"

"నేను నీకేమి-మాట ఇయ్యలేదుగా?"

"ఊరుకోవే-నీకెందుకు ఈ విషయాలు" అంది శాంతమ్మ కూతుర్ని వారిస్తూ.

"నాకొక్కకపోతే మరెవరికి-తిన్నయింటి వాసాలు లెక్కపెట్టేరకం."

"సుమనా! నోరుముయ్యి-నాకేంగతిలేక మీఇంట్లోతినడంలేదు-" అన్నాడుకోపంగా.

"ఛీ-ఈలాంటి అభిప్రాయాలు మీలో ఉంటే-నేను ఇక్కడ ఉండేవాడినేకాదు" అంటూ లేవబోతుంటే శాంతమ్మ అడ్డుపడి "నావె ఒట్టుబాబూ-లేవకు-దానిమాటలకేం లే-రవీ - నామాట విను" అని బలవంతంగా కూర్చోపెట్టింది.

కల

వి. ఎస్. ఎన్. మూర్తి

కర్చుచేయుదమన్న కానియైనను లేదు,
కలలోననానసరదరోజుతీరుచునుండు,
ప్రేమించిమాటాడ ప్రియురాలు లేదు,
కన్నతల్లియులేదు తండ్రియునులేదు.
మిత్రమైనాలేడు మాటాడుటకును,
కల యొక్కటే నాకరువులనుతీర్చు.
లచ్చిలేమినినైన భరియింప గలగాని
కలలలేమిని నేను భరియింపలేను.

"పోవే-అవతలికి పో-ఏమాటనాలో తెలియదు - చదువుకుంది - చదువు-" అంటూ కూతుర్ని కోప్పడింది.

"ఈ మహా అందగాడు లేకపోతే. ఇంక ఎవరూ లేరుకాబోలు - ఈ ప్రపంచంలో. మాక్లబ్ సురా-నాకోసం ఎంతమంది క్యూలో నుంచుంటారో తెలుసుంది." అంది ఉక్రోషంతో విసురుగా పోతూ!

"సిగులేనిదానా! భయంభక్తీ లేకుండా తిరుగుతూ - ఇంకా కబుర్లు చెప్పతుంది." అంటూ శాంతమ్మ విసుక్కొంది.

రవి మనస్సుకు చాలా బాధకల్గింది సుమన మాటలకు. వేరే రూంతీసికొని పోదామంటే అతయ్య ఒప్పుకోదు. తనకైన ఖర్చంతా వీళ్ళకు ఇచ్చివేయాలి.

"ఒరేయి - రవీ!" అంటూ వచ్చాడు గంగాధరం. ఇంక ఈయనతో కాబోలు గొడవ అనుకొన్నాడు.

"మొన్న పనిమీద వైజాగ్ వెళ్లా - మీ ఇంటికి వెళ్ళారా! మీ అమ్మ చేస్తూన్న పని విన్నావా? ఆ పిల్లనిచ్చి నీకు చేస్తుందట" అన్నాడు ఆశ్చర్యంతో.

రవికేం జవాబు చెప్పాలో తోచలేదు.

"దానికి మతి పోతుందేమో" అన్నాడు గంగాధరం మళ్ళీ.

"అమ్మచేస్తూన్న పని మంచిదే మామయ్యా" అన్నాడు ప్రాణం ఉగ్గబట్టి.

"నీకూ ఇష్టమేనన్నమాట-ఒరేయి రవీ-ఇంతకాలం నిన్ను పోషిస్తూ చదవు చెప్పిస్తూంటే-ఇదా మీరు చేస్తూన్న పనీ-ఇదిరా-కృతఘ్నుడా" అన్నాడు కోపంతో.

"మామయ్యా-ఆపు అక్కడితో - నేను ఇక్కడ తింటున్నానని కష్టంగా ఉంటే - అమ్మ డబ్బిస్తానంటే వద్దన్నా వెందుకు - ఇప్పుడు దెప్పటం ఎందుకు - నీడబ్బు అంతా లెక్క చూసి నీకిచ్చివేస్తాం-దానివిషయంలో మరేం మాటాడకు" అన్నాడు ముందుకు వచ్చి.

"నన్ను తిడతావురా-వెధవా! విశ్వాస ఘాతుకుల్లారా" అంటూ మరీ రెచ్చిపోతున్నాడు ఆయన.

"పెద్దవాడవని ఊరుకొంటూంటే-మితి మీరుతున్నావ్-జాగ్రత్త" అన్నాడు రవి కోపాన్ని దిగమింగుతూ.

"పోరా నాయింట్లోంచి-లేకపోతే గెంటుతాను" అన్నాడు గంగాధరం మీదకొచ్చి.

"నేనే తక్షణం వెళ్ళిపోతాను" అంటూ తనసామానంతా గబగబా సర్దుతున్నాడు.

శాంతమ్మ అడ్డురాబోతే గంగాధరం ఆమెను క్రిందకు గెంటివేశాడు.

* * *

మేడంతా ట్యూబ్ లైట్లతో ధగధగా మెరిసిపోతున్నది. శేఖర్ రవి స్నేహితులు వస్తూన్న పిన్నపెద్దలను ఆహ్వానిస్తూన్నారు-రికార్డుల సంగీతంతో ఊరంతా దద్దరిల్లి పోతున్నది. రవి పెండ్లి పీటలపై కూర్చున్నాడు.

పూర్వం లేడిపిల్లలా చెంగ్ చెంగున మేడమెట్లు దిగిన సరళ రవిక్లాసుమేట్సు వనజ - గిరిజ - జలజలమధ్య తలొంచికొని నెమ్మదిగా మెట్లు దిగుతూంది. చివరి మెట్టువరకు వచ్చేటప్పటికి పాపరేఖ ఎదురువచ్చి 'వదినా' అంటూ సరళను కౌగలించుకొంది. నవ్వుతూ మెరుస్తూన్న పాపకళ్ళలోకి సరళ చూసింది. సరళ రేఖల వదనాలపై చిరునవ్వు వెలిసింది. ★

త్రోసి రాజన్న పద్ధతికే గెలుపు!

'బర్డ్సు ఓపెనింగ్' (బ-రా 4 తో ఆట ప్రారంభించడం)కు ఏనాడూ చెప్పుకో తగ్గ స్థానం లేదు. ఇటీవలి 'గ్రాండ్‌మాస్టర్స్' దానిని త్రోసి రాజన్నారు. అయినా మనదేశంలో కొందరు ఇంకా ఈ పద్ధతి అవలంబిస్తూనే ఉన్నారు. వారిలో అగ్రగణ్యులు శ్రీ రెంటాల సుబ్రహ్మణ్యం. ఇటీవల కస్తూరికప్ టూర్నమెంటులో తురబ్ అలీతో పోటీలో ఈ పద్ధతి అవలంబించి విజయం సాధించారు శ్రీ సుబ్రహ్మణ్యం.

ఆ ఆట సాగిన క్రమం ఇది :


తెలుపు : రెంటాల సుబ్రహ్మణ్యం.

నలుపు : తురబ్ అలీ.

బర్డ్సు ఓపెనింగ్

1. బ-రాశ 4; బ-రాశ 4.
2. గు-రాశ 3; గు-రాశ 3.
3. బ-మ 3; బ-మ 4 (అ).
4. బ-రాగు 3; బ-రా 3.
5. శ-గు 2; శ-మ 3 (ఆ).
6. గు-శ 3; గు-శ 3.
7. 0-0 (రాజువైపు కోట); శ-మ 2.
8. రా-ఏ 1; బ-మ ఏ 3.
9. బ-రా 4; శబ X బ.
10. బ X బ; బ X బ.
11. గు-రాగు 5; మ-రా 2.
12. గు (5) X బ (ఇ); గు X గు.
13. గు X గు; 0-0-0 (మంత్రివైపు కోట).
14. గు X శ, షా; బ X గు.
15. శ-రా 3; రా-గు 1.
16. శ-గు 6; ఏ-మ శ 1.
17. మ-మ 2; బ-ఏ 3.
18. మ ఏ-మ 1; బ-మ 4.
19. రా ఏ-రా 1; మ-మ 3.
20. శ-గు 1; బ-రాగు 4.
21. బ-శ 5; బ X బ.
22. మ X మ బ; మ X మ.
23. ఏ X మ; శ-రా 1.
24. ఏ X బ; శ-గు 3.
25. ఏ-శ 5; రా ఏ-రా 1.
26. ఏ X ఏ; ఏ X ఏ.
27. బ-శ 3; ఏ-రా 7.
28. బ-మ గు 4; ఏ X బ.
29. బ-గు 5; బ X బ.
30. ఏ X మ గు బ; రా-శ 2.
31. శ-గు 6 షా; రా-మ 3.
32. ఏ-మ 5 షా; రా-రా 3.
33. ఏ-మ 1; ఏ-రా 7.
34. రా-గు 1; శ-రా 5.
35. శ-శ 1; ఏ-మ గు 7.
36. శ-ఏ 3 షా; రా-శ 3.
37. ఏ-మ 6 షా; రా-శ 2.
38. ఏ-మ 7 షా; రా-శ 3.
39. ఏ X బ; ఏ-గు 8 షా.
40. రా-శ 2; గు-రా 4.
41. శ-మ 3 షా; రా-గు 3.
42. ఏ X ఏ; శ X ఏ.
43. శ-రా 6; శ-శ 4.
44. శ-గు 3; గు-గు 5 షా.
45. రా-గు 1; శ-రా 5.
46. బ-ఏ 3; గు-రా 4.
47. రా-శ 2; బ-ఏ 4.
48. రా-రా 3; శ-శ 4.
49. బ-ఏ 4; బ X బ.
50. శ X బ; శ-గు 3.
51. శ-మ 5; రా-శ 4.
52. శ-గు 7; రా-రా 3.
53. రా-మ 4; శ-ఏ 7.
54. శ-శ 8 షా; రా-మ 3.
55. శ-శ 6; గు-గు 5.
56. శ-రా గు 7 (ఈ); శ-శ 2.
57. బ-శ 4; రా-శ 2.
58. శ-శ 5; రా-శ 3.
59. శ-రా 4 షా; రా-శ 2.
60. బ-శ 5; శ-రా 1.
61. శ-శ 3; శ-శ 3.
62. శ-మ 6 షా; * రా-శ 1? (ఉ)
63. శ X శ; ఓటమి అంగీకరించారు.

* ఇప్పటి ఆటస్థితిని ఈ దిగువ చిత్రంలో చూడవచ్చు.



(అ) బంటు రా 4 లోకి రాకుండా చేయడానికి ఈ ఎత్తు ఉపకరించదు.

(ఆ) శ-శ 4 అయితే తెల్ల రాజు కోటకట్టడానికి ప్రతిబంధకంగా ఉండేది. 6. బ-మ 4; బ-మ 3 అయితే తెల్ల బంటు రా 4 వద్ద కూడా బలహీనమై ఉండేది.

(ఇ) గు (5) X బ వల్ల రాజుపై దాడికి మరీ అనుకూలంగా ఉంటుంది. 12... గు X గు. 13. శ X గు అయితే దండయాత్ర ముమ్మరంగా సాగుతుంది.

12... బ-ఏ 3. 13. గు X గు; మ X గు. 14 మ-ఏ 5 షా; బ-గు 3. 15. గు-రా 4... అయితే తెల్ల బలానికి ఇంకా అనుకూలంగా ఉంటుంది.

(ఈ) తెల్ల శకటుతో నల్ల గుర్రం చంపితే ఉభయ బలాలకు వేర్వేరు రంగుల శకటులు మిగులుతాయి. ఆట డ్రా అవుతుంది.

(ఉ) పాపం చూడకుండా వేసిన ఎత్తు. ఇప్పుడు శకటుకు కాపులేదు. రా-గు 2 అయితే ఆట డ్రా అయి ఉండేది.

—ఎ. విశ్వనాథశాస్త్రి.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


గళ్ళనుడికట్టు-14


ఆధారాలు

అడ్డము

1. అవతల చేపలుపట్టేది.
3. అయ్యో! అని తటాకములోని మధ్య అచ్చుకు చేర్చవలసినవి పాతకంది.
5. ముకు!
6. వంకరలోని దిక్కు.
7. సంగీతంలో మంచిది.
8. ఈ గరిష్ఠమయిన జంతువు మునుగుతుంది!
9. కాక తపకముందా చేరింది.
10. పెరటిలో తేనెతెట్టు.
11. తల క్రిందులయిన పూర్వ చరిత్రలో మేము తగము.
13. మధ్య అచ్చు మిగిలేట్లు చిందర వందరఅయిన పాపము.
16. వాడు విపులంగా పరీక్షిస్తే విమోచనం దొరుకుతుంది.
19. ఇతరు లెక్కడ కోడిఅక్షరాలలో ఒకటి, ఐదు, ఆరు తీసేసి స్త్రీని సృష్టించాలి.
20. మాట నోరు ముందేది చమత్కారానికి దారితీస్తుంది.
21. కలగాపులగమైన వ్యాకుల భావము-మొదట ఉంటుంది.
23. అంగడికి ప్రథమా విభక్తి ప్రత్యయంచేరిస్తేవచ్చే వాడుక పదం దెబ్బ!
24. అమెరికన్‌లలో గట్టివాడు!
26. తడబడినమాట.
27. చచ్చిపోయిన తర్వాత మిగిలేది ఎవరి వశము?
28. కొరకడానికి ఇచ్చే కప్పము.
29. 'మీటరు'లో కూడా నొక్కాలి సిందే.
30. ఇది కూడా నగం ఆటలో నగం కల ఆట!
31. యవనిక.
32. అతనిని తృప్తికోసం వెదకమన్నాడు.
33. త్రిమూర్తులలో నేల మీది అలంకరణము!

13-వ గళ్ళనుడికట్టుకు జవాబులు





నిలువు

2. మీ ప్రేమాలపంగము, కాని కీర్తికి గుచ్చి పదములు కావు!
4. చంద్రుడు.
5. మధ్య విరిగి ఇటూ అటూ కూడా ఒకే అక్షరం ఉంటే గర్వము.
12. కరవీర వృక్షము.
14. ఈ కాలపు అరి మొదటిది తీసేస్తే కుబేరుని పట్టణంలో ఉంటాడు.
15. ఈ వసంత దాంట్లో ఉంది వడి పోవడం!
16. విశిగా ఉండేది?
17. గుమాపు కూడా వాసన వేస్తుంది.
18. ఒక చెట్టుకా పేరు వాడతారు, వినిపించకపోతే.
22. గిరీశానికి అన్నయ్యవుతాడు.
23. ధనియాల పైరు.
25. పటముకన్నా తక్కువయిన మోసము.

విగ్రహం విహంగం

(63-వ పేజీ తరువాయి)

వదలింది. ఇప్పుడు ఈ రెండు ప్రాణుల దివ్యాత్మలు దేవలోకానికి తీసుకుపోవలసినదిగా మా ప్రభువాజ్ఞ" అని యువరాజుకథ, పిట్ట అతని కెలా సాయపడిందీ అన్నీ వివరంగా చెప్పి, దేవదూతలు ఆ దివ్యాత్మల రెండింటినీ దేవలోకానికి తీసుకుపోయి, భగవంతుని ముందు పెట్టారు.

"శభాష్! నిజంగా ప్రపంచంలో ఈ రెండు వస్తువులు అత్యద్భుతమైనవి. మీరు సరిగా నిర్ణయించి తీసుకొచ్చారు. ఇక నా లోకంలో ఈ చిన్నపిట్ట - యువరాజు హాయిగా వుండగలరు. ఈ చిన్నపిట్ట నాకోసం పాడుతూ వుంటుంది. యువరాజు ప్రతాప్ ఎప్పటికీ నా సేవ చేస్తూ నిత్యసంతోషిగా వుంటాడు" అన్నాడు భగవంతుడు.

ఆ చిన్నపిట్ట పేరే 'నైటింగేల్' దాని సంతతిలోనివే యిప్పుడు మన దేశంలో వున్న నైటింగేల్ పక్షులన్నీను. ★

పొట్టి కథలు

ఒకానొక బిచ్చగాడు రోడ్డు మీద ఒక ఆసామీని నిలబెట్టి అన్నం పెట్టించమన్నాడు. రోడ్డు మీద అన్నం ఎలా వస్తుందంటే డబ్బులివ్వండి, హోటల్లో తింటానన్నాడు.

ఆ ఆసామీ వానికి టిఫిన్, కాఫీ, సిగరెట్లు ఇప్పిస్తానన్నాడు. అక్కర్లేదు, అన్నమే కావాలి అన్నాడు బిచ్చగాడు.

"పోనీ నా వెంట రా, మద్యం ఇప్పిస్తాను. తాగుదువు గాని" అన్నాడు ఆ ఆసామీ.

అక్కర్లేదు, అన్నమే కావా లన్నాడు బిచ్చగాడు మళ్ళీ.

"సరేగాని గుర్రం పందెంలో పదిరూపాయలు పెట్టి వచ్చిన డబ్బు ఇస్తాను" అన్నాడు ఆ ఆసామీ. ఊహూం, అన్నమే కావాలండీ అన్నాడు బిచ్చగాడు.

"అయితే మా ఇంటికి రా. కాఫీ, సిగరెట్లు, మద్యం, గుర్రం పందెములు ఇలాంటివి ఏమీ అక్కర్లేనివాడు ఏలావుంటాడో మా ఆవిడకు చూపించాలి" అన్నాడు ఆ ఆసామీ.

—పి. నరసింహాచార్యులు
(పెద్దాపురం.)

* * *

బస్తీనుంచి పల్లెకొచ్చిన ఒక యువకుడు, కల్లాకపటం ఎరుగని పల్లెపడుచుతో కల్లబొల్లి కబుర్లు చెప్పి, ఆ పిల్లను లేవదీసుకొని వెళ్లాలని రైల్వేస్టేషన్‌కు పిలుచుకొనివచ్చాడు. అప్పుడేవచ్చి ఆగి ఉన్న రైల్లో ఇద్దరూ కూర్చొన్నారు.

"ప్రేమ అంటే ఎంతగొప్పదో నీకు తెలుసా?" అని ఆయువకుడు ఆ అమ్మాయితో అన్నాడు.

"నాకు తెలవదే?" అందామె.

"పవిత్ర ప్రేమకోసం ప్రేమికులు తమవారిని సమాజాన్ని ధిక్కరించి, ఒండొరుల బాహుబంధాల్లో ఉండిపోయి, ఎత్తయిన పర్వత శిఖరం నుంచి లోతైన సాగరంలోనికి దూకటానికైనా సిద్ధమవుతారు."

"నీవు చెప్పిందంతా నా తోడుగా నిజమేనా?"

"మనిద్దరి తోడుగా పరమ సత్యమిది", అన్న ఆ యువకుని మాటలు వినగానే "అట్లాగయితే నాకు ఈ ప్రేమావద్దు ఆ దూకడమూ వద్దు" అని గబుక్కున రైలుదిగిందాపడుచు.

రైలు వేగంగా ముందుకు వెళ్లిపోయింది.

—డి. శైలజ (కణేకల్లు)

* * *

ప్రాసకోసం

ఒక రచయిత 'మీనకట్టు తెచ్చిన ఇరకట్టు' అనే సాంఘిక చిత్రానికి మాటలు వ్రాసి నిర్మాతకు చూపాడు. అందులో 'నమస్కారం చేయడానికి కూడా అస్కారం ఇవ్వక తిరస్కరించి పంపాడు' అన్న మాటలు చదివి నిర్మాత ఇలా అన్నాడు:

మిస్టర్ సింగ్! రైమింగ్ కోసం మీనింగ్ పాడుచేయ వద్దని మీ కెన్నిసార్లు వార్నింగ్ ఇవ్వాలి?"

—జి. శైలజ (కణేకల్లు)









చిత్రకారుడు—ఆర్. రంగగోపాల్ (వైరం), మద్రాసు.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambi Chetty Street Madras-1 Editor S. Sambhu Prasa

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

మీరు వాడేది టూత్‌పేస్టు లేక టూత్ పౌడరు, ఏదైనా సరే

మీ పళ్లను
శుభ్రపరచేది బ్రష్...

